PRAJASAKTI Regd.No. 15795/68
సిటీ◆
ప్రజాశక్తి
ప్రతి అక్షరం ప్రజల పక్షం
Published from Vijayawada, Visakhapatnam, Kurnool, Tirupathi, Rajahmundry, Srikakulam, Ongole and Ananthapuramu
సంపుటి : 44 సంచిక : 195 | విజయవాడ, ఆదివారం 16 ఫిబ్రవరి 2025 | 8 + 8 పేజీలు + స్నేహ వెల : 7.00
Vol No | Vijayawada, Sunday 16 February 2025 | Rs

ఎఫ్-35 విమానాలు కట్టబెట్టడమే ట్రంప్ లక్ష్యం

- పనికిమాలిన విమానాలని తెలిసినా మోడీ మొగ్గు
- మన అవసరాలకు పనికిరావంటున్న సైనిక నిపుణులు

7

'సుగాలి ప్రీతి' మృతి కేసులో
చేతులెత్తేసిన సిబిఐ

ప్రజాశక్తి-అమరావతి

రాష్ట్రంలో సంచలనం సృష్టించిన పదో తరగతి దళిత విద్యార్థిని సుగాలి ప్రీతి అనుమానాస్పద మృతి కేసు దర్యాప్తు విషయంలో సిబిఐ చేతులెత్తేసింది. ప్రీతి మృతిపై వాస్తవాలు నిగ్గుతేల్చే నిమిత్తం సిబిఐ దర్యాప్తునకు గత వైఎస్ జగన్ ప్రభుత్వం ఉత్తర్వులిచ్చింది. వనరులు లేకపోవడం వల్ల తాము దర్యాప్తు చేయలేమని సిబిఐ స్పష్టం చేసింది. సుప్రీంకోర్టు, హైకోర్టు ఇచ్చిన ఆదేశాల మేరకు పలు ముఖ్యమైన, సున్నిత కేసుల్లో దర్యాప్తు చేస్తున్నామని వివరించింది. కాబట్టి రాష్ట్ర ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు దర్యాప్తు చేపట్టేలా ఆదేశాలివ్వాలంటూ ప్రీతి తల్లిదండ్రులు దాఖలు చేసిన పిటిషన్‌ను కొట్టేయాలని హైకోర్టును సిబిఐ కోరింది. ఈ మేరకు సిబిఐ ఎసిపి రఘురామరాజన్ రాతపూర్వకంగా హైకోర్టులో కౌంటర్ దాఖలు చేశారు.

కౌలు రైతుల పరపతికి
'భూధార్' గండి

- యజమానులకే గుర్తింపు • వారికే బ్యాంక్ రుణాలు
- కేంద్రం ఆదేశాలతో టిడిపి కూటమి సర్కార్ ఐడిల జారీ
- వాస్తవ సాగుదార్ల సంక్షేమం కోసం రాష్ట్రం చేసిన చట్టాలు నిర్వీర్యం

ప్రజాశక్తి ప్రత్యేక ప్రతినిధి- అమరావతి

పౌరుల గుర్తింపునకుగా ఆధార్ కార్డు వలే వ్యవసాయం చేసే రైతుల గుర్తింపునకు కేంద్ర సర్కారు ఆదేశాలతో రాష్ట్ర ప్రభుత్వం ఇవ్వదలిచిన 'భూధార్' కార్డులు, ఇప్పటి వరకు కౌలు రైతులకు నామమాత్రంగానైనా దక్కుతున్న గుర్తింపునకు గండి కొట్టనున్నాయి. సొంత భూమి అని ధ్రువీకరించే అధీకృత రికార్డులు కలిగిన రైతులకు మాత్రమే 'భూధార్' ఐడిలు జారీ చేస్తారు. పిఎంకిసాన్, ఫసల్ బీమా వంటి ప్రభుత్వ పథకాలతో పాటు బ్యాంక్ రుణాలు, కిసాన్ క్రెడిట్ కార్డుల వంటి పరపతి సౌకర్యాలకూ భూధార్ తప్పనిసరని కేంద్రం స్పష్టం చేసింది. ఈ పరిణామంతో కౌలు రైతుల గుర్తింపు, పంట రుణాల సమస్య మొదటికొచ్చింది. ఇంతకాలం ప్రభుత్వం వివిధ చట్టాలు, పద్ధతుల ద్వారా నామమాత్రంగానైనా గుర్తించిన కౌల్దార్లకు బ్యాంకులు అరకొరగా రుణాలు మంజూరు చేస్తున్నాయి. మరింత సరళతరమైన చట్టాలు, విధానాలతో ప్రభుత్వం కౌలు రైతులను గుర్తించాలని, ఆ రకంగా గుర్తించిన వారందరికీ బ్యాంక్‌ల నుంచి రుణాలిప్పించాలన్న డిమాండ్‌తో కౌలు రైతులు ఆందోళనలు చేస్తున్నారు. ఈ తరుణంలో మోడీ ప్రభుత్వం ప్రవేశపెట్టిన భూధార్ ఐడిలు అసలుకే మోసం తెచ్చిపెట్టాయి. భవిష్యత్తులో భూధార్ కార్డులు కలిగిన రైతులకే పంట రుణాలు, ఇన్స్యూరెన్స్ అనడంతో రాష్ట్ర ప్రభుత్వ చట్టాలు, జారీ చేసే గుర్తింపు కార్డుల చెల్లుబాటు ప్రశ్నార్ధకంగా మారింది.

ముమ్మరంగా నమోదు

కేంద్రం ఆదేశానుసారం సొంత భూమి కలిగిన రైతులను నమోదు చేయాలని వ్యవసాయశాఖ కమిషనర్ ఈ నెల 10న జిల్లాలకు సర్క్యులర్ జారీ చేశారు. రైతు సేవా కేంద్రాల్లో (ఆర్‌ఎస్‌కె) ఈ నమోదులను ప్రత్యేకంగా రూపొందించిన ఎపి స్టేట్ ఫార్మర్ రిజిస్ట్రీ (ఎపిఎఫ్‌ఆర్) పోర్టల్‌లో చేపట్టాలన్నారు. ఆర్‌ఎస్‌కె అసిస్టెంట్ వద్దకు రైతులు తమ ఆధార్ కార్డును, ఆధార్‌తో లింక్ అయిన మొబైల్ ఫోన్‌ను తీసికెళ్లాలి. మీ- భూమి పోర్టల్, రికార్డ్స్ ఆఫ్ రైట్స్ (ఆర్ఒఆర్), పట్టాదార్ ప్యాస్ పుస్తకాల ఆధారంగా రైతుల ఓనర్‌షిప్‌ను నిర్ధారించి 11 అంకెల విశిష్ట సంఖ్యను కేటాయిస్తారు. ఈ ప్రక్రియ వ్యవసాయ, రెవెన్యూ శాఖలు ఉమ్మడిగా నిర్వహిస్తాయి.

ఆర్‌ఎస్‌కె అసిస్టెంట్‌కు వివిధ దశల్లో విఆర్ఒ, తహసీల్దార్ సహకరిస్తారు. భవిష్యత్తులో భూధార్ కార్డులుంటేనే బ్యాంకుల్లో రుణాలిస్తారు. ఆ విధంగా రిజర్వ్‌బ్యాంక్‌కు కేంద్రం ఆదేశాలివ్వనుంది. గతంలో రెవెన్యూ డిపార్టుమెంట్ కౌలు రైతులకు ఇచ్చే రుణ అర్హత కార్డు (ఎల్ఇసి), వ్యవసాయశాఖ ఇచ్చిన సాగు ధ్రువీకరణ పత్రాల (సిఒసి)పై బ్యాంకులు అరకొరగానైనా రుణాలిచ్చాయి. అనంతరం వైసిపి ప్రభుత్వం పంట సాగుదారు హక్కు (సిసిఆర్‌సి) చట్టం తెచ్చింది. భూమి యజమాని రాతపూర్వక అనుమతి ఉంటేనే కార్డులంది. దాంతో సిసిఆర్‌సిల జారీ తగ్గింది. ఈ చట్టాన్ని మార్పుచేసి సరళతర చట్టం తెస్తామంది టిడిపి కూటమి ప్రభుత్వం. ఇంకా ఆ అంశం చర్చల్లోనే ఉంది. అంతలోనే కేంద్రం చెప్పిందని భూధార్ నమోదులు మొదలు పెట్టింది.

రాష్ట్ర చట్టాల చెల్లుబాటు ప్రశ్నార్ధకం

ఇప్పటికే ఎల్ఇసి, సిఒసి, సిసిఆర్‌సిలు ఉన్నా బ్యాంకులు డబుల్ ఫైనాన్స్ వంటి కొర్రీలు వేసి రుణాలివ్వట్లేదు. 2023-24లో 3.31 లక్షల మందికి రూ.4 వేల కోట్ల పంట రుణాలివ్వాలని టార్గెట్ పెట్టుకోగా 37 వేల మంది సిసిఆర్‌సి హోల్డర్లకు ఇచ్చిన రుణం రూ.323 కోట్లు. రాష్ట్ర వ్యాప్తంగా 9 లక్షల సిసిఆర్‌సిలు ఇచ్చామన్నారు. అవి కాకుండా జెఎల్‌జి, ఆర్ఎంసి, ఇతరులు అన్నీ కలుపుకున్నా కౌల్దార్లకు ఇచ్చింది రూ.1,600 కోట్లు. భూధార్ కనుక అమల్లోకి వస్తే ఈ మాత్రం రుణాలు కూడా కౌలు రైతులకు అందే పరిస్థితి లేదు. సొంత భూమి కలిగిన భూయజమానులకే భూధార్ కార్డులు ఇస్తారు. ఆ కార్డుపై భూయజమానులకే రుణాలొస్తాయి. కౌలు రైతులను ఏ పద్ధతిలో వేరే ఏ చట్ట ప్రకారం గుర్తించినా ఆర్‌బిఐ నిబంధనల ప్రకారం రుణాలు రావు. ఇప్పటికి అమల్లో ఉన్న సిసిఆర్‌సితో పాటు కొత్తగా కూటమి ప్రభుత్వం తెస్తామంటున్న చట్టం కూడా చెల్లుబాటు కాదన్న వాదనలు వినిపిస్తున్నాయి.


బహిరంగ సభలో మాట్లాడుతున్న సిఎం చంద్రబాబు, పక్కన మంత్రి నారాయణ, ఎంపి వేమిరెడ్డి తదితరులు

అక్టోబర్ 2 నాటికి
చెత్తరహిత రాష్ట్రం

- సంపద సృష్టికి పెద్ద పీట
- 'స్వర్ణ ఆంధ్ర, స్వచ్ఛ ఆంధ్ర' సభలో ముఖ్యమంత్రి చంద్రబాబు

ప్రజాశక్తి- నెల్లూరు ప్రతినిధి

వైసిపి ప్రభుత్వం రాష్ట్రాన్ని చెత్త రాష్ట్రంగా మార్చేసి వెళ్లిందని, రానున్న అక్టోబర్ 2 (గాంధీ జయంతి) నాటికి చెత్త రహిత రాష్ట్రంగా మార్చుతామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. శనివారం ఆయన నెల్లూరు జిల్లా కందుకూరు ఎఎంసి యార్డ్‌లో నిర్వహించిన 'స్వర్ణ ఆంధ్ర, స్వచ్ఛ ఆంధ్ర' కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. మధ్యాహ్నం 12.30 గంటలకు టిఆర్ఆర్ కళాశాలకు హెలికాప్టర్‌లో చేరుకున్న ఆయనకు అధికారులు, ప్రజాప్రతినిధులు స్వాగతం పలికారు. కందుకూరు మున్సిపాలిటీ పరిధిలోని దూబగుంట గ్రామంలో రోజుకు 25 టన్నుల ఘన, వ్యర్థాలను వేరు చేసే రీసైకిల్ యంత్రాన్ని చంద్రబాబు ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన బహిరంగ సభలో ఆయన మాట్లాడుతూ స్వచ్ఛాంధ్రను ఒక ఉద్యమంగా తీసుకున్నట్లు తెలిపారు. గత ప్రభుత్వం రాష్ట్రంలో 85 లక్షల మెట్రిక్ టన్నుల చెత్త పేరుకు పోయిందన్నారు. తాము 36 లక్షల టన్నులు తొలగించామని, 49 లక్షల మెట్రిక్ టన్నులు చెత్త ఇంకా ఉందని తెలిపారు. ఎట్టి పరిస్థితుల్లోనూ అక్టోబర్ 2 నాటికి ఒక్క పట్టణంలో కూడా చెత్తలేకుండా చేస్తామన్నారు. గత ప్రభుత్వం చెత్తమీద పన్ను వేసిందన్నారు. తాము చెత్త నుంచి ఆదాయం సృష్టించడానికి కృషి చేస్తున్నామని తెలిపారు. నెల్లూరులో గృహాల నుంచి 620 మెట్రిక్ టన్నుల చెత్తను సేకరించి పది మెగావాట్ల వేస్ట్ ఎనర్జీ ప్రాజెక్టు పెడుతామని, ఇందుకు రూ.330 కోట్ల ఖర్చు చేస్తామని అన్నారు. రాజమహేంద్రవరంలో 640 మెట్రిక్ టన్నుల చెత్తను వినియోగించి 12 మెగావాట్ల విద్యుదుత్పత్తి చేస్తామని, ఇందుకోసం రూ.340 కోట్లు చేస్తామని తెలిపారు. దీనికి ముందు గ్రామంలోని భీమని హరికృష్ణ ఇంటికి చంద్రబాబు వెళ్లి ఇంకుడుగుంతను పరిశీలించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. గొర్రెపాటి సుశీల ఇంటి వద్ద ఆగి తడి చెత్త, పొడి చెత్త వేరుగా సేకరిస్తున్నారా? అని అడిగారు. గ్రామానికి చెందిన బెల్లంకొండ వెంకటేశ్వర్లను పరామర్శించి పింఛను అందుతుందా? అని అడిగి తెలుసుకున్నారు. సేంద్రియ పద్ధతిలో సాగు చేసిన అరటి పండ్ల గెలను చంద్రబాబుకు బెల్లంకొండ అనసూయమ్మ బహూకరించారు. గ్రామంలో కుంట వద్ద ప్లాంటేషన్‌ను చంద్రబాబు పరిశీలించి గ్రామ మహిళలతో మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మంత్రులు పొంగూరు నారాయణ, డోలా బాల వీరాంజనేయస్వామి, పార్లమెంటు సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు, ఎంఎల్‌ఎలు సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి, కాకర్ల సురేష్, కలెక్టర్ ఒ.ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.


రద్దీగా ఉన్న ఢిల్లీ రైల్వే స్టేషన్

ఢిల్లీ రైల్వే స్టేషన్‌లో తొక్కిసలాట

- 15 మందికి గాయాలు

5

ఎస్‌బిఐ రుణగ్రహీతలకు ఊరట

- వడ్డీ రేట్లలో పావు శాతం కోత

ముంబయి : దేశంలోనే అతిపెద్ద దిగ్గజ విత్త సంస్థ స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్‌బిఐ) రుణాలపై వడ్డీ రేట్లను తగ్గించి రుణగ్రహీతలకు కొంత ఊరట కలిగించింది. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఐదేళ్ల తర్వాత తొలిసారి రెపోరేటును 25 బేసిస్ పాయింట్లు తగ్గించి 6.25 శాతంగా నిర్ణయించిన విషయం తెలిసిందే. సవరించిన రేట్లు ఫిబ్రవరి 15 నుంచి అమల్లోకి వచ్చాయి. రుణ రేట్లకు సంబంధించిన ఎక్స్‌టర్నల్ బెంచ్ మార్క్ ఆధారిత లెండింగ్ రేటు (ఇబిఎల్ఆర్)ను 9.15 శాతం నుంచి 8.90 శాతానికి తగ్గించింది. దీంతో గృహ, వ్యక్తిగత, ఇతర రిటైల్ రుణాలపై వడ్డీ రేట్లు తగ్గనున్నాయి. ఆ మేరకు రుణ వాయిదా చెల్లింపులు (ఇఎంఐ) గానీ లేదా కాలవ్యవధి గాని తగ్గనుంది.

జాబ్ కార్డులు పునరుద్ధరించాలి

- ముఖ్యమంత్రికి సిపిఎం రాష్ట్ర కార్యదర్శి లేఖ
- పనులు చేపట్టి వలసలు నివారించాలని వినతి

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

తొలగించిన ఉపాధి హామీ జాబ్‌కార్డులు పునరుద్ధరించి వేతన బకాయిలు చెల్లించడంతో పాటు, అన్ని గ్రామాల్లో పనులు చేపట్టి వలసలు నివారించాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి శ్రీనివాసరావు... ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడును కోరారు. దీనిపై ముఖ్యమంత్రికి శనివారం ఆయన లేఖ రాశారు. వివిధ కారణాల పేరుతో ఎపిలో 2022-23లో 4,85,757, 2023-24లో 3,60,840 ఉపాధి హామీ జాబ్‌కార్డులు రద్దు చేసినట్లు పార్లమెంటులో కేంద్ర మంత్రి తెలిపారని పేర్కొన్నారు. ఈ రెండేళ్లలో 8,46,597 మంది గ్రామీణ పేదలు తమ జాబ్‌కార్డులు కోల్పోయారని, అకారణంగా లక్షలాది మంది పేదలకు ఉపాధి పనులు ఆపేశారని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో నివసిస్తూ 18 ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరికీ జాబ్‌కార్డు పొందే హక్కు చట్టం కల్పించిందని, ఈ కార్డుల్లో ఇద్దరు లేదా ముగ్గురు కుటుంబ సభ్యులు ఉంటున్నారని పేర్కొన్నారు. అందులో జాబ్‌కార్డు పొందిన వ్యక్తి చనిపోయినా ఇతర కారణాల వల్ల ఆ జాబ్‌కార్డు రద్దు చేసినా మిగిలిన కుటుంబ సభ్యులు పనికోల్పోతారని వివరించారు. ఉన్న ఊళ్లో వ్యవసాయ పనులు లేక సుదూర ప్రాంతాలకు నెలల తరబడి వలసలు పోయిన వారి జాబ్‌కార్డులు రద్దు చేసినవి గణనీయంగా ఉన్నాయని వివరించారు. మరణం కారణంగా తొలగించదగినవి కొన్ని మాత్రమేనని, అయినా లక్షల కార్డులు తొలగించడం అన్యాయమని పేర్కొన్నారు. పేదలు ఉపాధి హామీ పనులు చేయాలని వెళితే కార్డు రద్దయిందని సూపర్‌వైజర్లు పనిలో చేర్చుకోవడం లేదని పేర్కొన్నారు. ఇప్పటికే వేసవి మొదలైందని, పనుల కోసం పేదలు ఎదురుచూస్తున్నారని, మార్చి నుండి జూన్ వరకూ ఉపాధి హామీ పనులే పేదలకు ఆధారమని తెలిపారు. 18 ఏళ్లు నిండిన వారు, కుటుంబంలో పెళ్లయినవారు జాబ్‌కార్డులు లేక పని కోల్పోతున్నారని వివరించారు. అర్హులైన వారందరికీ కార్డులు పునరుద్ధరించాలని, కొత్త కార్డుల మంజూరుకు సంబంధిత శాఖల అధికారులకు ఉత్తర్వులివ్వాలని కోరారు. రాష్ట్రంలో ఉపాధి హామీ పనుల వేతన బకాయిలు 2025 జనవరి 27 నాటికి రూ.67.35 కోట్లు ఉన్నట్లు మంత్రి తెలిపారని, ఇవి కాకుండా జిల్లాల్లో కూలీలకు చెల్లించకుండా సస్పెన్స్ అకౌంట్లో వంద కోట్లకుపైగా బకాయిలు ఉన్నాయని పేర్కొన్నారు. ఈ బకాయిలను వెంటనే చెల్లించేందుకు తగిన ఉత్తర్వులివ్వాలని, గ్రామీణ పేదలకు న్యాయం చేయాలని శ్రీనివాసరావు కోరారు.

ఉర్రూతలూగించిన తమన్

'యుఫోరియా మ్యూజికల్'కు భారీగా యువత


ప్రజాశక్తి- విజయవాడ అర్బన్

ఎన్‌టిఆర్ ట్రస్ట్ 28వ వార్షికోత్సవం సందర్భంగా తలసేమియా బాధితుల సహాయార్థం శనివారం రాత్రి విజయవాడ ఇందిరా గాంధీ మున్సిపల్ స్టేడియంలో ప్రముఖ సంగీత దర్శకులు తమన్ 'యుఫోరియా మ్యూజికల్ నైట్' కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం యువతను ఉర్రూతలూగించింది. యువత కేరింతలు, ఈలలతో స్టేడియం ప్రాంగణం హోరెత్తింది. సంగీత దర్శకుడు తమన్ తొలిసారిగా విజయవాడలో నిర్వహించిన ఈ సంగీత కార్యక్రమాన్ని ప్రత్యక్షంగా వీక్షించేందుకు పెద్ద సంఖ్యలో యువత, మహిళలు హాజరయ్యారు. తమన్ సూపర్ హిట్ చిత్రాల పాటలతోపాటు పాత తెలుగు చిత్రాల హిట్ సాంగ్స్‌తో సంగీత కార్యక్రమం సాగింది.

ఎన్‌టిఆర్ ట్రస్టు సేవలు అభినందనీయం : సిఎం చంద్రబాబు

ఎన్‌టిఆర్ ట్రస్ట్ సేవలు అభినందనీయమని రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. తమన్ 'యుపోరియా మ్యూజికల్ నైట్' కార్యక్రమంలో ఆయన మిగతా 2లో


'యుఫోరియా మ్యూజికల్ నైట్' కు హాజరైన యువత (ఇన్‌సెట్‌లో తమన్)


తొలి దశలో నిర్మించిన 34.76 కిమీ రహదారి

కొండా ఉయ్యాలో.. కోనా ఉయ్యాలో!

- ప్రతిష్టాత్మక 'హిల్ హైవే'ను ప్రారంభించిన కేరళ

తిరువనంతపురం : కేరళలో కొండ ప్రాంతాల్లో ప్రయాణాన్ని ఆహ్లాదకరంగా, సౌలభ్యంగా తీర్చిదిద్దుతూ చేపట్టిన ప్రతిష్టాత్మక హిల్ హైవే ప్రాజెక్టు జీవం పోసుకుంది. రాష్ట్ర ప్రభుత్వం రూ.2895 కోట్ల సొంత నిధులతో చేపట్టిన ఈ రాజమార్గ ప్రాజెక్టులో భాగంగా తొలి దశలో నిర్మించిన 34.76 కిలోమీటర్ల మార్గాన్ని శనివారం నుంచి అందుబాటులోకి తీసుకొచ్చినట్లు ముఖ్యమంత్రి పినరయి విజయన్ తెలిపారు. 1166 కిలోమీటర్ల మేర నిర్మించ తలపెట్టిన ఈ ప్రాజెక్టుకు కేరళ రూ.2,895 కోట్ల తన స్వీయ నిధులు ఖర్చు చేస్తోంది. ఈ ఏడాదిలోపే ప్రాజెక్టులోని ఇతర మార్గాల నిర్మాణం పూర్తి చేస్తామని విజయన్ పేర్కొన్నారు. మౌలిక సదుపాయాలు, పర్యాటకం, వ్యవసాయ రంగాల్లో ఈ ప్రాజెక్టు మిగతా 7లో

ముగ్గురు ఇజ్రాయిల్ బందీలకు
హమాస్ విముక్తి

ఖాన్ యూనిస్, గాజా : తమ చెరలో వున్న ముగ్గురు ఇజ్రాయిలీ బందీలకు హమాస్ శనివారం విముక్తి కల్పించింది. అందుకు ప్రతిగా పలువురు పాలస్తీనా ఖైదీలను ఇజ్రాయిల్ విడుదల చేసింది. బందీల విడుదలలో కొన్ని రోజులుగా నెలకొన్న ప్రతిష్టంభనతో కాల్పుల విరమణపై సందేహాలు తలెత్తాయి. ఎట్టకేలకు తాము ముందుగా అనుకున్న ప్రకారమే బందీలను విడుదల చేస్తామని హమాస్ ప్రకటించడంతో పరిస్థితులు చక్కబడ్డాయి. ఆ ముగ్గురిని విడుదల చేయడానికి ముందు హమాస్ కార్యకర్తలు వారిని దక్షిణ గాజాలో ఒక కార్యక్రమంలో ప్రజల ముందు హాజరుపరిచారు. గత 16 మాసాలుగా బందీలుగా వున్నా.. ఆ ముగ్గురూ గత వారం విడుదలైన వారికన్నా మంచి ఆరోగ్యంతోనే వున్నట్లు కనిపించారు. గతంలో జరిగినట్లుగానే ఈసారీ బందీలు వేదికపైకి వచ్చి తమకు ఇచ్చిన మైక్రో ఫోన్‌లతో ప్రజల ముందు మాట్లాడారు. ఇది జరుగుతున్నంత సేపూ డజన్ల సంఖ్యలో సాయుధులైన హమాస్ కార్యకర్తలు వేదిక చుట్టూ రక్షణగా నిలుచున్నారు. వేదిక అంతా పాలస్తీనా పతాకాలతో, హమాస్ బ్యానర్లతో నిండిపోయింది.

బందీలను రెడ్‌క్రాస్‌కు మిగతా 7లో

జిబిఎస్ వ్యాక్సిన్‌కు ఇండెంట్ పెట్టాం

- ఇప్పటికే ఒకరు మరణించారు
- వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్

ప్రజాశక్తి- అనంతపురం ప్రతినిధి

రాష్ట్రంలో గులియన్ బారే సిండ్రోమ్ (జిబిఎస్) వ్యాక్సిన్ తక్కువగా ఉన్నందున అవసరం మేరకు ఇండెంట్ పెట్టాలని అధికారులను ఆదేశించామని రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ తెలిపారు. జిబిఎస్ పట్ల ప్రజలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, ఇది అంటువ్యాధి కాదని, అయితే అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉందని చెప్పారు. అనంతపురంలోని ఆర్ అండ్ బి అతిథి గృహంలో శనివారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. జిబిఎస్ కేసుల విషయంలో అధికారులను అప్రమత్తం చేశామన్నారు. రాష్ట్రంలో ఇప్పటివరకు 17 కేసులు నమోదయ్యాయని, ఈ వ్యాధితో ఒకరు మరణించారని తెలిపారు. ఈ దృష్ట్యా ముందుజాగ్రత్త చర్యలు తీసుకుంటున్నట్టు చెప్పారు. వైద్యానికి అవసరమైన హిమోగ్లోబిన్‌ను ఇంజక్షన్లు అన్ని ఆస్పత్రుల్లో అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఆస్పత్రుల్లో స్పెషలిస్టు, సూపర్ స్పెషలిస్టు వైద్యుల కొరత తీవ్రంగా ఉందని ఒక ప్రశ్నకు సమాధానంగా చెప్పారు. దీన్ని అధిగమించేందుకు చర్యలు చేపడుతున్నామన్నారు. బర్డ్ ఫ్లూ అంశంపై ఆయన మాట్లాడుతూ ఈ వ్యాధి ప్రజలకు సంక్రమించినట్టు ఎక్కడా నిర్ధారణ కాలేదని చెప్పారు.

టిడిపి కూటమి నేతల మధ్య విభేదాల్లేవు

రాష్ట్రంలో టిడిపి కూటమి నేతల మధ్య ఎటువంటి విభేదాలూ లేవని మంత్రి సత్యకుమార్ యాదవ్ తెలిపారు. ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ఇటీవల జరిగిన మంత్రివర్గ సమావేశానికి హాజరు కాకపోవడంపై మీడియా ప్రతినిధులు అడిగిన దానికి ఆయన స్పందించారు. అనారోగ్య కారణాలతోపాటు దైవదర్శనానికి వెళ్లడంతో ఆయన హాజరు కాలేకపోయారని వివరించారు. అంతేతప్ప కూటమి నేతల మధ్య విభేదాలుగానీ, పొరపొచ్చాలుగానీ లేవని తెలిపారు. మంత్రివర్గ సమావేశానికి తాను కూడా గతంలో వ్యక్తిగత కారణాలతో హాజరు కాలేకపోయానని చెప్పారు.

ఈసారి భారీ బడ్జెట్టే!

- దాదాపుగా కసరత్తు పూర్తి

ప్రజాశక్తి ప్రత్యేక ప్రతినిధి - అమరావతి

2025-26 వార్షిక బడ్జెట్ కోసం రాష్ట్ర ఆర్థికశాఖ కసరత్తు దాదాపుగా పూర్తిచేసింది. ఈసారి భారీ బడ్జెట్ ప్రవేశపెట్టనున్నట్లు సంకేతాలు వస్తున్నాయి. గత ఏడాది 2.94 లక్షల కోట్లతో బడ్జెట్‌ను ప్రతిపాదించగా, అప్రాప్రియేషన్ బిల్లు సమయానికి 3.04 లక్షల కోట్లకు చేరుకుంది. ఈసారి ఈ బడ్జెట్ 3.20 లక్షల కోట్ల వరకు ఉండే అవకాశాలున్నాయని సమాచారం. ఇప్పటికే అన్ని శాఖల నుంచి ప్రతిపాదనలు తెప్పించుకున్న ఆర్థికశాఖ ఈ ప్రతిపాదనలను పరిశీలించి, కుదింపు కసరత్తు పూర్తి చేసినట్లు తెలిసింది. త్వరలోనే ముఖ్యమంత్రి వద్దకు తీసుకువెళ్లి తుది అనుమతి తీసుకోవాలని ఆర్థికశాఖ యోచిస్తోంది. 28న బడ్జెట్ ప్రవేశపెట్టనున్న సంగతి తెలిసిందే.

పెరగనున్న ఉష్ణోగ్రతలు

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

రాష్ట్రంలో ఉష్ణోగ్రతలు పెరగనున్నాయి. ఉత్తర కోస్తా, ఎపి, యానాంలలో ఉత్తర, వాయువ్య దిశగా, దక్షిణ కోస్తా, రాయలసీమల్లో ఆగ్నేయ దిశగా గాలులు వీస్తాయని అమరావతి వాతావరణ కేంద్రం పేర్కొంది. ఈ నెల 16న గరిష్ట ఉష్ణోగ్రతలు సాధారణం కంటే 3 నుంచి 5 డిగ్రీల సెంటిగ్రేడ్ ఎక్కువగా నమోదయ్యే అవకాశముంది. 17న పొడి వాతావరణం ఏర్పడే అవకాశముంది. గరిష్ట ఉష్ణోగ్రతలు సాధారణం కంటే 2 నుంచి 4 డిగ్రీల సెంటిగ్రేడ్ ఎక్కువగా నమోదయ్యే అవకాశముంది. రాబోయే మూడు రోజులు రాష్ట్ర వ్యాప్తంగా పొడి వాతావరణంతో పాటు గరిష్ట ఉష్ణోగ్రతలు సాధారణం కంటే 2 నుంచి 4 డిగ్రీల సెంటిగ్రేడ్ ఎక్కువగా నమోదయ్యే అవకాశమున్నట్లు వాతావరణ కేంద్రం పేర్కొంది.

వినతులు స్వీకరించిన దువ్వారపు

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

టిడిపి కార్యాలయంలో ఎమ్మెల్సీ దువ్వారపు రామారావు ప్రజల నుంచి వినతులను స్వీకరించారు. టిడిపి పొలిట్‌బ్యూరో సభ్యులు రెడ్డి సుబ్రహ్మణ్యం, తెలుగు యువత ఉపాధ్యక్షులు రిష్వంత్‌తో కలిసి శనివారం ఈ కార్యక్రమం నిర్వహించారు. అధికారులతో ఫోన్లలో మాట్లాడి అర్జీదారుల సమస్యలను వివరించి వెంటనే పరిష్కారమయ్యేలా చూశారు. భూ సమస్యలపై పలువురు వినతులు అందించారు.

సేవాలాల్ జయంతి వేడుకలు

టిడిపి కార్యాలయంలో సేవాలాల్ జయంతి వేడుకలు జరిగాయి. ఆయన చిత్రపటానికి టిడిపి నేతలు పూలమాలలు వేసి నివాళులర్పించారు. గిరిజనుల మేలు కోసం ఆయన చేసిన ఉద్యమాలు ఆదర్శనీయమని నేతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో దువ్వారపు రామారావు, రెడ్డి సుబ్రహ్మణ్యం, టిడిపి కార్యాలయం సిబ్బంది కృష్ణ, హాజీ హుషన్ బాషా తదితరులు పాల్గొన్నారు.

గుంటూరు జిజిహెచ్‌లో లైంగిక వేధింపుల కలకలం

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

ల్యాబ్ టెక్నీషియన్లుగా శిక్షణకు వచ్చిన విద్యార్థినులను లైంగిక వేధింపులకు గురి చేసిన ఘటన గుంటూరు ప్రభుత్వ ఆస్పత్రిలో శనివారం రాత్రి వెలుగుచూసింది.

ఈ ఘటన వైద్యులు, విద్యార్థి వర్గాల్లో కలకలం రేపింది. జిజిహెచ్‌లో శిక్షణ కోసం వచ్చిన విద్యార్థినులపై లైంగిక చర్యలకు పాల్పడుతున్న బ్లడ్ బ్యాంక్ టెక్నికల్ సూపర్ వైజర్ శివశంకర్‌పై వైద్య కళాశాల ప్రిన్సిపల్‌కు విద్యార్థినులు ఫిర్యాదు చేశారు. ఈ సంఘటనపై ముగ్గురు అధికారులతో కూడిన విచారణ కమిటీని కళాశాల ప్రిన్సిపల్ సుందరాచారి ఏర్పాటు చేశారు. నివేదిక రాగానే ఉద్యోగిపై చర్యలు తీసుకుంటారని అధికార వర్గాలు పేర్కొన్నాయి.

బర్డ్‌ఫ్లూపై అప్రమత్తంగా ఉండాలి

- రాష్ట్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమశాఖ కమిషనర్ జి.వీరపాండ్యన్



ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

దేశవ్యాప్తంగా బర్డ్ ఫ్లూ విజృంభిస్తుండటంతో అందరిలోనూ ఆందోళన ఉండటం సహజమేననీ, అయితే ఇది మనుషులకు వచ్చే వ్యాధి కాదని రాష్ట్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమశాఖ కమిషనర్ జి.వీరపాండ్యన్ చెప్పారు. ఆయన ప్రజాశక్తికి ఇచ్చిన ప్రత్యేక ఇంటర్వ్యూలో వివరాలు వెల్లడించారు. బర్డ్‌ఫ్లూ గురించి ఎవ్వరూ పెద్దగా ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. వాతావరణంలో వేడి శాతం పెరిగితే ఇది పూర్తిగా నియంత్రణలోకి వస్తుందని వివరించారు. వివరాలు ఆయన మాటల్లోనే...

బర్డ్ ఫ్లూ వ్యాధిని ఏవియన్ ఇన్‌ఫ్లూయంజా అని కూడా పిలుస్తారు. ఈ వ్యాధి కోళ్లు, బాతులు, ఇతర పక్షి జాతులకు ఒకదాని నుంచి మరోదానికి త్వరితంగా వ్యాపిస్తుంది. ఇది హెచ్5ఎన్1 అనే వైరస్ వల్ల వస్తుంది. ఉభయ తెలుగు రాష్ట్రాల్లో కోళ్లకు సోకే వైరస్ వల్ల అసాధారణ పరిస్థితుల్లో మనుషులకు సోకుతుంది. రాష్ట్రంలో ఉభయగోదావరి జిల్లాలతోపాటుగా ఉమ్మడి కృష్ణా, కర్నూలు జిల్లాల్లో ఈ వైరస్ ప్రభావం వల్ల కొన్ని వేల సంఖ్యలో కోళ్లు మరణించినట్లుగా తెలిసింది.

వ్యాధి ఎలా వ్యాపిస్తుందంటే : ఈ వ్యాధి సోకిన కోళ్లు జారవిడిచిన సొంగ, రెట్టల ద్వారా ఒక కోడి నుంచి మరో దానికి త్వరగా వ్యాపిస్తుంది. మనిషి నుంచి మరొకరికి వ్యాపించటం చాలా అరుదుగా జరుగుతుంది. వ్యాధి సోకిన కోళ్లకు మేత, దాణా వేసేవారు, పంజరాలను శుభ్రం చేసేవారు, వ్యాధి సోకిన పక్షులను వాటి మాంసాలు తరలించే వారికి ఈ వ్యాధి సోకే ప్రమాదం ఉంది. ఇప్పటివరకు ఒకరి నుంచి మరొకరికి హెచ్5ఎన్1 వైరస్ సోకినట్లుగా నిర్ధారణ కాలేదు.

లక్షణాలు ఇవీ

- సాధారణ ఫ్లూ లాంటి లక్షణాలు
- దగ్గు, గొంతు, తల, కండరాల నొప్పులు, ముక్కు కారటం, శ్వాసకోశ ఇబ్బందులు

నిర్ధారణ : బర్డ్ ఫ్లూ నిర్ధారణకు ముక్కు, గొంతు నుంచి ద్రవ నమూనాన్ని తీసుకుని పిసిఆర్, సిరాలోజి పరీక్ష, వైరల్ కల్చర్ ద్వారా నిర్ధారిస్తారు.

చికిత్సలు : శరీరంలో ఫ్లూ వైరస్ వ్యాప్తి చెందకుండా యాంటీ వైరల్ మందులు వసాల్టా నీవేర్ (టామీ ఫ్లూ) తీసుకోవాలి. జానీ నీవేర్ (రెలాంజా) వ్యాధి అనుమానిత లక్షణాలున్న వారు 75 మిల్లీ మి.గ్రా.రోజుకు ఒక మాత్ర చొప్పున ఐదురోజులు, కోళ్ల ఫారాల్లో పనిచేస్తున్న వారు 75 మి.గ్రా.రోజుకు రెండుమాత్రలు చొప్పున ఐదు రోజులు వాడాలి.

ఇవీ పాటించండి : బాగా ఉడికించిన గుడ్లు, మాంసాన్ని మాత్రమే భుజించాలి. వ్యాధి సోకిన కోళ్ల ఫారాలు, కోళ్లకు దూరంగా ఉండాలి.

వాటిని జనావాసాలకు వీలైనంత దూరంగా ఉంచాలి. పశుసంవర్ధక, ఆరోగ్యశాఖ వారు బర్డ్ ఫ్లూతో చనిపోయిన కోళ్లతో వైరస్ వ్యాప్తి చెందకుండా శాస్త్రీయ పద్ధతిలో ఖననం చేయాలి.

వ్యాక్సినేషన్లు : ప్రస్తుతం ఏవియన్ ఎన్ ఫ్లూయంజా వైరస్ మానవుల్లో వ్యాప్తి చెందకుండా ఎలాంటి టీకాలు లేవు.

సాధారణంగా కోళ్లు పెంచే ఫారాల్లో ఏవియన్ ఇన్‌ఫ్లూయంజా వ్యాప్తి చెందకుండా కోళ్లకు వ్యాక్సినేషన్ వేయిస్తున్నాం. ఈ టీకాల ద్వారా కోళ్లలో వైరస్ తగ్గటమే కాకుండా మనుషులకు వ్యాపించే ప్రభావం తగ్గుతుంది.

బర్డ్‌ఫ్లూ సోకిన ప్రాంతాలకు ఎవ్వరూ వెళ్లకుండా జాగ్రత్త పడాలి. అయితే ఆందోళన చెందాల్సిన అవసరం లేదు. ఈ వైరస్‌తో మనుషులకు ఎలాంటి ప్రమాదం లేదు. ఎవరికైనా దగ్గు, తలనొప్పి, కండరాల నొప్పులు, గొంతు, శ్వాస కోశ సమస్యలుంటే సమీపంలో ప్రభుత్వాసుపత్రులకు వెళ్లి అక్కడ చికిత్సలు పొందాలి. అంతా అప్రమత్తం...

బర్డ్ ఫ్లూ నియంత్రణలో భాగంగా రాష్ట్రప్రభుత్వ ఆదేశాల మేరకు రాష్ట్ర ప్రభుత్వ ఆరోగ్య, కుటుంబ సంక్షేమశాఖ ద్వారా అన్ని జిల్లాల్లోని వైద్య, ఆరోగ్యశాఖల సిబ్బందిని అప్రమత్తం చేశాం.

నేటి నుంచి ఉద్యమ కార్యాచరణ

- ఆప్కాస్ రద్దు నిర్ణయం ఉపసంహరించుకోవాలి
- ఎవి నాగేశ్వరరావు

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

ప్రభుత్వ శాఖలు, పథకాలు, వివిధ ప్రభుత్వ సంస్థల్లో ప్రైవేట్ ఏజెన్సీల ద్వారా అవుట్‌సోర్సింగ్ ఉద్యోగులను భర్తీ చేయాలని రాష్ట్ర మంత్రి మండలి తీసుకున్న నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని, ఆప్కాస్‌ను కొనసాగించాలని ఎపి గవర్నమెంట్ కాంట్రాక్టు అండ్ అవుట్‌సోర్సింగ్ ఎంప్లాయీస్, టీచర్స్ అండ్ వర్కర్స్ జెఎసి, కాంట్రాక్టు అండ్ అవుట్‌సోర్సింగ్ ఎంప్లాయీస్ ఫెడరేషన్ జెఎసిలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశాయి. జెఎసి ఛైర్మన్ ఎవి నాగేశ్వరరావు, కో-ఛైర్మన్ బి కాంతారావు, కోశాధికారి డి దయామణి, ఆప్కాస్ ఉద్యోగుల అధ్యక్షులు జి చినబాబు, ప్రధాన కార్యదర్శి పి వెంకటసుబ్బయ్య, ఆర్ రజిని, ఎంజెపి అవుట్‌సోర్సింగ్ ఎంప్లాయీస్ యూనియన్ నాయకులు టి రాజేశ్వరి సిఐటియు రాష్ట్ర కార్యాలయంలో శనివారం మీడియాతో మాట్లాడారు. ఆప్కాస్ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఉద్యమ కార్యాచరణను వెల్లడించారు. ఈ నెల 16న అన్ని జిల్లాల్లో అవుట్‌సోర్సింగ్ ఉద్యోగుల విస్తృత సమావేశాలు నిర్వహించుకోవడం, 17న జిల్లా కలెక్టరేట్ల ద్వారా సిఎస్‌కు అన్ని డిపార్టుమెంట్లు, సంఘాల నేతలు సామూహిక వినతిపత్రాలు అందిస్తామన్నారు. ఈ నెల 24న ఉదయం 11 నుంచి 12 గంటల వరకు సిఎం, డిప్యూటీ సిఎం, ఐటి మంత్రి నారా లోకేష్‌కు ఇ-మెయిల్ ద్వారా ప్రతి ఉద్యోగి వినతిపత్రాలు పంపాలని జెఎసి పిలుపునిచ్చింది. ఈ సందర్భంగా జెఎసి ఛైర్మన్ ఎవి నాగేశ్వరరావు మాట్లాడుతూ.. ప్రైవేట్ ఏజెన్సీల ద్వారా నియామకాలు జరిపితే పారదర్శకత లోపించి, నిజమైన మెరిట్ అభ్యర్థులకు అన్యాయం జరుగుతుందన్నారు. రూల్ ఆఫ్ రిజర్వేషన్ సరిగ్గా అమలు కాదన్నారు. గతంలో ప్రైవేట్ ఏజెన్సీలు ఉన్న సమయంలో ఉద్యోగులకు నెలనెలా వేతనాలు చెల్లించకుండా, ఇవ్వాల్సిన దాని కన్నా తక్కువ వేతనాలిచ్చి దోచుకున్నాయన్నారు. ఉద్యోగుల వేతనాల నుంచి కట్ చేసిన పిఎఫ్, ఇఎస్ఐలను దిగమింగాయని పేర్కొన్నారు. తాజాగా ప్రైవేట్ ఏజెన్సీలకు స్థానం కల్పించడమంటే అది 3 లక్షల మంది అవుట్‌సోర్సింగ్ ఉద్యోగులకు అన్యాయం చేయడమే అవుతుందన్నారు. ఆప్కాస్‌లో అందరినీ కొనసాగించాలని, ఇచ్చిన హామీ ప్రకారం అందరికీ సంక్షేమ పథకాలు అమలు చేయాలని, రిటైర్మెంట్ వయసు 62 ఏళ్లకు పెంచాలని డిమాండ్ చేశారు.

మొబైల్ ఫోన్ ఎక్కడ...?

- వంశీ ఇంట్లో మరోసారి పోలీసుల సోదాలు

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో



గన్నవరం టిడిపి కార్యాలయం విధ్వంసం కేసులో ఫిర్యాదుదారుడు సత్యవర్ధన్‌ను అపహరించి దాడిచేసిన కేసులో పోలీసులు దర్యాప్తు ముమ్మరం చేశారు. ఈ కేసులో ప్రధాన నిందితుడు, వైసిపి నేత వల్లభనేని వంశీకి చెందిన హైదరాబాద్, రాయదుర్గంలోని నివాసంలో ఆంధ్రప్రదేశ్ పోలీసులు శనివారం మరోసారి సోదాలు నిర్వహించారు. రాయదుర్గం పోలీసుల సహకారంతో ఉదయాన్నే ఇంటికి వచ్చిన ఆంధ్రప్రదేశ్ పోలీసులు ఇళ్లంతా క్షుణ్ణంగా గాలించారు. కేసుకు సంబంధించి సమాచారం తెలుసుకునేందుకు వంశీ మొబైల్ ఫోన్ కీలకమని గ్రహించిన పోలీసులు..వంశీ ఉపయోగిస్తున్న సెల్ ఫోన్ కోసం ఇళ్లంతా గాలించారు.

కంప్యూటర్ల హార్డ్ డిస్కులను స్వాధీనం చేసుకున్నారు. ఇంట్లో ఉంటున్న వారి వివరాలు సేకరించి వారిని ప్రశ్నించారు. కొంతమందితో ఫోన్‌లో మాట్లాడి దర్యాప్తు చేసినట్టు సమాచారం. వల్లభనేని ఇంట్లో సిసిటివి ఫుటేజీని కూడా సేకరించారు. శనివారం సాయంత్రం వరకు సోదాలు నిర్వహించిన పోలీసులు కీలక ఆధారాలు సేకరించినట్టు తెలిసింది.





తమన్ 'యుఫోరియా మ్యూజికల్ నైట్'కు హాజరైన చంద్రబాబునాయుడు, పవన్ కల్యాణ్ , ఎన్‌టిఆర్ కుటుంబ సభ్యులు భువనేశ్వరి, వసుంధర తదితరులు

ఉర్రూతలూగించిన తమన్

మొదటి పేజీ తరువాయి

మాట్లాడుతూ తెలుగు జాతి ఉన్నంత వరకు ఎన్‌టిఆర్ ట్రస్టు సేవలు కొనసాగుతాయన్నారు. ట్రస్ట్ ద్వారా ఇప్పటికే ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని గుర్తు చేశారు. భవిష్యత్తులో మరిన్ని కార్యక్రమాల ద్వారా ప్రజలకు సేవ చేయాలన్నారు.

పవన్ రూ.50 లక్షలు విరాళం

ఎన్‌టిఆర్ ట్రస్ట్‌కు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ రూ.50 లక్షలు విరాళం ప్రకటించారు. ఈ సందర్భంగా ఎన్‌టిఆర్ ట్రస్టు సేవా కార్యక్రమాలను అభినందించారు. ముఖ్యంగా తలసేమియా బాధితుల కోసం మ్యూజికల్ నైట్ కార్యక్రమం ఏర్పాటు చేసిన ఎన్‌టిఆర్ ట్రస్ట్ నిర్వాహకురాలు భువనేశ్వరిని అభినందించారు.

అందరూ టికెట్ కొనుగోలు చేసి వచ్చారని, తాను కూడా టికెట్ కోసం ప్రయత్నించగా వద్దని అన్నారని, టికెట్ తీసుకోకుండా రావడం గిల్టీగా ఉందని, అందుకే ట్రస్ట్ సేవా కార్యక్రమాల కోసం సహాయాన్ని అందిస్తున్నానని ప్రకటించారు. ఈ కార్యక్రమంలో మంత్రి నారా లోకేష్, ఎంఎల్ఎ బాలకృష్ణ, పలువురు మంత్రులు, శాసన సభ్యులు, సినీ ప్రముఖులు, నగర ప్రముఖులు హాజరయ్యారు. ఈ కార్యక్రమానికి ప్రత్యేకంగా టికెట్లు విక్రయించారు. దీంతో, టికెట్లు కొనుగోలు చేసి కార్యక్రమానికి వచ్చారు.

విద్యుత్ సరఫరాపై దృష్టి సారించండి

స్వల్పకాలిక కొనుగోళ్లు : సిఎస్ విజయానంద్



ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

వేసవిలో పెరుగుతున్న విద్యుత్ డిమాండ్ దృష్ట్యా నాణ్యమైన విద్యుత్ సరఫరా అందించేందుకు కలిసికట్టుగా చర్యలు చేపట్టాలని విద్యుత్ సంస్థలను ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, ఇంధనశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి కె విజయానంద్ ఆదేశించారు. విద్యుత్ సంస్థల అధికారులతో విజయవాడలోని తన క్యాంపు కార్యాలయంలో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా శనివారం ఆయన సమీక్ష నిర్వ హించారు. వేసవికాలంలో గరిష్ట విద్యుత్ డిమాండ్ 13,700 మెగావాట్లకు చేరుకోనుందని, రోజువారీ డిమాండ్ 260 మిలియన్ యూనిట్లు (ఎంయు) పెరుగుతుందన్నారు. దీనిని అందుకునేందుకు జెన్‌కో ప్రధాన పాత్ర పోషించాలని చెప్పారు. బొగ్గు కొనుగోలు, రవాణా విషయంలో ప్రభుత్వం జెన్‌కోకు పూర్తి సహకారం అందిస్తుందని తెలిపారు. గ్రిడ్ డిమాండ్‌లో 50-53 శాతం వరకు విద్యుత్ సరఫరా చేయడంలో జెన్‌కో చేసిన నిరంతర కృషిని విజయానంద్ ప్రశంసించారు. అదనంగా స్వాప్ ఒప్పందాలు, ఇండిపెండెంట్ పవర్ ప్రొడ్యూసర్లు, స్వల్పకాలిక విద్యుత్ కొనుగోళ్ల ద్వారా అవసరమైన విద్యుత్‌ను అందుబాటులో ఉంచాలని తెలిపారు. రానున్న ఆరేళ్లలో పునరుత్పాదక విద్యుదుత్పత్తి సామర్థ్యాన్ని సాధించేందుకు రాష్ట్రం ప్రణాళికలు రూపొందించిందని వెల్లడించారు. రూ.85,727 కోట్ల విలువైన పర్యావరణ అనుకూల విద్యుత్ ప్రాజెక్టులు ఇప్పటికే ఆమోదించబడ్డాయని పేర్కొన్నారు. వీటిలో 1,376 మెగావాట్ల సోలార్, విండ్ ప్రాజెక్టులు, మిలియన్ మెట్రిక్ టన్నుల గ్రీన్ హైడ్రోజన్, 11,000 టన్నుల బయోగ్యాస్ ఉత్పత్తి కూడా ఉందన్నారు. కేంద్ర విద్యుత్ మంత్రిత్వశాఖ వయబిలిటీ గ్యాప్ ఫండింగ్ (విజిఎఫ్) పథకం కింద 1000 మెగావాట్ల బ్యాటరీ స్టోరేజ్ సిస్టమ్‌ను మంజూరు చేయడానికి సిద్ధంగా ఉందన్నారు. ఆర్‌డిఎస్ఎస్‌లో భాగంగా ఎపిఇపిడిసిఎల్, ఎపిసిపిడిసిఎల్ పరిధిలో ఏర్పాటుచేసిన స్మార్ట్ మీటర్లను నేషనల్ ఫీడర్ మానిటరింగ్ సిస్టమ్‌తో అనుసంధానించాలని అధికారులకు సూచించారు. పిఎం సూర్యఘర్ కింద 9,702 రూఫ్‌టాప్ సోలార్ ప్లాంట్లు అమలయ్యాయని తెలిపారు. పిఎం కుసుమ్ పథకంలో భాగంగా లక్ష సోలార్ పంపుసెట్లు రాష్ట్రానికి మంజూరయ్యాయని, వీటిని వేగవంతంగా అమలయ్యేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రాజెక్టులను నిర్ణీత గడువులోపు పూర్తిచేసి రాష్ట్రాన్ని క్లీన్ ఎనర్జీ హబ్‌గా మార్చేందుకు కృషి చేయాలని సూచించారు. ఈ సమావేశంలో జెన్‌కో ఎండి కెవిఎన్ చక్రధర్ బాబు,ట్రాన్స్‌కో జెఎండి కీర్తి చేకూరి, డిస్కంల సిఎండిలు ఐ పృథ్వితేజ్, ఎకెవి భాస్కర్, కె సంతోషరావు, ఇంధన శాఖ డిప్యూటీసెక్రటరీ బిఏపి కుమార్ రెడ్డి నెడ్‌క్యాప్ ఎండి ఎం కమలాకర్ బాబు తదితరులు పాల్గొన్నారు.

పక్కా ప్రణాళికతో స్వచ్ఛాంధ్ర - స్వచ్ఛ దివస్

స్వచ్ఛాంధ్ర - స్వచ్ఛ దివస్‌ను పక్కా ప్రణాళికతో నిర్వహించాలని, ప్రతి ఒక్కరూ పరిశుభ్రత పట్ల బాధ్యత కలిగి ఉండాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె విజయానంద్ పేర్కొన్నారు. విజయవాడలోని శనివారం నిర్వహించిన స్వచ్ఛాంధ్ర - స్వచ్ఛ దివస్ కార్యక్రమంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ.. ఇంటి వద్దే పొడి, తడి చెత్తను వేరు చేసి చెత్త నుంచి సంపద సృష్టించాలని సూచించారు. పొడి, తడి చెత్త వేరు చేసి రీసైకిల్ చేసే విధంగా ప్రజలకు అవగాహన కల్పించాలని అధికారులను ఆదేశించారు. ఇంటి వద్దనే వ్యర్థాలు వేరు చేసే ప్రక్రియపై ప్రజల్లో అవగాహన కల్పించే విధంగా విజయవాడ నగరపాలక సంస్థ ఏర్పాటు చేసిన స్టాల్స్‌ను ఆయన సందర్శించారు. మూడు రంగుల బుట్టలను వాడే విధానం తదితర అంశాలను పరిశీలించారు. నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యాన్‌చంద్ర మాట్లాడుతూ.. పొడి, తడి చెత్త వేరు చేసే విషయంలో ప్రజలకు అవగాహన కల్పించేందుకు విస్తృతమైన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సింగిల్ యూజ్ ప్లాస్టిక్ బ్యాన్‌పై విఎంసి తగిన చర్యలు తీసుకుంటుందన్నారు. 120 మైక్రోన్స్ కంటే తక్కువగా ఉన్న ప్లాస్టిక్ వినియోగాన్ని పూర్తిగా నిషేధిస్తోందని, వినియోగంపై పూర్తిగా నిషేధించినట్లు తెలిపారు.

కూరగాయలు, మిర్చి ధరల స్థిరీకరణకు పటిష్ట చర్యలు

రాష్ట్రంలో పచ్చిమిరప, ఎండు మిరప పంటలతో సహా వంగ, టమాటా కూరగాయల ధరల స్థిరీకరణకు అవసరమైన చర్యలు తీసుకుంటున్నట్లు సిఎస్ విజయానంద్ వెల్లడించారు. విజయవాడలోని క్యాంపు కార్యాలయంలో శనివారం వ్యవసాయ,మార్కెటింగ్, పౌర సరఫరాలు, మార్క్‌ఫెడ్ శాఖల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు కనీస ధర వచ్చేలా చూడటంతో పాటు వినియోగదారులకు కూడా కనీస ధరకుల అందుబాటులో ఉంచాల్సిన బాధ్యత ఉందన్నారు. రైతులకు ఎట్టిపరిస్థితుల్లోనూ పంటకు కనీస మద్దతు లభించే దిశగా ప్రభుత్వం అవసరమైన చర్యలు తీసుకుంటుందన్నారు. ధరల హెచ్చు తగ్గులను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ అటు రైతులకు ఇటు వినియోగదారులకు ఇబ్బందులు లేని రీతిలో ధరలు ఉండే విధంగా చూడాలని సిఎస్ సంబంధిత అధికారులను ఆదేశించారు. అగ్రివాచ్‌తో పాటు రియల్ టైమ్ గవర్నెన్స్ అనుసంధానంతో ఎప్పటికప్పుడు కూరగాయల ధరలను పర్యవేక్షించాలన్నారు. కనీస మద్దతు ధర రాని పక్షంలో మార్కెట్ ఇంటర్వెన్సన్ కింద ప్రభుత్వ పరంగా ధరల స్థిరీకరణ కింద రైతులను ఆదుకోవడంతో పాటు వినియోగదారులకు కూడా కనీస ధరలకు అందుబాటులో ఉండే విధంగా చూడాలన్నారు.

రాష్ట్ర వ్యాప్తంగా రైతు బజార్లలో ఇ-సబ్జీ కూలర్లు:

రాష్ట్ర వ్యాప్తంగా రైతు బజార్లలో ఇ - సబ్జీ కూలర్లు ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని సిఎస్ విజయానంద్ వెల్లడించారు. ఇప్పటికే కొన్ని రైతు బజార్లలో ఇ-సబ్జీ కూలర్లను ఏర్పాటు చేయనున్నట్లు సిఎస్ పేర్కొన్నారు. ఇ-సబ్జీ కూలర్లు విద్యుత్తు లేకున్నా నీటితో కూడా పనిచేసే విధంగా ఆధునిక సాంకేతికతతో రూపొందించారన్నారు. ఈ స మీక్షా స మావేశంలో రాష్ట్ర వ్యవసాయశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి బి.రాజశేఖర్, వాణిజ్యశాఖ కార్యదర్శి డాక్టర్ ఎస్ యువరాజ్, పౌరసరఫరాలశాఖ కమిషనరు సౌరవ్‌గౌర్, వ్యవసాయ శాఖ డైరెక్టర్ ఢిల్లీరావు మార్కెటింగ్, రైతు బజార్లు అధికారులు పాల్గొన్నారు.

పిడిఎఫ్ అభ్యర్థులకు మొదటి ప్రాధాన్యత ఓటు

- వివిధ కార్మిక, ఉద్యోగ సంఘాల పిలుపు

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

శాసనమండలి ఎన్నికల్లో పిడిఎఫ్ ఎమ్మెల్సీ అభ్యర్థులను మొదటి ప్రాధాన్యత ఓటుతో గెలిపించాలని స్టేట్ గవర్నమెంట్ కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ ఎంప్లాయిస్, టీచర్స్, వర్కర్స్ జెఎసి, స్టేట్ గవర్నమెంట్ కాంట్రాక్ట్ అండ్ ఔట్ సోర్సింగ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్, ఆప్కాస్ ఔట్ సోర్సింగ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్, సమగ్ర శిక్ష ఎంప్లాయిస్ జెఎసిలు పిలుపు నిచ్చాయి. ఈ మేరకు ఈ మేరకు ఆయా జెఎసిల ఛైర్మన్ ఎవి నాగేశ్వరరావు శనివారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఈనెల 27న జరుగనున్న శాసనమండలి ఉత్తరాంధ్ర ఉమ్మడి జిల్లాల ఉపాధ్యాయ ఎమ్మెల్సీగా విజయగౌరి, ఉమ్మడి కృష్ణ, గుంటూరు జిల్లాల గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థి కెఎస్ లక్ష్మణరావు, ఉమ్మడి తూర్పు, పశ్చిమ గోదావరి గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థి డివి రాఘవులు పిడిఎఫ్ అభ్యర్థుగా పోటీలో ఉన్న విషయాన్ని ఆయన గుర్తు చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా వివిధ ప్రభుత్వ శాఖలు, సంస్థలు, స్థానిక సంస్థలు, ప్రభుత్వ సొసైటీలు, యూనివర్శిటీలు, ధార్మిక సంస్థల్లో పని చేస్తున్న కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులంతా మొదటి ప్రాధాన్యత ఓటును వీరికి వేసి గెలిపించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. 2007 నుంచి ఏ ప్రభుత్వం అధికారంలో ఉన్నా అన్ని ఉద్యమాలకు పిడిఎఫ్ ఎమ్మెల్సీలు మద్దతు పలికారని, సభలో నిర్మాణాత్మక ప్రతిపక్షంగా వ్యవహరించారని తెలిపారు. మన సమస్యలతో పాటు అన్ని తరగతుల సమస్యల పరిష్కారానికి కృషి చేశారన్నారు. 2007లో శాసనమండలి పునరుద్ధరణ తర్వాత పిడిఎఫ్ ఎమ్మెల్సీలు వివిధ ప్రభుత్వ శాఖల కాంట్రాక్ట్ లెక్చరర్లు, పాలిటెక్నిక్ కాంట్రాక్టు లెక్చరర్లు, కెజిబివి టీచర్లు, ఔట్ సోర్సింగ్ టీచర్లు, ఐటిఐ, మోడల్ స్కూల్స్, సిఆర్‌టిలతో పాటు వివిధ సంక్షేమ పాఠశాలల కాంట్రాక్టు టీచర్లు, యూనివర్శిటీల కాంట్రాక్టు అధ్యాపక సిబ్బంది, ప్రైవేట్ విద్యాలయాలు, ఇంజనీరింగ్ కాలేజీల టీచింగ్ సిబ్బంది సమస్యల పరిష్కారానికి పిడిఎఫ్ ఎమ్మెల్సీలు కృషి చేశారన్నారు. వీటితో పాటు విద్యుత్తు, ఆర్‌టిసి, స్థానిక సంస్థలు, సంక్షేమశాఖలు, హాస్టల్స్, మోడల్ స్కూల్స్, ఐటిడిఎ, ప్రభుత్వ సొసైటీలు, సమగ్ర శిక్ష, నేషనల్ హెల్త్ మిషన్, ఎంఎల్‌హెచ్‌పి(సిహెచ్‌ఒ), ఉపాధిహామీ, వెలుగు, అర్బన్ హెల్త్, 104,108, ఆరోగ్యశ్రీ, ఆరోగ్యమిత్ర తల్లిబిడ్డ ఎక్స్‌ప్రెస్‌తో పాటు పలు ప్రభుత్వ శాఖల ఉద్యోగుల సమస్యలపై నిరంతరం పోరాడారని తెలిపారు.

గిరిజన చట్టాలను కాపాడతాం

- సేవాలాల్‌కు సిఎం చంద్రబాబు నివాళి

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

సమగ్ర ప్రణాళికతో గిరిజనుల్లో పేదరికాన్ని నిర్మూలిస్తామని, గిరిజన చట్టాలను కాపాడతామని సిఎం చంద్రబాబునాయుడు పేర్కొన్నారు. గిరిజనులను ఆర్థికంగా ఆదుకునేందుకు ఎన్‌టిఆర్ అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేశారని, ఆ స్ఫూర్తితో గిరిజనులకు రాజకీయ అవకాశాలు కల్పించి అండగా నిలిచామని తెలిపారు. సంత్ సేవాలాల్ మహరాజ్ జయంతి సందర్భంగా ఉండవల్లిలోని తన నివాసంలో ఆయన చిత్రపటానికి సిఎం పూలమాల వేసి నివాళులర్పించారు. తన బోధనలు, రచనలతో సమాజాన్ని చైతన్య పరిచిన సేవాలాల్ జయంతిని అధికారిక కార్యక్రమంగా నిర్వహిస్తున్నామన్నారు.

సంత్‌సేవాలాల్ మార్గం ఆదర్శనీయం : లోకేష్

సమాజ శ్రేయస్సు కోసం సంత్‌సేవాలాల్ మహరాజ్ చూపిన మార్గం ఆదర్శనీయమని మంత్రి లోకేష్ తెలిపారు. సేవాలాల్ జయంతి సందర్భంగా శనివారం ఒక ప్రకటనలో ఆయన నివాళులర్పించారు. తన పాటలు, రచనల ద్వారా ప్రజలను జాగృతం చేయడానికి అనేక ప్రబోధాలను బోధించారని తెలిపారు. బంజారా జాతి ఔన్నత్యాన్ని ప్రపంచానికి చాటేలా అహింసా సిద్ధాంతానికి పునాదులు వేశారని వివరించారు.

స్టైఫండ్ పెంచాలి

- మంత్రి లోకేష్‌కు వెటర్నరీ వర్సిటీ విద్యార్థుల వినతి

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

వెటర్నరీ యుజి ఇంటర్న్‌లు, పిజి స్కాలర్‌లు, పిహెచ్‌డి పరిశోధకులకు వైద్యకోర్సులతో సమానంగా స్టైఫండ్ ఇవ్వాలని శ్రీ వెంకటేశ్వర వెటర్నరీ వర్సిటీ విద్యార్థులు... విద్యాశాఖ మంత్రి నారా లోకేష్‌ను కోరారు. ఉపకార వేతనం పెంచాలని కోరుతూ సమ్మె చేస్తున్న విద్యార్థులు గన్నవరం విమానాశ్రయంలో మంత్రిని శనివారం కలిసి వినతిపత్రం అందజేశారు. స్టైఫండ్ పెంచాలని విశ్వవిద్యాలయ అధికారులు, రాష్ట్ర ప్రభుత్వ అధికారులకు అనేకమార్లు విన్నవించినా పరిష్కారం కాలేదని మంత్రికి వివరించారు. పెరుగుతున్న ఖర్చులకు అనుగుణంగా ప్రతియేటా 15 శాతం పెంచాలని కోరారు. పశుసంవర్ధకశాఖ మంత్రి అచ్చెన్నాయుడుతో మాట్లాడి విద్యార్థుల సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తానని లోకేష్ హామీ ఇచ్చారు.

తెలుగు ప్రజల మనసు గెలిచిన ఎన్‌టిఆర్ ట్రస్ట్

ఎన్‌టిఆర్ ట్రస్ట్ సేవా కార్యక్రమాలు చేస్తూ తెలుగు ప్రజల మనసు గెలుచుకుందని లోకేష్ పేర్కొన్నారు. 1997లో ఒక్క అడుగుతో ట్రస్ట్ ప్రయాణం ప్రారంభమైందని, 28 ఏళ్ల ప్రస్థానంలో రెండు తెలుగు రాష్ట్రాల్లో ట్రస్ట్ గురించి తెలియనివారు ఉండరని అన్నారు. నందమూరి తారక రామారావు స్ఫూర్తి, చంద్రబాబు ఆలోచన, భువనేశ్వరి ఆచరణే ఎన్‌టిఆర్ ట్రస్ట్ అని ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

సాంకేతిక పరిజ్ఞానంతో నేరాల నియంత్రణ : హోం మంత్రి అనిత

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

నూతన సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి నేరాలను నియంత్రించడంతోపాటు ఆన్‌లైన్ మోసాలపై ప్రజల్లో అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని హోంమంత్రి వంగలపూడి అనిత తెలిపారు. విజయవాడలోని ఓ హోటల్‌లో ప్రాసిక్యూషన్ డైరెక్టరేట్ ఆధ్వర్యాన డిజిటల్ ఎవిడెన్స్ ప్రాముఖ్యతపై జరిగిన వర్కుషాప్‌లో పాల్గొన్న ఆమె మాట్లాడుతూ.. ఎఫ్ఐఆర్ నమోదైన నాటి నుంచి కేసు పురోభివృద్ధిలో లీగల్ వ్యవస్థ పోలీసులకు సహకరించాలన్నారు. సమాజానికి ధైర్యమిచ్చేది పోలీసులైతే, న్యాయం చేసేది పబ్లిక్ ప్రాసిక్యూటర్లు అని తెలిపారు. రెండు వ్యవస్థలు ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ ముందుకు సాగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో విజయవాడ సిటీ పోలీసు కమిషనర్ వి రాజశేఖర్‌బాబు, డైరెక్టర్ ఆఫ్ ప్రాసిక్యూషన్ రామకోటేశ్వరరావు, ఈగల్ డైరెక్టర్ రవికృష్ణ తదితరులు పలు అంశాలపై ప్రసంగించారు.

రూ.5 వేలకోట్లతో ధరల స్థిరీకరణ నిధి

- కాంగ్రెస్ పార్టీ డిమాండ్

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

రాష్ట్రంలో 55 లక్షల మంది రైతులకు గిట్టుబాటు ధర కల్పించేలా ధరల స్థిరీకరణ నిధిని తక్షణమే ఏర్పాటు చేయాలని, ఏడాదికి రూ.5 వేలకోట్లు కేటాయించాలని కాంగ్రెస్ పార్టీ డిమాండ్ చేసింది. ఈ మేరకు ఆ పార్టీ అధ్యక్షులు వైఎస్ షర్మిల శనివారం ప్రకటన విడుదల చేశారు.

అన్నదాతా సుఖీభవ పథకంలో రైతులకు ఇస్తామని చెప్పిన రూ.20 వేలు సాయాన్ని వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. రైతుల ఆత్మహత్యల్లో రాష్ట్రం మూడో స్థానంలో ఉందని చెప్పారు. పండించిన పంటలకు గిట్టుబాటు ధరలు దక్కడం లేదని తెలిపారు.

న్యాయవాదుల క్లర్కుల కుటుంబానికి ఆర్థిక సాయం పెంపు

ప్రజాశక్తి-అమరావతి

రాష్ట్రంలోని న్యాయవాదుల క్లర్కుల మరణాంతరం వారి కుటుంబాలకు ఇస్తున్న ఆర్థిక ప్రయోజనాన్ని రూ.4 లక్షలకు పెంచుతూ ఆంధ్రప్రదేశ్ అడ్వకేట్స్ క్లర్క్స్ వెల్ఫేర్ ఫండ్ కమిటీ కీలక నిర్ణయం తీసుకుంది. గతంలో రూ.3.5 లక్షలుగా ఉండే మొత్తాన్ని పెంపుదల చేస్తూ నిర్ణయం తీసుకుంది. శుక్రవారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయవాద మండలి (బార్ కౌన్సిల్) ఛైర్మన్ నల్లారి ద్వారకానాథ్ రెడ్డి అధ్యక్షతన హైకోర్టు ప్రాంగణంలో ఆంధ్రప్రదేశ్ అడ్వకేట్స్ క్లర్క్స్ వెల్ఫేర్ ఫండ్ కమిటీ సమావేశం జరిగింది. అనారోగ్యం బారిన పడిన అడ్వకేట్స్ క్లర్కులను ఆదుకునే నిమిత్తం మెడికల్ బెనిఫిట్స్ రూ.80 వేలకు పెంచింది. పదవీ విరమణ ప్రయోజనాన్ని ఏడాదికి రూ.5 వేలకు పెంచుతూ కమిటీ నిర్ణయం తీసుకుంది.

సరుకు ఎగుమతుల్లో 2.2 శాతం వృద్ధి..!

- ఎగ్జిమ్ బ్యాంక్ వెల్లడి

చెన్నయ్ : ప్రస్తుత ఆర్థిక సంవత్సరం 2024-25లో భారత సరుకుల ఎగుమతులు 2.2 శాతం పెరిగి 446.5 బిలియన్ డాలర్లుగా ఉండొచ్చని ఎగ్జిమ్ బ్యాంక్ అంచనా వేసింది. 2023-24లో సరుకుల ఎగుమతులు 3.10 శాతం తగ్గి 437.06 బిలియన్లకు పరిమితమయ్యాయి. ఇంతక్రితం 2022-23లో ఏకంగా 451.07 బిలియన్ల ఎగుమతులు చోటు చేసుకున్నాయి.

మెడికల్ విద్యార్థిని ఆత్మహత్యాయత్నం

ప్రజాశక్తి-కర్నూలు హాస్పిటల్

కర్నూలు మెడికల్ కళాశాల విద్యార్థిని ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డారు. విద్యార్థులు, పోలీసులు తెలిపిన వివరాల మేరకు.. అనంతపురం జిల్లాకు చెందిన రమ్యతేజ.. కర్నూలు మెడికల్ కళాశాలలో ఎంబిబిఎస్ ద్వితీయ సంవత్సరం చదువుతున్నారు. ఇటీవలే థియరీ పరీక్షలు రాశారు. ప్రస్తుతం ప్రాక్టికల్స్ జరుగుతున్నాయి. శుక్రవారం అర్ధరాత్రి సమయంలో తన హాస్టల్ గదిలో పురుగుమందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డారు. గమనించిన సహచర విద్యార్థులు కళాశాల ప్రిన్సిపల్‌కు సమాచారం అందించారు. హుటాహుటినా కర్నూలు ప్రభుత్వాస్పత్రికి తరలించి వైద్య పరీక్షలు నిర్వహించారు. విద్యార్థి తల్లిదండ్రులకు సమాచారం అందించారు. వారు వచ్చి కర్నూలులోని ఓ ప్రయివేట్ ఆస్పత్రికి తరలించారు. ప్రస్తుతం విద్యార్థిని ఆరోగ్యం నిలకడగా ఉంది. ఈ ఘటనపై మూడో పట్టణ పోలీసులు కేసు నమోదు చేసి విచారణ చేపట్టారు. పురుగుమందు తాగడానికి కారణాలు పోలీసుల విచారణలో తెలియాల్సి ఉంది. ఈ సంఘటనపై త్రిసభ్య కమిటీని ఏర్పాటు చేసి విచారణ చేస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపల్ తెలిపారు.

ముందు మా పనులు!

- జలవనరులశాఖపై ప్రజాప్రతినిధుల ఒత్తిడి
- ఆ మేరకు చేయాలంటే రూ.26,977 కోట్లు కావాలని అంచనా
- పరిశీలనకు మంత్రుల కమిటీ ?

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

జలవనరులశాఖలో పనుల కోసం ఒత్తిడి పెరుగుతోంది. ముందు తమ నియోజకవర్గాల్లోని పనులనే పూర్తి చేయాలని అధికారపార్టీకి చెందిన పలువురు ప్రజాప్రతినిధులు అధికారులపై ఒత్తిడి తెస్తున్నారు. ఈ మేరకు ఎంఎల్‌ఏలు, ఎంఎల్‌సిల నుండి 1,785 పనులను తక్షణమే చేపట్టాలని కోరుతూ అధికారులకు లేఖలు అందినట్లు సమాచారం. వీటిని పూర్తి చేయడానికి రూ.26,977 కోట్లు ఖర్చు అవుతుందని అధికారులు అంచనా వేశారు.



ఇటీవల ఈ ప్రతిపాదనలను జలవనరులశాఖ ముఖ్య కార్యదర్శికి అందజేసినట్లు సమాచారం. ఈ విషయం ముఖ్యమంత్రి దృష్టికి కూడా వెళ్లడంతో పూర్తిస్థాయిలో పరిశీలించేందుకు మంత్రుల కమిటీని వేయాలని నిర్ణయించినట్లు సమాచారం. మంత్రులకు సహకరించేందుకు కార్యాదర్శులతో మరో కమిటీని కూడా ఏర్పాటు చేయనున్నట్లు తెలిసింది. ఈ కమిటీలు తమ దృష్టికి వచ్చిన వినతుల్లో తక్షణం చేయాల్సిన పనులు ఏమిటన్న అంశాన్ని పరిశీలించనున్నాయి, జిల్లాలు, నియోజకవర్గాల ప్రాధాన్యతలో ఏ పనులు చేపట్టాలనేది కార్యదర్శుల కమిటీ సిఫార్సు చేస్తుందని చెబుతున్నారు.

ప్రతిపాదనలు ఇలా

ఇటీవల ప్రభుత్వానికి సమర్పించిన ప్రతిపాదనల్లో ఒంగోలు సిఇ పరిధిలో రెండు పనులకు రూ.40 కోట్లు అవసరం అవుతాయని పేర్కొన్నారు. నాగార్జునసాగర్ ప్రాజెకు(ఎన్ఎస్‌పి) కాలువల కింద 16 పనులకు రూ.94 కోట్లు, కర్నూలు సిఇ పరిధిలో 10 పనులకు రూ.4,997 కోట్లు ఖర్చవుతుందని ప్రతిపాదనలు ప్రభుత్వానికి అధికారులు సమర్పించారు. మైనర్ ఇరిగేషన్(ఎంఐ) పరిధిలో 131 పనులకు రూ.3,764 కోట్లు, కృష్ణా డెల్టా సిస్టమ్స్ పరిధిలో 664 పనులకు రూ.6,405 కోట్లు, గోదావరి డెల్టా సిస్టమ్స్ పరిధిలో 867 పనులకు రూ.4,297 కోట్లు అవసరం ఉంటుందని ప్రతిపాదనలు ఇచ్చారు. నార్త్ కోస్ట్ పరిధిలో 16 పనులకు రూ.2.4 కోట్లు, కడప సిఇ పరిధిలో మూడు పనులకు రూ.41 కోట్లు, అనంతపురం పరిధిలో 20 పనులకు రూ.5,761 కోట్లు ఖర్చవుతుందని ప్రతిపాదనలు ప్రభుత్వానికి సమర్పించారు. ఇవి కాకుండా తెలుగుగంగ ప్రాజెక్టు పరిధిలో 56 పనులకు రూ.1,571 కోట్లు మొత్తంగా రూ.26,977 కోట్లు అవసరం ఉంటుందన్నది అధికారులు అంచనా

తక్షణ అవసరాలే : ఆర్థికశాఖ

అయితే, ఆర్థికశాఖ మాత్రం తక్షణ అవసరాలకు మాత్రమే నిధులను సర్దుబాటు చేస్తామని చెప్పినట్లు సమాచారం. ఆర్థిక ఇబ్బందుల నేపథ్యంలో కొత్త ప్రతిపాదనలు ఏవీ పంపొద్దని ఆర్థికశాఖ అధికారులు స్పష్టం చేసినట్లు తెలిసింది. జలవనరులశాఖపై ఇటీవల జరిగిన చర్చలో వినతులకే రూ.26 వేల కోట్లు కేటాయించడం అసాధ్యమని అన్నట్లు సమాచారం.



జానపద నృత్యం చేస్తున్న చిన్నారులు

చిన్నారుల కోలాహలం

- బాలోత్సవంలో ఆకట్టుకున్న ప్రదర్శనలు

ప్రజాశక్తి-అనంతపురం కలెక్టరేట్

అనంత బాలోత్సవం-5 ఆద్యంతం కోలాహలంగా జరుగుతోంది. రెండవరోజు శనివారం లలిత కళాపరిషత్, గిల్డ్‌ఆఫ్ సర్వీస్ పాఠశాలల్లో ఏర్పాటు చేసిన ప్రాంగణాల్లో రెట్టించిన ఉత్సాహంతో విద్యార్థులు ప్రదర్శనలు చేశారు. విద్యార్థులకు వార్త రచన, మ్యాప్, వక్తృత్వం, క్విజ్, సాంస్కృతిక విభాగంలో జానపద నృత్యం, దేశ భక్తి గీతాలాపన, లఘునాటికలు, క్లాసికల్ డ్యాన్స్, ఏకపాత్రాభినయం, పద్యాల ఆలాపన, షార్ట్ ఫిల్మ్ విశ్లేషణ వంటి పోటీలు నిర్వహించారు. అనంత బాలోత్సవ కమిటీ కోశాధికారి జిలాన్ అధ్యక్షతన నిర్వహించిన బహుమతల ప్రదానోత్సవ కార్యక్రమానికి కెనరా బ్యాంకు రీజినల్ ఎజిఎం లారెన్స్, అనంత బాలోత్సవ కమిటీ ఛైర్మన్ షమీమ్ షఫీవుల్లా హాజరయ్యారు. విజేతలకు జ్ఞాపికలు, ప్రశంసా పత్రాలను అందించారు. ఈ సందర్భంగా లారెన్స్ మాట్లాడుతూ... చదువుతో పాటు ఆటపాటలు కూడా ముఖ్యమన్నారు. ఇలాంటి పోటీల్లో పాల్గొనడం వల్ల సృజనాత్మకత పెరగడంతో పాటు స్నేహపూర్వక వాతావరణంలో మెలిగే అవకాశం కలుగుతుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎస్‌బిఎన్ విద్యా సంస్థల కార్యదర్శి నిర్మలమ్మ, ప్రభుత్వ ఆస్పత్రి నర్సింగ్ సూపరింటెండెంట్ శకుంతల, మానవతా రక్తదాతల సంస్థ తరిమెల అమరనాథ్, బాలోత్సవ కమిటీ కార్యనిర్వాహక కార్యదర్శి వి.సావిత్రి తదితరులు పాల్గొన్నారు.

పోలవరం నిర్వాసితులను తరలించండి

అల్లూరి జిల్లా కలెక్టర్ ఎఎస్.దినేష్ కుమార్

ప్రజాశక్తి - పాడేరు (అల్లూరి జిల్లా)

పోలవరం ప్రాజెక్టు ముంపు బాధిత కుటుంబాలను నూతనంగా నిర్మించిన కాలనీలకు తరలించాలని అల్లూరి జిల్లా కలెక్టర్ ఎఎస్.దినేష్ కుమార్ ఆదేశించారు. అల్లూరి సీతారామరాజు జిల్లా కలెక్టరేట్ మినీ కాన్ఫరెన్స్ హాల్ నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పోలవరం ప్రాజెక్ట్ ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీకి సంబంధించిన అధికారులతో శనివారం ఆయన సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పోలవరం ప్రాజెక్టు ముంపు బాధితులకు ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఆర్‌అండ్‌ఆర్ ప్యాకేజీ అమలు చేస్తామన్నారు.



సమీక్షా సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ దినేష్ కుమార్

రంపచోడవరం డివిజన్‌లో రెండు, చింతూరు డివిజన్‌లో నాలుగు ఆర్‌అండ్‌ఆర్ కాలనీలు ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకోనున్నట్టు తెలిపారు. ముంపునకు గురైన గిరిజనులకు ల్యాండ్ టు ల్యాండ్ మంజూరుకు తగు చర్యలు తీసుకుంటున్నామన్నారు. గిరిజనేతరులకు గోకవరంలో ఆర్‌అండ్‌ఆర్ ప్యాకేజీ గృహాలు ఏర్పాటు చేశామని, మిగిలిన అర్హులకు ఇంకా కొన్ని గృహాలు ఏర్పాటు చేయాల్సి ఉందని చెప్పారు. చింతూరు డివిజన్‌లో జులై, ఆగస్టు నెలల్లో వచ్చే వరదలను దృష్టిలో పెట్టుకొని ముందుగానే కొన్ని ఆర్‌అండ్‌ఆర్ కాలనీల పనులను పూర్తి చేసే విధంగా చర్యలను వేగవంతం చేయాలని సూచించారు. అర్హులందరికీ ప్యాకేజీ వచ్చేలా చూస్తామని చెప్పారు. వెలగపూడి కాలనీ నిర్మాణ పనులను వెంటనే ప్రారంభించాలని ఆదేశించారు. పోలవరం ప్రాజెక్టుకు సంబంధించి ఐటిడిఎ ప్రాజెక్ట్ అధికారి, సబ్ కలెక్టర్, ప్రాజెక్ట్ అడ్మినిస్ట్రేటివ్ అధికారి ఏర్పాటు చేసిన సమావేశాలకు ప్రత్యేక ఉప కలెక్టర్లు గైర్హాజరు కావడాన్ని తప్పుబట్టారు. ఇక నుంచి అలా చేస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ సమావేశంలో కలెక్టరేట్ నుండి ప్రత్యేక కలెక్టర్ సరళ వందన, వర్చువల్‌గా పోలవరం ప్రాజెక్ట్ ఆర్‌అండ్‌ఆర్ ప్యాకేజీ అడ్మినిస్ట్రేటివ్ అధికారి వి.అభిషేక్, రంపచోడవరం సబ్ కలెక్టర్ కెఆర్.కల్పశ్రీ, ఆర్‌అండ్‌ఆర్ ప్యాకేజీ అధికారులు, భూ సేకరణ ప్రత్యేక ఉప కలెక్టర్లు పాల్గొన్నారు.



మంత్రి లోకేష్‌కు వినతిపత్రం అందజేస్తున్న మెప్మా ఆర్‌పిలు

ఉద్యోగ భద్రత కల్పించాలని మెప్మా ఆర్‌పిల వినతి

- ఎవరినీ తొలగించబోమని మంత్రి లోకేష్ హామీ

ప్రజాశక్తి - కలెక్టరేట్ (విశాఖపట్నం)

తమకు ఉద్యోగ భద్రత కల్పించాలని, 2019లో తీసుకొచ్చిన మూడు సంవత్సరాల కాల పరిమితి సర్క్యులర్‌ను తక్షణమే రద్దు చేయాలని కోరుతూ ఎపి మెప్మా ఆర్‌పి ఎంప్లాయీస్ యూనియన్ (సిఐటియు) విశాఖ జిల్లా కమిటీ ఆధ్వర్యాన శనివారం రాష్ట్ర మంత్రి నారా లోకేష్‌కు విశాఖ ఎయిర్‌పోర్టు వద్ద వినతిపత్రం అందజేశారు.

ఈ సందర్భంగా ఆయన స్పందిస్తూ మెప్మా ఆర్‌పిలకు ఉద్యోగ భద్రత కల్పిస్తామని ఇచ్చిన మాటకు టిడిపి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ఎవరినీ ఉద్యోగాల నుంచి తొలగించబోమని హామీ ఇచ్చారు. సంఘం జిల్లా గౌరవాధ్యక్షురాలు పి.మణి మాట్లాడుతూ.. ఆర్‌పిలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని కోరారు. ఆర్‌పిల ఉద్యోగ భద్రతకు ముప్పు కలిగించే విధంగా అధికారుల నుంచి ప్రకటనలు రాకుండా చూడాలని, అధికార పార్టీ కార్పొరేటర్ల ద్వారా వస్తున్న ఒత్తిడిని ఆపాలని, ఆర్‌పిలను ప్రభుత్వ కార్యకలాపాల్లో మాత్రమే పాల్గొనేటట్టు స్పష్టమైన ఆదేశాలు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు మల్లీశ్వరి లత, ఝాన్సీ, నాయకులు సత్య, లక్ష్మి, రత్నాలు, వరలక్ష్మి, వందన, సుధ, గాయత్రి, నూకరత్నం పాల్గొన్నారు.

తుంగభద్ర నదిపై బ్రిడ్జి, బ్యారేజీ నిర్మాణంలో
రాష్ట్ర ప్రభుత్వం జోక్యం చేసుకోవాలి

- ఎపి రైతు సంఘం వినతి

ప్రజాశక్తి- కర్నూలు కలెక్టరేట్

కర్ణాటక ప్రభుత్వం రాయచూర్ వద్ద తుంగభద్ర నదిపై నిర్మిస్తున్న బ్రిడ్జి, బ్యారేజీ నిర్మాణం విషయంలో రాష్ట్ర ప్రభుత్వం వెంటనే జోక్యం చేసుకోవాలని ఎపి రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.ప్రభాకర్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి జి.రామకృష్ణ డిమాండ్ చేశారు. కర్ణాటక ప్రభుత్వం చేపట్టే నిర్మాణంలో కర్నూలు జిల్లాకు ఉపయోగపడేలా మన రాష్ట్ర ప్రభుత్వం చొరవ తీసుకోవాలని కోరుతూ కలెక్టరేట్ పరిపాలన అధికారి జయశ్రీని శనివారం వారు కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా కె.ప్రభాకర్ రెడ్డి, జి.రామకృష్ణ మాట్లాడుతూ...కర్నూలు జిల్లాలో అత్యధిక భాగం ఇప్పటికీ వర్షాధారితమైన పంటలు పండుతున్నాయని, నీటి ప్రాజెక్టులు లేకపోవడం వలన సరైన పంటలు రాక రైతులు తీవ్రంగా నష్టపోతున్నారన్నారు. ప్రతి మూడేళ్లకొకసారి జిల్లా మొత్తం కరువుకు గురవుతోందన్నారు. కర్ణాటక ప్రభుత్వం నిర్మిస్తున్న బ్రిడ్జి, బ్యారేజీపై రాష్ట్ర ప్రభుత్వం జోక్యం చేసుకోవాలని కోరారు. లేనిపక్షంలో రైతులను కూడగట్టి పెద్దఎత్తున ఆందోళన చేపడుతామని హెచ్చరించారు. కర్నూలు జిల్లా రైతులకు సాగునీటి అవసరాలు తీర్చేందుకు కృషి చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు.

బ్యాంక్ ఆఫ్ ఇండియాకు రూ.2,690 కోట్ల నిధులు

న్యూఢిల్లీ : ప్రభుత్వ రంగంలోని బ్యాంక్ ఆఫ్ ఇండియా (బిఒఐ) 10 ఏళ్ల ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ బాండ్లను జారీ చేయడం ద్వారా రూ.2,690 కోట్ల నిధులు సమీకరించింది. ఏడాదికి 7.50 శాతం వడ్డీ రేటుతో ఎన్ఎస్ఇ ఎలక్ట్రానిక్ బిడ్డింగ్ వేదిక ద్వారా ఈ నిధులు అందుకుంది. గ్రీన్ షో అప్షన్ కింద బేస్ ఇష్యూ రూ.1500 కోట్లు కాగా.. మొత్తంగా రూ.8,845 కోట్ల విలువ చేసే 94 బిడ్స్ వచ్చాయని ఆ బ్యాంక్ తెలిపింది. ఇందులో 7.50 శాతం వడ్డీతో రూ.2,690 కోట్లకు మాత్రమే ఆమోదం తెలిపినట్లు బిఒఐ తెలిపింది.

ੴ ਸ੍ਰੀ ਵਾਹਿਗੁਰੂ ਜੀ ਕੀ ਫ਼ਤਹਿ
पंजाब एण्ड सिंध बैंक (भारत सरकार का उपक्रम) పంజాబ్ & సింధ్ బ్యాంక్ (భారత ప్రభుత్వరంగ సంస్థ)
H.O.: లా & రికవరీ డిపార్ట్‌మెంట్, ప్లేట్ బి, బ్లాక్ 3, NBCC కాంప్లెక్స్, ఈస్ట్ కిడ్‌వాయ్ నగర్, న్యూ ఢిల్లీ-110023. E-mail: ho.lr@psb.co.in

అడ్వకేట్స్/న్యాయ సంస్థల ఎంపానెల్‌మెంట్ కొరకు నోటీసు

పంజాబ్ & సింధ్ బ్యాంక్, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ మరియు ఒడిశా ప్రాంతంలో అడ్వకేట్స్/న్యాయ సంస్థల ఎంప్యానెల్‌మెంట్ కోసం దరఖాస్తును ఆహ్వానిస్తుంది. అన్ని వివరాలు మరియు అనుబంధాల కోసం, దయచేసి PSB అధికారిక వెబ్‌సైట్ https://punjabandsindbank.co.in/ లోని Miscellaneous Section కింద "ఎంపానెల్‌మెంట్ ఆఫ్ అడ్వకేట్స్/లా ఫర్మ్‌లు"ని సందర్శించండి. అడ్వకేట్స్/న్యాయ సంస్థలు తమ దరఖాస్తులను అనుబంధం-IIలో పేర్కొన్న విధంగా సంబంధిత ఎన్‌క్లోజర్‌లు, డాక్యుమెంట్స్ మొదలైన వాటితో పాటు అనుబంధం B, C & Dలో నిర్ణీత ఫార్మాట్‌లో 21.02.2025 నాటికి లేటెస్ట్‌ది జోనల్ ఆఫీస్, విజయవాడ, పంజాబ్ & సింధ్ బ్యాంక్, హెచ్.నెం. 54-14-4సి/1, నాలుగవ అంతస్తు, ఆర్.కె.గల్లేరియా, సర్వీస్ రోడ్డు, శ్రీనివాసనగర్, బ్యాంక్ కాలనీ, స్వీట్ మ్యాజిక్ ప్రక్కన, విజయవాడ, ఎపి-520008 నందు సమర్పించగలరు.
ఎంప్యానెల్‌మెంట్ యొక్క ఏదైనా నిబంధనలు మరియు షరతులను మార్చడానికి/సవరించడానికి మరియు ఏ దశలోనూ నోటీసు లేకుండా ప్రకటనను ఉపసంహరించుకునే హక్కు బ్యాంక్‌కు ఉంది.
ప్రదేశము: న్యూ ఢిల్లీ, తేది: 15.02.2025 జనరల్ మేనేజర్ (లా & రికవరీ డిపార్ట్‌మెంట్)

బిఎస్ఎన్ఎల్‌కు గొప్ప మలుపు

- 17 ఏళ్ల తర్వాత తొలిసారి లాభాలు
- డిసెంబర్‌లో రూ.262 కోట్ల ఆర్జన



న్యూఢిల్లీ : ఇటీవల లక్షలాది వినియోగదారులను ఆకర్షిస్తూ.. ప్రయివేటు టెల్కోలకు ముచ్చెమటలు పట్టిస్తోన్న ప్రభుత్వ టెల్కో బిఎస్ఎన్ఎల్.. తాజాగా లాభాల్లోకి వచ్చి గొప్ప మలుపురాయిని సాధించింది. 17 ఏళ్ల తర్వాత తొలిసారి ఈ సంస్థ లాభాలు ప్రకటించడం విశేషం. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం అక్టోబర్ నుంచి డిసెంబర్‌తో ముగిసిన త్రైమాసికంలో రూ.262 కోట్ల నికర లాభాలు సాధించడం.. సంస్థకు గొప్ప మలుపురాయి అని కేంద్ర కమ్యూనికేషన్స్ శాఖ మంత్రి జ్యోతిరాదిత్య సింధియా పేర్కొన్నారు. బిఎస్ఎన్ఎల్ వ్యాపారాన్ని మరింత విస్తరించడంతోపాటు ఖాతాదారులను పెంచుకోవడం ద్వారా ఇది సాధ్యపడిందని మంత్రి పేర్కొన్నారు. గతేడాది జూన్ త్రైమాసికంలో 8.4 కోట్లుగా ఉన్న వినియోగదారులు.. డిసెంబర్ ముగింపు నాటికి 9 కోట్లకు చేరిందని తెలిపారు. గడిచిన త్రైమాసికంలో బిఎస్ఎన్ఎల్ మొబైల్ సేవల ఆదాయంలో 15 శాతం వృద్ధి చోటు చేసుకోగా.. ఫైబర్ సేవల వ్యాపారం 18 శాతం పెరిగింది. అదే సమయంలో ఆర్థిక చెల్లింపులు, నిర్వహణ ఖర్చులు రూ.1,800 కోట్లకు తగ్గించుకోగలిగింది. ఈ పరిణామాలు సంస్థ నికర లాభాలకు మద్దతును అందించాయి.

4జి సర్వీసులను విస్తరించడానికి దేశవ్యాప్తంగా లక్ష టవర్లను ఏర్పాటు చేయాలని లక్ష్యంగా పెట్టుకోగా.. ఇప్పటి వరకు 75 వేల టవర్లను ఇన్‌స్టాల్ చేశామని మంత్రి తెలిపారు. వీటిలో 60 వేల టవర్లు అందుబాటులోకి వచ్చాయన్నారు. 2025 జూన్ నాటికి లక్ష టవర్లు అందుబాటులోకి వచ్చే అవకాశముందన్నారు. బిఎస్ఎన్ఎల్ చివరిసారి 2007లో లాభాలు నమోదు చేసింది. ఆ తర్వాత ప్రయివేటు టెల్కోలకు కేంద్రం ద్వారాలు తెరవడంతో అవి తమ లాబీయింగ్‌తో బిఎస్ఎన్ఎల్‌ను తీవ్ర ఆర్థిక సంక్షోభంలోకి నెట్టాయి. రిలయన్స్ జియో మార్కెట్లోకి వచ్చిన తర్వాత బిఎస్ఎన్ఎల్ పరిస్థితి మరింత క్లిష్టతరంగా మారింది. ఆర్థిక సంవత్సరం 2023-24లో రూ.1,800 కోట్ల నష్టాలను చవి చూసింది.గతేడాది సార్వత్రిక ఎన్నికలు ముగిసిన వెంటనే జులైలో ప్రయివేటు టెల్కోలు రిలయన్స్ జియో, భారతీ ఎయిర్‌టెల్, వొడాఫోన్ ఐడియాలు అడ్డగోలుగా 27 శాతం వరకు టారిఫ్‌లను పెంచాయి. దీంతో వినియోగదారులపై తీవ్ర భారం పడింది. ఈ క్రమంలో చౌక ధరల్లో సేవలందిస్తోన్న బిఎస్ఎన్ఎల్‌కు లక్షలాది మంది వినియోగదారులు మారిపోయారు. అక్టోబర్ నెలలో బిఎస్ఎన్ఎల్ కొత్తగా 5 లక్షల మంది ఖాతాదారులను పొందింది. ఇంతక్రితం సెప్టెంబర్‌లో కూడా 8.5 లక్షల ఖాతాదారులను జోడించుకుంది. ఆగస్టులో ఏకంగా 25.3 లక్షల మంది, అంతక్రితం నెల జులైలోనూ 29.3 లక్షల మంది కొత్తగా వచ్చి చేరారు. నాలుగు మాసాల్లో బిఎస్ఎన్ఎల్ 68 లక్షల పైగా ఖాతాదారులను సంపాదించుకుంది. టెలికం దిగ్గజం రిలయన్స్ జియో అక్టోబర్‌తో ముగిసిన నాలుగు మాసాల్లో మొత్తంగా 1.65 కోట్ల ఖాతాదారులను పోగొట్టుకుంది. ఇదే సమయంలో ఇతర టెల్కోలు భారీగా వినియోగదారులను కోల్పోయాయి.

బంగారం, డబ్బు కోసమే వృద్ధురాలి హత్య

- నిందితుడు అరెస్టు

ప్రజాశక్తి - అనంతపురం క్రైం



నిందితుని నుంచి స్వాధీనం చేసుకున్న బంగారు నగలను చూపుతున్న పోలీసులు

బంగారు నగలు, డబ్బుల కోసమే వృద్ధురాలిని హత్య చేశాడు. నిందితుడిని శనివారం పోలీసులు అరెస్టు చేసి అతని నుంచి రెండు బంగారు చైన్లు, రూ.34,500 నగదు స్వాధీనం చేసుకున్నారు. నిందితుడి వివరాలను విలేకరులకు ఎస్‌పి జగదీష్ వెల్లడించారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం..అనంతపురం నగరం టీచర్స్ కాలనీకి చెందిన వృద్ధురాలు సావిత్రమ్మ గత నెల ఆరున తన ఇంట్లో దారుణహత్యకు గురయ్యారు. ఘటనను సీరియస్‌గా తీసుకున్న అనంతపురం పోలీసులు నిందితుల కోసం గాలింపు చేపట్టారు. ఇందులో భాగంగా ఘటనా స్థలంలో లభించిన ఆనవాళ్లు, సాంకేతికత పరిజ్ఞానంతో నిందితున్ని గర్తించారు. అనంతపురం నగరం పాతూరు నీరుగంటి వీధికి చెందిన షేక్ ఆన్సర్ అలియాస్ చీమిడోడుగా నిర్ధారించుకున్నారు. వెల్డింగ్ పనులు చేసుకుంటూ జీవిస్తున్న అతను చెడు వ్యసనాలకు బానిసయ్యాడు. వ్యసనాల కోసం చేసిన అప్పులను తీర్చేందుకు ఒంటరిగా నివసిస్తున్న వృద్ధులను హత్య చేసి వారి వద్ద ఉన్న బంగారు నగలు, డబ్బు ఎత్తుకెళ్లాలని పథకం పన్నాడు. ఇందులో భాగంగా సావిత్రమ్మ ఇంటికి వెళ్లాడు. బాడుగకు ఇళ్లు కావాలని అడుగుతూనే తాగేందుకు నీళ్లు ఇవ్వాలంటూ కోరాడు. నీళ్లు తెచ్చేందుకు లోపలికి వెళ్తుండగా తనతోపాటు వెళ్లి స్టిక్కర్ బ్లేడ్‌తో ఆమె గొంతుకోసి హత్య చేశాడు. ఆమె మెడలో ఉన్న 41 గ్రామాలున్న బంగారు చైను, పగడాల బంగారు చైన్, సెల్‌ఫోను తీసుకుని పరారయ్యాడు. శనివారం ఉదయం అనంతపురం చెరువుకట్ట వద్ద నిందితుడిని పోలీసులు అరెస్టు చేశారు.

రూ.21వేల కోట్ల ఎఫ్‌ఐఐలు వెనక్కి

న్యూఢిల్లీ : ప్రస్తుత ఏడాది ఫిబ్రవరిలో ఇప్పటి వరకు విదేశీ సంస్థాగత మదుపర్లు (ఎఫ్ఐఐ)లు రూ.21,272 కోట్ల ఈక్విటీలను తరలించుకుపోయారు. ట్రంప్ టారీఫ్ భయాలకు తోడు అమెరికా మార్కెట్లు ఆకర్షణీయంగా ఉండటంతో ఎఫ్ఐఐలు వెనక్కి వెళ్లిపోతున్నాయి. దేశీయంగా పెట్టుబడులు పెడుతున్న ఎఫ్ఐఐల్లో సుమారు 35 శాతం అమెరికాకు చెందిన వారివే. జనవరిలో ఏకంగా రూ.78,000 కోట్ల పెట్టుబడులను ఉపసంహరించుకున్నారు. గడిచిన నెలలో 23 రోజులు ట్రేడింగ్ జరిగితే 22 రోజులు ఎఫ్ఐఐలు నికర అమ్మకాలు చోటు చేసుకోవడం గమనార్హం.



నిందితుడి అరెస్టు చూపుతున్న ఎస్‌పి విద్యాసాగర్ నాయుడు

యువతిపై దాడి చేసిన ఉన్మాది అరెస్టు

ప్రజాశక్తి-మదనపల్లె అర్బన్ (అన్నమయ్య జిల్లా)

యువతిపై కత్తి, యాసిడ్ దాడికి తెగబడిన ఉన్మాదిని గంటల వ్యవధిలో పోలీసులు పట్టుకుని అరెస్టు చేశారు. నిందితుడికి కచ్చితంగా శిక్ష పడుతుందని ఎస్‌పి విద్యాసాగర్‌నాయుడు స్పష్టం చేశారు. అన్నమయ్య జిల్లా మదనపల్లె డిఎస్‌పి కార్యాలయంలో నిందితుడు గణేష్‌ను మీడియా ఎదుట శనివారం హాజరుపరిచారు. ఈ సందర్భంగా ఎస్‌పి విద్యాసాగర్ నాయుడు మాట్లాడుతూ.. యువతిపై యాసిడ్ దాడి, ఆపై కత్తితో హత్యాయత్నానికి పాల్పడిన నిందితుడిని పట్టుకోవడంలో పోలీసులు చాకచక్యంగా వ్యవహరించారని తెలిపారు. మదనపల్లె పట్టణంలోని వైఎస్ఆర్ కాలనీలో నివాసముంటున్న శంకారపు గణేష్, గుర్రంకొండ మండలం నడిమికండ్రిగ పంచాయతీ పరిధిలోని ప్యారంపల్లికి చెందిన యువతి మదనపల్లిలోని ఓ ప్రయివేటు కళాశాలలో చదువుకున్నారని తెలిపారు. అప్పటి నుంచి ప్రేమ పేరుతో యువతిని గణేష్ వేధించేవాడని, ఆమె నిరాకరించడంతో కక్ష పెంచుకున్నట్లు తెలిసిందన్నారు. ఈ క్రమంలో ఇంట్లో యువతి ఒంటరిగా ఉన్న సమయంలో యాసిడ్ నోట్లో పోసే ప్రయత్నం చేయడంతో ఆమె ప్రతిఘటించగా ముఖంపై చల్లాడన్నారు. తరువాత కత్తితో ఆమె మెడ, గొంతు, చేతులపై దాడి చేశారని తెలిపారు. బాధితురాలి ఫిర్యాదు తీసుకున్న పోలీసులు నిందితుడి కోసం గాలింపు చేపట్టారన్నారు. శుక్రవారం ఉదయం 6 గంటలకు సంఘటన జరగ్గా.. బెంగుళూరుకు పారిపోయేందుకు సిద్ధంగా ఉన్న నిందితుడిని మధ్యాహ్నం 3 గంటల సమయంలో చాకచక్యంగా పట్టుకున్నామని తెలిపారు.

దొంగ నోట్ల ముఠా గుట్టురట్టు

- ఐదుగురు నిందితులు అరెస్ట్
- రూ.1.06 కోట్ల నకిలీ కరెన్సీ స్వాధీనం

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం

దొంగ నోట్లను చలామణి చేస్తున్న ముఠాను తూర్పుగోదావరి జిల్లా పోలీసులు పట్టుకున్నారు. నిందితుల నుంచి రూ.1,06,58,000 నకిలీ కరెన్సీని స్వాధీనం చేసుకున్నారు. ఈ కేసులో ఐదుగురిని అరెస్టు చేశారు. ఈ వివరాలను ఎస్‌పి డి.నరసింహకిశోర్ శనివారం మీడియాకు వెల్లడించారు. ఆయన తెలిపిన వివరాల మేరకు.. తూర్పుగోదావరి జిల్లా బిక్కవోలుకు చెందిన పల్లి రాంబాబు వద్దకు ఈ నెల 1న డాక్టర్ బిఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా కె.గంగవరం మండలం బాలాంతరం గ్రామానికి చెందిన చిట్టూరి హరిబాబు తన వ్యాన్‌ను మరమ్మతు కోసం తీసుకొచ్చారు. దీంతో రాంబాబు మెకానిక్ అయిన తన స్నేహితుడు ఆకుల పవన్‌తో కలిసి వ్యాన్‌ను గ్యారేజీకి తీసుకెళ్లారు. రిపేరుకు రూ.10వేలు అవుతుందని చెప్పడంతో హరిబాబు అడ్వాన్సుగా నాలుగు నకిలీ రూ. 500 నోట్లను ఇచ్చారు.



దొంగనోట్ల ముఠా వివరాలను మీడియాకు వెల్లడిస్తున్న ఎస్‌పి నరసింహకిశోర్

వాహన సామగ్రి కొనుగోలు చేస్తుండగా అవి దొంగనోట్లుగా రాంబాబు గుర్తించారు. వెంటనే బిక్కవోలు పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. దీంతో పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ నెల 7న కోనసీమ జిల్లాకు చెందిన చిట్టూరి హరిబాబు, కాకినాడ జిల్లా కాజులూరు మండలం కుయ్యేరుకు చెందిన శీలం కేదారేశ్వర పరిపూర్ణ శ్రీనివాస్, ఇదే మండలం దుగ్గుదూరుకు చెందిన చీకట్ల ఏడుకొండలు, తొండంగి మండలం బెండపూడికి చెందిన దోనేపూడి మధులను అరెస్టు చేశారు. వారి నుంచి రూ.3.78 లక్షల విలువ చేసే 756 నకిలీ రూ.500 నోట్లను స్వాధీనం చేసుకున్నారు. వారిచ్చిన సమాచారం మేరకు ఈ నెల 14న గుంటూరులో క్రరి మణికుమార్‌ను పోలీసులు పట్టుకున్నారు. అతని నుంచి 39,700 నకిలీ రూ.500, 200, 100 రూపాయల నోట్లను, కంప్యూటర్, స్కానర్లు, పెన్‌డ్రైవ్‌లను స్వాధీనం చేసుకున్నారు. మొత్తంగా ఐదుగురు నిందితుల నుంచి రూ.1.06,58,000 దొంగ నోట్లు, రూ.9,650 అసలు కరెన్సీ నోట్లను స్వాధీనం చేసుకున్నారు.

స్టింగ్ మెటావర్స్‌కు రూ.10.21 కోట్ల లాభాలు


హైదరాబాద్ : ప్రస్తుత ఆర్థిక సంవత్సరం అక్టోబర్ నుంచి డిసెంబర్‌తో ముగిసిన మూడో త్రైమాసికం (క్యూ3)లో గేమింగ్ కంపెనీ స్టింగ్ మెటావర్స్ రూ.10.21 కోట్ల నికర లాభాలు సాధించినట్లు తెలిపింది. ఇదే సమయంలో రూ.115.69 కోట్ల రెవెన్యూ ఆర్జించింది. 2024 డిసెంబర్ ముగింపు నాటికి 30 లక్షల వినియోగదారుల మైలురాయికి చేరుకున్నట్లు వెల్లడించింది. రెండు నెలల్లోనే కొత్తగా 5 లక్షల ఖాతాదారులను సంపాదించుకున్నట్లు పేర్కొంది. నెలకు ఒక్క బిలియన్ డాలర్ల లావాదేవీలకు చేరుకోవాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలిపింది.

ఎఐ ఫీచర్లతో బెస్పోక్ రిఫ్రిజిరేటర్ సిరీస్

- సామ్‌సంగ్ వెల్లడి

గూర్‌గావ్ : ఎఐ ఫీచర్లతో కూడిన బెస్పోక్ ఎఐ రిఫ్రిజిరేటర్ సిరీస్‌ను విడుదల చేసినట్లు సామ్‌సంగ్ ఇండియా తెలిపింది. వీటిల్లో అత్యాధునిక ఎఐ టెక్నాలజీని ఆకర్షణీయమైన డిజైన్‌లతో మిళితం చేసి అందుబాటులోకి తెచ్చినట్లు పేర్కొంది. ఎఐ ఎనర్జీ మోడ్, ట్విన్ కూలింగ్ ప్లస్, స్మార్ట్ ఫార్వర్డ్, వైఫై ఆధారిత స్మార్ట్‌థింగ్స్ ఇంటిగ్రేషన్ వంటి ఫీచర్లు ఉన్నాయని పేర్కొంది. 10 శాతం ఇంధన పొదుపు కలిగిన ఇవి 300లీటర్ -350లీటర్ సామర్థ్య శ్రేణిలో లభిస్తాయని పేర్కొంది. వీటికి 20 ఏళ్ల వారంటీని అందిస్తున్నట్లు ఆ కంపెనీ తెలిపింది.


వెలువడినవి



24వ మహాసభ రాజకీయ తీర్మానం ముసాయిదా
2025 జనవరి 17-19 తేదీల్లో కొల్‌కతాలో జరిగిన కేంద్ర కమిటీ ఆమోదించినది
రూ. 20/-

21 ఫిబ్రవరి 2025 రెడ్ బుక్స్ డే సందర్భంగా అధ్యయనానికి

రాజ్యం, విప్లవం
వి.ఐ.లెనిన్
రూ. 125/-



ప్రతులకు
ప్రజాశక్తి బుక్‌హౌస్
డోరు నెం.27-1-54, కారల్‌మార్క్స్‌రోడ్, విజయవాడ - 2
ఫోన్ : 9490099061, 9490099057

బ్రాంచీలు
విశాఖపట్నం, విజయవాడ, గుంటూరు, ఒంగోలు, నెల్లూరు

Central Institute of Petrochemicals Engineering & Technology
(Dept. of Chemicals & Petrochemicals, Ministry of Chemicals & Fertilizers, Govt. of India)
AICTE Approved | Excellent Placement Record
Survey No.377, Surampally Cross Roads, Gannavaram (M), Vijayawada-521212 - Andhra Pradesh. Email ID: vijayawada@cipet.gov.in

CIPET - Admission in Diploma Level Programmes for the academic year 2025-26
CIPET ADMISSION TEST-2025 | Apply Online: www.cipet.gov.in

Sl. No.	Name of Course	Course Duration	Entry Qualification
1	Diploma in Plastics Mould Technology (DPMT)	3 years	10th Std.
2	Diploma in Plastics Technology (DPT)	3 years	10th Std.
3	Post Graduate Diploma in Plastics Processing & Testing (PGD-PPT)	2 years	3 year Degree in Science

* Candidates appearing for the entry qualification examination are also eligible to apply for all the above courses.

No Age Bar | Separate Hostel Accommodation for Boys & Girls

CIPET ADMISSION TEST (CAT):

Date of opening for CAT Online application submission	:	07.02.2025
Date of closure for CAT application submission	:	29.05.2025
Date of CAT all over India	:	08.06.2025
Commencement of courses	:	14.07.2025

CIPET Centres: Agartala, Ahmedabad, Amritsar, Aurangabad, Baddi, Baleswar, Bhopal, Bhubaneswar, Chandrapur, Chennai, Dehradun, Guwahati, Gwalior, Hyderabad, Hajipur, Haldia, Imphal, Jaipur, Kochi, Lucknow, Madurai, Murthal, Mysore, Raipur, Ranchi, Vijayawada, Varanasi and Bhagalpur.
For More Details Please Contact: 94405 31978, 72290 04049, 9398050255
Director & Head: 99593 33414 www.cipet.gov.in Sd/Director & Head

సంపాదకీయం

భావజాలంపై దాడి

మానవ జీవితాన్ని ప్రభావితం చేసిన పుస్తకాలు, తమ పుస్తకాల ద్వారా ప్రపంచానికి అద్వితీయమైన జ్ఞాన సంపదను అందించిన రచయితలు ఏ దేశానికైనా గొప్ప సంపద. మంచి పుస్తకాలు కొత్త ఆలోచనలను రేకెత్తిస్తాయి, ఆలోచనా పరిధిని విస్తృతం చేస్తాయి. 'తినే పదార్థాల ప్రభావం మనిషిమీద వున్నట్టే... చదివే పుస్తకాల ప్రభావమూ మనిషిమీద వుండి తీరుతుంది' అంటారు కొడవటిగంటి. పుస్తక పఠనం వల్ల బుద్ధికుశలత, ఏకాగ్రత పెరుగుతుంది. ఎవ్వరైనా వ్యక్తిగత, వృత్తిగత, సామాజిక జీవితంలో రాణించాలంటే పుస్తకాలు చదవాల్సిందే. ప్రపంచవ్యాప్తంగా వున్న ఎంతోమంది మేధావులు, పెద్దపెద్ద వ్యాపారవేత్తలు, శాస్త్రవేత్తలకు పుస్తకాలు చదవందే రోజు గడవదు. 'జీవితంలో విజయాలు సాధించేందుకు విజయగాథలు చదవాలి' అంటారు అమెరికా రచయిత జిమ్‌రోమ్. అభివృద్ధికి పుస్తకం తల్లిలాంటిది. కొంతమంది మత విద్వేషాలతో ఆ విజ్ఞానాన్ని సమాధి చేయాలని చూస్తున్నారు. ప్రజలు ఏం తినాలో, ఏం కట్టుకోవాలో, ఏ సాహిత్యం చదవాలో నిర్ణయించే మతోన్మాదం సమాజానికి ప్రమాదం. ఇది రాజ్యాంగ స్ఫూర్తికి వ్యతిరేకం. కుల మతాలు ఏవైనా, ప్రాంతం, దేశం ఏదైనా విజ్ఞానాన్ని పంచేది పుస్తకమే. మత విద్వేషాలను రెచ్చగొట్టేందుకు పుస్తకాలపై దాడి చేయడం శోచనీయం.

భావస్వేచ్ఛ, భావ సంఘర్షణలో భిన్న దృక్పథాలు, భిన్న వైఖరులు ఎప్పుడూ వుంటాయి. పురాణేతిహాసాల మీద కూడా అనేక భిన్నాభిప్రాయాలు వున్నాయి. రామాయణ కల్పవృక్షం మీద విమర్శ చేస్తూ..'రామాయణ విషవృక్షం' రాశారు రంగనాయకమ్మ. 1925లో చలం రాసిన 'మైదానం' నవల అతి పెద్ద సంచలనం. చలం భావాలను వ్యతిరేకిస్తూ...1933లో విశ్వనాథ సత్యనారాయణ 'చెలియలికట్ట', 1960లో గోపీచంద్ 'గడియపడని తలుపులు, మెరుపుల మరకలు' వంటి పుస్తకాలు రాశారు. కట్టమంచి రామలింగారెడ్డి మన ప్రబంధాలను, ప్రబంధ కవులను 'కవిత్వ తత్వ విచారము' అనే విమర్శనా గ్రంథంలో ఉతికి ఆరేశారు. అయితే, ఈ గ్రంథాన్ని ఖండిస్తూ కూడా మరో పుస్తకం వచ్చింది. వందేళ్ల క్రితం నాటి 'మాలపల్లి' నవలను అప్పటి మదరాసు ప్రభుత్వం రెండుసార్లు నిషేధించినా... దాన్నెవరూ నిలువరించలేకపోయారు. రాచరిక వ్యతిరేక కవిత్వం రాసిన వేమన, వీరబ్రహ్మం, అన్నమయ్య వంటివారిని కూడా జైళ్లలో వేయలేదు. ఈ ఆధునిక కాలంలోనే ఆ దుస్థితి దాపురించింది. ఇప్పుడు నిషేధాలు ఆ రూపంలో లేకపోయినా...ఆర్‌ఎస్‌ఎస్, బిజెపి వ్యతిరేక భావజాలంపైనా, సాహిత్యంపైనా, కవులు, రచయితలు, జర్నలిస్టులపైనా దాడులు, నిర్బంధాలు యథేచ్ఛగా సాగుతున్నాయి. ఇది స్వేచ్ఛ, సృజనాత్మకతకు, ప్రజాస్వామ్యానికి గొడ్డలిపెట్టు.

గతంలో 'అర్ధనారి' పుస్తక రచయిత పెరుమాళ్ మురుగన్‌పై దాడి తెలిసిందే. హైదరాబాద్ బుక్ ఫెస్టివల్‌లో వీక్షణం ఎడిటర్‌పై కొందరు దాడికి తెగబడ్డారు. తిరుపతి బుక్ ఎగ్జిబిషన్‌లో యార్లగడ్డ లక్ష్మీ ప్రసాద్ రాసిన 'ద్రౌపది' పుస్తకం అమ్మొద్దని, త్రిపురనేని రామస్వామి సాహిత్యాన్ని తూలనాడుతూ దాడికి దిగారు. ఇటీవల నెల్లూరులో జరిగిన పుస్తక ప్రదర్శనలో ఎంవీఎస్ శర్మ రాసిన 'సనాతన ధర్మం అంటే ఏమిటి?' పుస్తకావిష్కరణను అడ్డుకునేందుకు యత్నించారు. పుస్తకాలను చించినంత మాత్రాన వాటిలోని భావాలను చంపలేరు. భావప్రకటనా స్వేచ్ఛను అరికట్టలేరు. ఇది రాజ్యానికి, వ్యక్తికి మధ్య జరిగే పోరాటం. 'ఏ మతోన్మాదమైనా మొదట తన వాళ్ల కళ్లను పీకి అంధులను చేస్తుంది. తర్వాత మెదడు పీకి అవివేకులను చేస్తుంది. ఆ తర్వాత గుండెను పీకి క్రూరులుగా మార్చుతుంది. తర్వాత నరబలిని కోరుతుంది. ఇప్పుడిది మితిమీరిపోయింది. అతి త్వరగా మన పిల్లల కళ్లు, గుండె, మెదడులను ఈ మతోన్మాదపు నోటికి చిక్కకుండా కాపాడాల్సి వుంది' అంటారు దేవనూరు మహాదేవ. సాహిత్యం జీవితాన్ని, విమర్శ సాహిత్యాన్ని ఉన్నతీకరిస్తుంది. అలాంటి ఉన్నతమైన సాహిత్యానికి మకిలి అంటించడం, మతోన్మాద రంగుటద్దాల నుంచి చూడటం పరిపాటిగా మారింది. సాహిత్యం, సంస్కృతి, లౌకిక భావజాలంపై జరిగే దాడులు దేశభవితకు నష్టం కలిగిస్తుంది.

మహనీయుల మాట



పురుషుల శాసనాపరమైన ప్రత్యేక హక్కులు... మహిళలను దిగలాగుతున్నంత కాలం... సమానత అనేది ఉండదు.

- వి.ఐ.లెనిన్

బిజెపి పాచికగా రాష్ట్రపతి పాలన

ప్రస్తుతం



తెలకపల్లి రవి

ఢిల్లీ ఎన్నికలలో విజయం సాధించిన బిజెపి కొత్త ముఖ్యమంత్రి ఎవరనేది ఇంకా నిర్ణయించవలసి వుండగా మణిపూర్ మంటల మధ్య ముఖ్యమంత్రి బీరేన్ సింగ్ రాజీనామా చేసి నిష్క్రమించాల్సి వచ్చింది. ఇంకా చెప్పాలంటే ఆయన అనివార్యంగా తొలగించబడ్డారు. 2023మే నెలలో మణిపూర్‌లో జాతి కలహాలు మొదలై దేశమంతా దుమారం రేగినా చలించని కేంద్ర మోడీ సర్కారు అక్కడ హుటాహుటిన రాష్ట్రపతి పాలన విధించింది. ఇప్పటికైనా ఏదో ఒకటి చేశారని అనుకుందామా అంటే ఇది తాత్కాలికమేననీ, సరైన పరిస్థితులు నెలకొనగానే ఎత్తివేస్తామనీ చెబుతున్నారు. మణిపూర్ మంటలు మలుపులలో రెండు విషయాలు స్పష్టమవుతున్నాయి. మొదటిది ఎన్ని ఎన్నికలు ఎన్ని రకాలుగా గెలిచినా దేశంలోని చాలా రాష్ట్రాలలో బిజెపి తీవ్ర సవాళ్లను ఎదుర్కొంటూ దేశంలో చాలా సంక్షోభాలకు కారణమవుతున్నది. రెండవది తన స్వల్ప రాజకీయ మనుగడ కోసం దీర్ఘకాలిక ప్రయోజనాలను బలిచేయడానికి, విద్వేష రాజకీయాలు కొనసాగించడానికి ఆఖరుకు రాజ్యాంగ సూత్రాలను కూడా మంటగలపడానికి వెనుకాడదు.

సాంకేతిక చిట్కాలతో రాజ్యాంగానికి ఇష్టానుసారం వ్యాఖ్యానాలు చెబుతూ స్వార్థపూరత పోకడలకు దిగజారడానికి మణిపూర్ కన్నా మరో ఉదాహరణ అవసరం వుండదు. ఎప్పుడూ లేని విధంగా ఈశాన్య భారతం తన గుప్పిట్లోకి వచ్చిందని గొప్పలు చెప్పుకునే బిజెపి నాయకత్వం మణిపూర్ సంక్షోభం వల్ల ఆ ప్రాంతంపై వినాశకర ప్రభావాన్ని బేఖాతరు చేసి అవకాశవాద రాజకీయాలు నడిపింది. అటు గిరిజన తెగలకు వ్యతిరేకంగానూ, మరోవైపున మతాల వారీగానూ తాను సాగిస్తున్న రాజకీయ హోమానికి దాన్ని బలిపీఠంగా మార్చింది. హైకోర్టు చేసిన అనర్థదాయక వ్యాఖ్యలే ఆధారంగా బీరేన్ సింగ్ సర్కారు దురుద్దేశపూర్వకంగా అంత:కలహాల అగ్నికీలలకు ఆజ్యం పోసింది. గిరిజనులకు ఉద్దేశించిన రిజర్వేషన్ మైదానాలలో ప్రధానంగా స్థిరపడిన మెయితీలకు ఎందుకు ఇవ్వకూడదని హైకోర్టు అసందర్భ వ్యాఖ్యానం చేయడం ఒకటైతే అందుకు తమకు అభ్యంతరం లేదని ఆయన ప్రభుత్వం చెప్పడంలో దురుద్దేశం ఇదే. కుకీ, జో, మెయితీ తెగల మధ్య మొదలైన ఈ వివాదంలో ఆయన బాహాటంగా రెండో పక్షం వహించారు. కుకీలలో క్రైస్తవ మత ప్రభావం ఎక్కువగా వుండటం, ఈ తెగల తగాదా చాటున మత రాజకీయాలు కూడా దాగి వుండటం పరిస్థితిని జటిలం చేసింది. చాప కింద నీరులా కొన్ని తీవ్రవాద శక్తుల ప్రభావం వుందనే సాకు చూపి ఈ సమస్యను కేవలం సాయుధ బలగాలతో పరిష్కరిస్తానన్నట్టు కేంద్ర హోం శాఖ వ్యవహరించింది.

> **కేవలం కుకీలను మాత్రమే నిరాయుధులను చేయాలని చూసిన బీరేన్ గత ప్రయత్నాలు బెడిసికొట్టాయి. ఇప్పుడు నేరుగా కేంద్రమే వ్యవహారాలు చేతిలోకి తీసుకున్నది గనక ప్రశాంతతను నెలకొల్పే ప్రక్రియ వేగం పుంజుకోవాలి. మెయితీ, కుకీ, జో వర్గాలతో సహా అందరినీ భాగస్వాములను చేయాలి. అదే విధంగా రాజకీయ పక్షాలను విశ్వాసంలోకి తీసుకోవాలి. శాంతి సామరస్యాల పునరుద్ధరణకు అవసరమైన చర్యలన్నీ తీసుకోవడంతో పాటు పౌర హక్కులను హరించే నిర్ణయాలను, నిర్దేశాలను వెనక్కి తీసుకోవాలి. మామూలుగా అయితే ఇలాంటి తరుణంలో నేరుగా ఎన్నికలకు వెళ్లి ప్రజల తీర్పు కోరడమే సరైన పరిష్కారంగా వుండేది. ఆ వాతావరణం లేదని రాష్ట్రపతి పాలన పెట్టారు గనక నిర్ణీత వ్యవధిలోగా ఎన్నికల నిర్వహణ దిశలో అడుగులు వేయాలి.**



అల్లకల్లోలం...

2023 మే నుంచి తీవ్రతరమైన మణిపూర్ జాతి ఘర్షణల్లో 250 మందికి పైగా మరణించగా హింసా కాండలో వందల మంది గాయపడ్డారు. 60,000 మంది ప్రజలు నివాసాలు కోల్పోయి శరణార్థులుగా మారారు. కుకీ ప్రాబల్యంగల కొండ ప్రాంతాలకూ, మైతేయీలు ప్రధానంగా ఉన్న లోయ ప్రాంతానికి మధ్య ఒక రక్షిత ప్రాంతాన్ని ఏర్పాటు చేయడానికే 60 వేల మంది కేంద్ర పోలీసు బలగాలను నియోగించవలసిన పరిస్థితి దాపురించింది. వాస్తవం ఏమంటే ఒకరికి సంబంధించిన ప్రాంతంలోకి మరొకరు అడుగు పెట్టే పరిస్థితే లేకుండా పోయింది. హింసా ప్రజ్వలన ఇంఫాల్ తదితర జిల్లాల్లో విద్యార్థుల తీవ్ర స్థాయిలో నిరసనలకు కారణమైంది. పోలీసులతో ఘర్షణలు ఇంఫాల్ తూర్పు పశ్చిమ జిల్లాలలో కర్ఫ్యూ విధించడానికి దారితీశాయి. ఇంటర్నెట్ మొబైల్ డేటా కూడా నిలిపివేయబడ్డాయి. ఇరుపక్షాలతో సంప్రదింపులు, చర్చలు జరిపి రాజకీయ సమస్యను పరిష్కరించడంలో వైఫల్యం ఒకటైతే దాన్ని స్వార్థానికి వాడుకోవాలనే కుట్రలు మంటలు ఎగదోశాయి. కేంద్ర పోలీస్ బలగాలు ప్రత్యేకించి అస్సాం రైఫిల్స్ కీలక స్థానంలోకి వచ్చాయి. మెయితీ రాజకీయ పక్షాలు అస్సాం రైఫిల్స్‌ను ఇతర కేంద్ర బలగాలను ఉపసంహరించాలని కోరుతుంటే కుకీలతో ఒప్పందాలను రద్దు చేయాలనే వాదన మరోవైపు నుంచి వచ్చింది. కుకి తీవ్రవాదులు డ్రోన్లను, రాకెట్లను ప్రయోగించటం వల్ల బయటి శక్తులు చొరబాటు గురించిన ఆందోళన జాతీయ భద్రతపై సందేహాలకు కారణమైంది. ముఖ్యమంత్రి నివాసంపైన కూడా దాడులు, నిరసనలు జరిగాయి.

బీరేన్ సింగ్ పక్షపాత వైఖరి

కుకీ మిలిటెంట్ గ్రూపులతో ఆపరేషన్ల నిలుపుదల ఒప్పందం రద్దు చేయాలని డిమాండ్ మాజీ ముఖ్యమంత్రి బీరేన్ సింగ్ నుంచి కూడా రావడం వల్ల కొండ ప్రాంతాల్లో మరోసారి తిరుగుబాటు కార్యక్రమాలు పెరిగాయి. కొన్ని మెయితీ తీవ్రవాద సంస్థల పట్ల సానుకూల సహాయ పాత్ర వహించారు. ఇటీవలనే బయటికి వచ్చిన ఒక ఆడియో ఫైల్‌ను అల్లర్లపై దర్యాప్తు జరుపుతున్న విచారణ కమిషన్‌కు సమర్పించారు. ముఖ్యమంత్రి తన అధికార నివాసం నుంచి తీవ్రవాద సంస్థలతో మాట్లాడటం, పోలీసు ఆయుధాగారం నుంచి వేలాది ఆయుధాలు కొల్లగొట్టిన వారి పట్ల ఆయన అనుకూలంగా ఉండటం వెల్లడించే ఆడియో టేపులు కూడా న్యాయ విచారణ సంస్థకు అందాయి. ముఖ్యమంత్రి పాక్షిక పాత్ర పూర్తిగా తెలిసి కూడా మోడీ ప్రభుత్వం బిజెపి కేంద్ర నాయకత్వం అతన్నే పదవిలో కొనసాగించారంటే రాజకీయ వ్యూహాలు, అంతర్గత కలహాలే కారణం. బిజెపి, ఆర్‌ఎస్‌ఎస్‌లు మెయితీ తీవ్రవాద జాతి దురభిమానానికి మరింత ఆజ్యం పోయడానికే నిర్ణయించుకున్నాయి గనకే ఈ తీవ్రవాద సంస్థ వ్యవస్థాపకుడైన టెంగోల్ ఎల్ సనజోబాను రాజ్యసభ సభ్యుడిగా చేశారు. ఈ సుదీర్ఘమైన ప్రతిష్టంభనతో అన్ని తరగతులలోనూ తీవ్రవాదులకు మరింత బలం చేకూరింది. ప్రధాని నరేంద్ర మోడీ మాత్రం ఈ కాలమంతటా ఒక్కసారి కూడా మణిపూర్ సందర్శించడానికి నిరాకరిస్తూ తన ఆశీస్సులు ఎటున్నాయో స్పష్టం చేశారు.

అవిశ్వాసం భయంతోనే...

తన దాకా వస్తేగానీ తెలియదన్నట్టే సమాజంలో అంత:కలహాలకు స్పందించని బిజెపి అధిష్టానం స్వంత పార్టీలో అంతర్గత కలహాలు రాగానే కళ్లు తెరిచినట్టు నటిస్తున్నది. హోం శాఖ మాజీ కార్యదర్శి అజయ్ కుమార్ భల్లాను గవర్నర్‌గా నియమించినప్పుడే అమిత్ షా ఆలోచన తెలిపోయింది. 60 మంది సభ్యులు గల శాసనసభలో బిజెపికి 32 స్థానాలున్నాయి. ఏడు స్థానాలున్న నాగా పీపుల్స్ పార్టీ, ఆరుగురున్న జెడియు కూడా మద్దతు తెలిపాయి. కాంగ్రెస్‌కు 5, నాగా పీపుల్స్ ఫ్రంట్‌కు 5, కుకీ అలయన్స్‌కు 2, ముగ్గురు ఇండిపెండెంట్లు ఎన్నికైనారు. అయితే ఈ అలజడి తర్వాత ఎన్‌పిపి మద్దతు వెనక్కు తీసుకుంటున్నట్టు ప్రకటించింది. మరో దశలో జెడియు రాష్ట్ర నాయకత్వం కూడా అదే విధమైన ప్రకటన చేసింది. అయితే నితీష్ కుమార్‌పై ఒత్తిడి తెచ్చి ఆ ప్రకటన ఉపసంహరింపచేశారు. కానీ ఇంతలో ఇంట్లోనే ముసలం పుట్టిందన్న కథనాలు వచ్చాయి. బీరేన్ సింగ్ సర్కారుకు వ్యతిరేకంగా ప్రతిపక్షాలు అవిశ్వాస తీర్మానం నోటీసు ఇచ్చాయి. ఈ దశలో ఆయన శాసనసభ సమావేశం ఏర్పాటు చేశారు గానీ శాసనసభా పక్ష సమావేశానికి సగం మంది హాజరు కాకపోవడంతో మద్దతు లేదని స్పష్టమైంది. రాజీనామా చేయడానికి సింగ్ వెళ్లినప్పుడు కూడా ఆయన వెంట పద్నాలుగు మంది ఎంఎల్‌ఎలు మాత్రమే వున్నారంటే సంకేతం అదే. రాజీనామా అన్నాక కూడా ఆయన బృందాన్ని ఢిల్లీ పిలిపించుకుని కేంద్ర నేతలు మంతనాలు జరిపినా మరో నాయకుడిని ఎంపిక చేసి సర్కారు నడిపించే అవకాశం కనిపించలేదు. దీర్ఘకాలికంగా సంక్షుభితంగా వున్న రాష్ట్ర పరిస్థితి రీత్యా శాసనసభను రద్దు చేయవచ్చని అనేక మంది పొరబడ్డారు. ఏదో విధంగా ఎంత చిన్న రాష్ట్రమైనా తమ గుప్పిట్లో పెట్టుకోవాలనే బిజెపి స్వభావానికే అది విరుద్ధం. శాసనసభను సమావేశపరిస్తే అవిశ్వాస తీర్మానంలో ఓడిపోవడం ఖాయం. దాంతో రాజీనామాను సాకుగా చూపి గవర్నర్ సమావేశాలను రద్దు చేస్తున్నట్టు ప్రకటించారు. ఒకసారి సభ జరుగుతుందన్నాక గవర్నర్ పాత్ర వుండదు. ఆయన మరో ప్రత్యామ్నాయ ప్రభుత్వ ఏర్పాటుకు ప్రయత్నించాలి. లేదా అవిశ్వాస తీర్మానం అయ్యాక రంగ ప్రవేశం చేయాలి. ప్రభుత్వం లేకుండా సమావేశం వద్దనుకుంటే ప్రత్యామ్నాయ ఏర్పాట్లు జరిగేవరకూ కొనసాగమని కోరాలి. అవేవీ చేయకుండా పిలిచిన అసెంబ్లీ సమావేశాలను రద్దు చేయడం రాజకీయ శృంగ భంగాన్ని తప్పించుకోవడానికి మాత్రమే. రెండు సమావేశాల మధ్య ఆరునెలలకు మించి వ్యవధి వుండరాదనే రాజ్యాంగ నిర్దేశం రీత్యా సమావేశాలను వాయిదా వేస్తే కుదరదు. కనుకనే రాష్ట్రపతి పాలనతో గవర్నర్ అడ్డ చక్రం వేశారు. ఈలోగా ఏదోలా రాజకీయ అతుకులతో కథ నడిపించాలంటే సభ్యులపై ఒత్తిడి తేవాలి. వలలు వేయాలి. రాష్ట్రంలో పరిస్థితిని అదుపులోకి తేవడానికి కేంద్రం కష్టపడుతున్నట్టు చెబుతున్నా నిజమైన వ్యూహం మాత్రం ఇదే. ఎవరిని నాయకుడిని చేసినా సభలో, పాలనలో నెగ్గే పరిస్థితి లేదు.

> **దీర్ఘకాలికంగా సంక్షుభితంగా వున్న రాష్ట్ర పరిస్థితి రీత్యా శాసనసభను రద్దు చేయవచ్చని అనేక మంది పొరబడ్డారు. ఏదో విధంగా ఎంత చిన్న రాష్ట్రమైనా తమ గుప్పిట్లో పెట్టుకోవాలనే బిజెపి స్వభావానికే అది విరుద్ధం. శాసనసభను సమావేశపరిస్తే అవిశ్వాస తీర్మానంలో ఓడిపోవడం ఖాయం. దాంతో రాజీనామాను సాకుగా చూపి గవర్నర్ సమావేశాలను రద్దు చేస్తున్నట్టు ప్రకటించారు. ఒకసారి సభ జరుగుతుందన్నాక గవర్నర్ పాత్ర వుండదు. ఆయన మరో ప్రత్యామ్నాయ ప్రభుత్వ ఏర్పాటుకు ప్రయత్నించాలి. లేదా అవిశ్వాస తీర్మానం అయ్యాక రంగ ప్రవేశం చేయాలి. ప్రభుత్వం లేకుండా సమావేశం వద్దనుకుంటే ప్రత్యామ్నాయ ఏర్పాట్లు జరిగేవరకూ కొనసాగమని కోరాలి. అవేవీ చేయకుండా పిలిచిన అసెంబ్లీ సమావేశాలను రద్దు చేయడం రాజకీయ శృంగ భంగాన్ని తప్పించుకోవడానికి మాత్రమే. రెండు సమావేశాల మధ్య ఆరునెలలకు మించి వ్యవధి వుండరాదనే రాజ్యాంగ నిర్దేశం రీత్యా సమావేశాలను వాయిదా వేస్తే కుదరదు. కనుకనే రాష్ట్రపతి పాలనతో గవర్నర్ అడ్డు చక్రం వేశారు.**

జరగాల్సిందేమిటి?

బిజెపి ఎత్తుగడలు ఏమైనా మణిపూర్‌కు కావలసింది శాంతి సామరస్యాలే. జాతి కలహాలను చల్లార్చి ప్రజాస్వామిక విలువలను బతికించుకోవడం, దేశానికి అవసరం. సాయుధ బలగాల నీడలో కేంద్రం పరోక్ష పెత్తనం ఎక్కువ కాలం సాగించడం క్షేమదాయకం కాదు. ఎందుకంటే ఇప్పటికీ అక్కడ పరిస్థితి కల్లోలితంగానే వుంది. అనేకమంది భయోత్పాతంతో బతుకుతున్నారు. సమాజంలో వివిధ వర్గాల్లో సాయుధ గ్రూపుల ప్రాబల్యం పెరిగిపోయింది. కేంద్రం అండదండలతో మాజీ ముఖ్యమంత్రి అనుసరించిన పక్షపాత వైఖరిలో భాగంగా ఇరు పక్షాల సయోధ్య కోసం వలంటీర్లు అనేవారు పుట్టుకొచ్చి ఆయుధాలతో స్వైరవిహారం చేస్తూ కొత్త బెడదగా మారారు. ఈ దేశంలో సాయుధ చర్యలకు పాల్పడేవారే గాక మయన్మార్‌లో సాయుధ పోరాటం చేస్తున్న వారు కూడా ఈ శక్తులలో కలసిపోయారని నిఘా వర్గాల సమాచారం చెబుతున్నది. కేవలం కుకీలను మాత్రమే నిరాయుధులను చేయాలని చూసిన బీరేన్ గత ప్రయత్నాలు బెడిసికొట్టాయి. ఇప్పుడు నేరుగా కేంద్రమే వ్యవహారాలు చేతిలోకి తీసుకున్నది గనక ప్రశాంతతను నెలకొల్పే ప్రక్రియ వేగం పుంజుకోవాలి. మెయితీ, కుకీ, జో వర్గాలతో సహ అందరినీ భాగస్వాములను చేయాలి. అదే విధంగా రాజకీయ పక్షాలను విశ్వాసంలోకి తీసుకోవాలి. శాంతి సామరస్యాల పునరుద్ధరణకు అవసరమైన చర్యలన్నీ తీసుకోవడంతో పాటు పౌర హక్కులను హరించే నిర్ణయాలను, నిర్దేశాలను వెనక్కి తీసుకోవాలి. మామూలుగా అయితే ఇలాంటి తరుణంలో నేరుగా ఎన్నికలకు వెళ్లి ప్రజల తీర్పు కోరడమే సరైన పరిష్కారంగా వుండేది. ఆ వాతావరణం లేదని రాష్ట్రపతి పాలన పెట్టారు గనక నిర్ణీత వ్యవధి లోగా ఎన్నికల నిర్వహణ దిశలో అడుగులు వేయాలి.

★

మట్టి మనుషులపై జాలి చూపని కేంద్రం

వ్యాఖ్య

'దేశమంటే మట్టి కాదోయ్-దేశమంటే మనుషులోయ్' అన్న గురజాడ అప్పారావు మాటలను 2025-26 వార్షిక బడ్జెట్‌లో కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ఉటంకించారు. కానీ, మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకానికి (ఎం.జి.ఎన్.ఆర్.ఇ.జి.ఎస్) చేసిన బడ్జెట్ కేటాయింపులను చూసినట్లయితే...బిజెపి నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం మట్టి పని చేసుకొని బతికే వారిని మనుషులుగా చూడడంలేదని చెబుతున్నాయి.

2020-21 నుంచి 2025-26 వార్షిక బడ్జెట్ వరకూ చూసినట్లయితే ఉపాధి హామీ కేటాయింపులు తగ్గుతూ వస్తున్నాయి. కూలి పనులు చేసుకొని బతుకుతున్న పేదలకు పట్టెడు మెతుకులు దొరకని పరిస్థితిని మోడీ ప్రభుత్వం సృష్టిస్తోంది. మరోవైపు చెల్లింపులో ఆధార్‌కు అనుసంధానం చేసి కూలీల సంఖ్యను తగ్గించి గ్రామీణ ప్రజల జీవనోపాధిని దెబ్బ తీస్తోంది. ఉపాధి హామీని నీరుగార్చేందుకు రకరకాల ఎత్తులు వేస్తోంది. బడ్జెట్ కేటాయింపులు తగ్గించేందుకు కొత్త కొత్త పద్ధతులు అమలు చేస్తోంది. ఇంటర్నెట్ సౌకర్యం సరిగా లేని గ్రామీణ ప్రాంతాల్లో ఆన్‌లైన్ హాజరు విధానం ముందుకు తెచ్చింది. కూలి డబ్బుల చెల్లింపులో ఆధార్ ఆధారిత చెల్లింపు విధానం (ఎ.బి.పి.ఎస్) ప్రవేశ పెట్టింది. నకిలీ, తప్పుడు జాబ్‌కార్డులు, వలసలు వెళ్లడం, పట్టణ పరిధిలోకి వచ్చిన గ్రామాల కూలీల జాబ్‌కార్డులు రద్దు చేయడం వంటి పలు కారణాలు, సాకులు చూపి కూలీల సంఖ్యను తగ్గించి గ్రామీణ ప్రజల జీవనోపాధిని దెబ్బ తీస్తోంది. మరోవైపు బడ్జెట్‌లో ఉపాధి పనులకు కోత పెట్టడంతో...ఆ ప్రయోజనం పొందుతున్న వ్యవసాయ కూలీలు బతకడానికి వలసలు పోవాల్సిన పరిస్థితి కల్పిస్తోంది.



ఉపాధి పనులకు బడ్జెట్ కేటాయింపు-విడుదల (రూ.కోట్లలో)

సంవత్సరం	కేటాయింపు	సవరింపు	విడుదల
2020-21	61,500	1,11,500	1,11,170
2021-22	73,000	98,000	98,467
2022-23	73,000	89,400	90,810
2023-24	60,000	86,000	89,268
2024-25	86,000	-	82,421
(జనవరి1 వరకు)			
2025-26	86,000	-	-

2022-23, 2023-24లో కోటి 55 లక్షల మంది వ్యవసాయ కూలీల పేర్లను తొలగించినట్లు కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ సహాయమంత్రి కమలేశ్ పాశ్వాన్ ఈ ఫిబ్రవరి 4న లోక్‌సభలో వెల్లడించారు. 2022-23లో 86,17,887 మంది, 2023-24లో 68,86,532 మంది కూలీల పేర్లను తొలగించినట్లు ఓ ఎంపీ అడిగిన ప్రశ్నకు సమాధానంగా మంత్రి చెప్పారు. వికసిత్ భారత్‌లో వ్యవసాయ కూలీలకు స్థానం, భద్రత లేని విషయం కనబడుతోంది. బిజెపి పాలిత రాష్ట్రాలు గుజరాత్‌లో 4,60,262 మంది పేర్లను, మధ్యప్రదేశ్‌లో 24,17,846, ఒడిశాలో 11,30,926, ఉత్తరప్రదేశ్‌లో 22,55,231 రాజస్థాన్, ఛత్తీస్‌గఢ్‌లో 8,69,739 మంది పేర్లు, కేంద్ర ప్రభుత్వ భాగస్వామ్య పార్టీల పాలిత రాష్ట్రాలు బీహార్‌లో 16,41,457 మంది, ఆంధ్రప్రదేశ్‌లో 8,46,597 మంది పేర్లను, జాబ్‌కార్డులను తొలగించాయి. కేంద్ర ప్రభుత్వ నిబంధనలు కఠినంగా వున్నప్పటికీ...అమల్లో లోపాలు జరగకుండా సిపిఎం నాయకత్వంలోని వామపక్ష ప్రభుత్వం అప్రమత్తం కావడంతో...కేరళలో 66,198 మంది మాత్రమే ప్రభావితమయ్యారు.

ప్రతి కుటుంబానికి వంద రోజులు పని కల్పించాలన్న నిర్దేశిత నిబంధనలను సవరించి, ఏడాదికి 200 రోజులకు తక్కువ కాకుండా పనిదినాలు పెంచాలని వ్యవసాయ కార్మిక సంఘం వంటివి డిమాండ్ చేస్తున్నాయి.

కూలీలకు పని దినాలు, వేతనాలు పెంచడానికి బడ్జెట్ నిధుల కేటాయింపులు పెంచకుండా కేంద్రం కోత పెడుతోంది. 2020-21లో రూ.1,11,170 కోట్లు ఖర్చు చేసిన ప్రభుత్వం క్రమంగా ఆ ఖర్చులు ఏటా తగ్గించుకుంటూ వస్తోంది (పట్టిక). 2025-26 బడ్జెట్లో రూ.86 వేల కోట్లు కేటాయించింది.


గ్రామ స్థాయిలో ఎటువంటి విచారణ చేయకుండా కూలీల పేర్లు తొలగించడాన్ని తన పరిశీలనలో గుర్తించినట్లు లిబ్ టెక్ ఇండియా పరిశోధకులు చక్రధర్ తెలిపారు. శాస్త్రీయత లేకుండా, అన్యాయంగా తొలగించిన కూలీలకు జాబ్‌కార్డులు మంజూరు చేయాలని లిబ్ టెక్ సూచించింది. ఉపాధి పనులు చేసిన కూలీలకు సకాలంలో కూలి చెల్లించడంలేదు. నిబంధనల ప్రకారం పని చేసిన 15 రోజుల్లో కూలీల బ్యాంకు ఖాతాల్లో ప్రభుత్వం డబ్బులు జమ చేయడంలేదు. 2025 జనవరి 27 నాటికి కూలీలకు మోడీ ప్రభుత్వం రూ.6,433.95 కోట్లు బకాయి వుంది.

- గుల్ల కాంతారావు,
సెల్ : 9490099487

బ్రూనో సజీవ దహనం అతి పెద్ద మానవ తప్పిదం

సందర్భం

అది ఫిబ్రవరి 17వ తేదీ. 1600 సంవత్సరం. ఇటలీ లోని రోమ్ నగరం, కాంపోడి ఫియోరి కూడలి. అక్కడికి ఖగోళ సిద్ధాంతకర్త, గణిత శాస్త్రజ్ఞుడు అయిన బ్రూనోను రెక్కలు విరిచి కట్టి తీసుకొచ్చారు. నాలుకకు చుట్టిన తీగ విప్పేసి, చివరిసారి అడిగారు. "తప్పులన్నీ ఒప్పుకో! ప్రాణ భిక్ష పెడతాం!" అన్నారు రోమన్ మత న్యాయస్థానం పెద్దలు. బ్రూనో తల అడ్డంగా తిప్పాడు. తను ఏ తప్పు చేయలేదని నిర్భయంగా చెప్పాడు. శిక్ష అనుభవించడానికి సిద్ధం అన్నట్లుగా నిలబడ్డాడు. 'నేను చెప్పిన నిజాలు తరతరాలుగా మీలాంటి మూర్ఖుల్ని తొలుస్తూనే ఉంటాయి' అన్న మనో నిబ్బరం ఆయనది. మత న్యాయస్థానం అధికారులు, రాజ్యాధి నేతలు అందరూ ఆత్రంగా ఎదురు చూశారు. ఆ చివరి క్షణంలోనైనా దాసోహం అంటాడేమోనని ఆశపడ్డారు. కాని, వారి ఆశ నిరాశే అయ్యింది. సత్య స్థాపన కోసం తను ఎలాంటి శిక్షకైనా సిద్ధమేనన్నట్లు, వారివైపు బ్రూనో జాలిగా చూశాడు. 'ఏమిటీ విచిత్రం? గాలీ వెలుతురూ లేని చీకటి గదిలో ఏడేళ్ళు బంధించినా, రోజూ చిత్ర హింసలు పెట్టినా, క్రమం తప్పకుండా మానసికంగా వేధించినా బ్రూనోలో ఏ మాత్రం మార్పు రాలేదేమని మతాధికారులు ఆశ్చర్యపోయారు. వారి పైశాచికత్వానికి వారే భయపడ్డారు. అయితే ఆ పైశాచిక ప్రవృత్తిని బ్రూనోకు అంటగట్టారు. ఇతను మనిషి కాదు, సైతానుగా మారిపోయాడు. సైతాను రక్తం భూమి మీద పడితే అరిష్టం సంభవిస్తుంది-అని తీర్మానించుకున్నారు. మూఢత్వం లోంచి క్రూరత్వంలోకి జారి పోయారు.



అప్పటి వరకు మత విశ్వాసకులు భూమి కేంద్రకమని, దాని చుట్టూ సూర్యుడు తిరుగుతున్నాడని విశ్వసించేవారు. అది తప్పని, సూర్యుని చుట్టూ భూమి తిరుగుతోందని బ్రూనో చెప్పాడు. ఈ విషయం అంతకు ముందు నికొలస్ కోపర్నికస్ (1473-1543) చెప్పిందే. దాన్ని బ్రూనో బలపరిచాడు. అంతేకాదు. ఈ భూమి లాంటి "భూములు" (గ్రహాలు) ఇంకా ఉన్నాయన్నాడు. ఈ విశ్వానికి ఆదీ, అంతం ఉన్నాయని మత విశ్వాసకులు బోధిస్తూ ఉంటే, అలాంటివేమీ లేవన్నాడు బ్రూనో. మొత్తానికి సూర్య కేంద్రక సిద్ధాంతాన్ని ప్రచారం చేయడం, క్రైస్తవ సన్యాసి అయి ఉండి క్రీస్తుకు, బైబిల్‌కు వ్యతిరేకంగా ప్రశ్నలు గుప్పించడం, విమర్శించడం నాటి రోమన్ మత న్యాయస్థానం వారికి ఆగ్రహం తెప్పించింది. మానవీయ విలువల్ని మంటగలుపుతూ నాటి మత పెద్దలు బ్రూనోకు శిక్ష విధించారు. మనిషి, మనిషిని మనిషిగా గుర్తించక పోవడం చరిత్రలో అతి దారుణంగా నమోదైంది.

బ్రూనో (1548-17 ఫిబ్రవరి 1600) ఫిలిప్పో బ్రూనోగా ఇటలీ, నాప్లస్ రాజ్యం, నోలాలో పుట్టాడు. కవిగా, తత్వవేత్తగా, గణిత శాస్త్రజ్ఞుడిగా పేరు సంపాదించుకున్నా, ఖగోళ సిద్ధాంతకర్తగా ప్రపంచ ప్రఖ్యాతుడయ్యాడు. ఆధునిక వైజ్ఞానిక పరికరాలు లేని రోజుల్లో, టెలిస్కోపులు, అబ్జర్వేటరీలు లేని రోజుల్లో కొన్ని వైజ్ఞానిక విషయాలు కచ్చితంగా చెప్పగలిగాడంటే ఆయన ఎంతటి మేధావో మనం అంచనా వేసుకోవాలి. చుక్కలు చాలా దూరంలో ఉన్న సూర్యుళ్ళు అని మొదట చెప్పిన వాడాయన. తరువాత కాలంలో ఆయన చెప్పిన అంశాల్ని ఆధునిక పరిశోధనలు ధృవీకరించాయి. స్వయం ప్రకాశితాలు, వేడినిచ్చే కొన్ని 'సూర్యుళ్ళ' నిశ్చలంగా ఉన్నాయని, వాటి చుట్టు తిరిగే వాటినే 'భూముల'ంటున్నామని, అవి వెలుగునూ, వేడిని సూర్యుల నుండి స్వీకరిస్తున్నాయని బ్రూనో ప్రకటించాడు.

వైజ్ఞానికంగా ప్రపంచం ఏమీ సాధించని రోజుల్లోనే బ్రూనో లాంటి వాళ్ళు గట్టిగా నిలబడి మూఢనమ్మకాల్ని నిరసించారు. ప్రాణ త్యాగానికి సిద్ధమయ్యారు. ఆనాటి నుంచి ఈనాటి వరకు మత పెద్దలు పెద్ద ఎత్తున ప్రచారాలు చేస్తూ అబద్ధాలను నిజాలుగా భ్రమింపచేస్తున్నారు. జనాన్ని మూఢత్వంలో ముంచి ఉంచుతున్నారు. బ్రూనో వారసుల అవసరం ఈ నాడు కూడా ఉంది. ఇప్పటికీ భూమినే కేంద్రంగా తీసుకుని, లెక్కలు కడుతున్న అజ్ఞాన పండితుల్ని జనం తిరస్కరించాల్సిన సమయం ఆసన్నమైంది. మనమిప్పుడు ఆస్ట్రాలజీ కాదు, ఆస్ట్రానమీ తెలుసుకోవాలి! బ్రూనో జ్ఞాపకార్థం పదిహేడు ఫిబ్రవరి సత్యాన్వేషణ దినంగా పరిగణిస్తున్నాం!

- డా॥ దేవరాజు మహారాజు,
కవిరాజు త్రిపురనేని జాతీయ పురస్కార తొలి గ్రహీత.

ప్రజాశక్తి
www.prajasakti.com

పోరాటాలతో స్టీల్‌ప్లాంట్‌ను కాపాడుకుందాం : సిఐటియు

ప్రజాశక్తి - ఉక్కునగరం (విశాఖపట్నం)

రాష్ట్రవిభజనలో కీలకపాత్ర పోషించడమే కాకుండా వేలాది మందికి ఉపాధి కల్పిస్తున్న వైజాగ్ స్టీల్‌ప్లాంట్‌ను పోరాటాలతో కాపాడుకుంటామని సిఐటియు నాయకుడు కె.జగ్గారావు అన్నారు. స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా విశాఖ ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ ఆధ్వర్యాన కూర్మన్నపాలెం కూడలిలో జరుగుతున్న రిలే నిరాహార దీక్షలు శనివారానికి 1465వ రోజుకు చేరుకున్నాయి. దీక్షల్లో స్టీల్‌ప్లాంట్ ఎంప్లాయీస్ యూనియన్ (సిఐటియు) కార్యకర్తలు, ఉక్కు కార్మికులు కూర్చున్నారు. వారినుద్దేశించి ఆయన మాట్లాడుతూ.. స్టీల్‌ప్లాంట్ ఉత్పత్తి క్రమేపీ పెరుగుతున్నా కార్మికులకు సకాలంలో జీతాలు ఇవ్వడం లేదన్నారు. నిర్వాసితులకు ప్లాంట్‌లో ఉద్యోగాల కల్పన అంశాన్ని పూర్తిగా గాలికొదిలేశారన్నారు. కర్మాగారానికి సొంత గనులు కేటాయించి, పూర్తి ఉత్పత్తి సామర్థ్యంతో నడిపితే మరింత మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు దక్కుతాయని తెలిపారు.

పిరమల్ క్యాపిటల్ అండ్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్
Piramal Capital & Housing Finance
సిఐఎన్ : L65910MH1984PLC032639
నమోదిత కార్యాలయం : యూనిట్ నం.601, 6వ అంతస్తు, అమితి భవనం, అగస్త్య కార్పొరేట్ పార్క్, కమని జంక్షన్, ఫైర్ స్టేషన్ ఎదురు, ఎల్‌బిఎస్ మార్గ్, కుర్లా (వెస్ట్), ముంబై-400070 టి+91 22 3802 4000, www.piramalfinance.com

అనుబంధం IV స్వాధీనతా నోటీసు (స్థిరాస్తి కొరకు)

ఏదైతే, పిరమల్ క్యాపిటల్ అండ్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారి, సెక్యూరిటైజేషన్ అండ్ రికన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రస్ట్ యాక్ట్, 2022 క్రింద మరియు సెక్యూరిటీ ఇంట్రస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 లోని రూల్ 3తో చదువబడే సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకుంటూ దిగువ పేర్కొనబడిన మొత్తాన్ని 60 రోజులలోగా చెల్లించవలెనని రుణగ్రహీత(లు)/ హామీదారులకు డిమాండ్ నోటీసు జారీ చేయడమైంది. రుణగ్రహీత తిరిగి చెల్లించుటలో విఫలం చెందిన కారణంగా, సదరు రూల్స్‌లోని 8తో చదువుతూ సదరు చట్టంలోని సెక్షన్ 13 యొక్క సబ్-సెక్షన్ (4) క్రింద అతనికి సంక్రమించిన అధికారాలను వినియోగించుకుంటూ అధీకృత అధికారి దిగువ వివరించిన ఆస్తిని స్వాధీనపరచుకోవడమైనది. సెక్యూర్డ్ ఆస్తులను రక్షించుకొనుటకు అందుబాటులో ఉన్న సమయాన్ని బట్టి, సెక్షన్ 13లోని సబ్ సెక్షన్ (8) నిబంధనలకు రుణగ్రహీత యొక్క దృష్టిని ఆహ్వానించబడుతుంది. ప్రత్యేకించి రుణగ్రహీతలు/హామీదారులకు మరియు సాధారణ ప్రజలను హెచ్చరించడమేమనగా సదరు ఆస్తితో ఎలాంటి లావాదేవీలు జరుపరాదని మరియు సదరు ఆస్తితో జరిపే లావాదేవీలు పిరమల్ క్యాపిటల్ అండ్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ యొక్క తనఖాకు లోబడి ఉంటాయని తెలపడమైనది

క్ర. సం	రుణగ్రహీతలు/ హామీదారుల పేర్లు	సెక్యూర్డ్ అసెట్స్ (స్థిరాస్తి) వివరణ	డిమాండ్ నోటీసు తేదీ	స్వాధీనతా తేది
1	యూని కోడ్ : HLSA00003957 & HLSA0000395TU శాఖ పేరు- విజయవాడ కెల్ల శంకరరావు మరియు కెల్ల రామ మణి, ఇరువురి నివాసం : ఇంటి నం.5 139 అంకిత అపార్టుమెంట్ రోడ్డు రామవరపాడు విజయవాడ రంగ విగ్రహం వద్ద, సరస్వతి ఎస్‌ఓ రోడ్డు కృష్ణ-521108. కార్యాలయం చిరునామా : శ్రీ సాయి రామ్ టైల్స్ అండ్ టైల్స్ వర్క్, డో.నం.5-139 అంకిత అపార్టుమెంట్ రంగా విగ్రహం వద్ద, రామవరపాడు కృష్ణ-521108	ఫ్లాట్ నం.టిఎఫ్-3, 3వ అంతస్తు ఆర్ఎస్ నం.76 సాయి భవాని రెసిడెన్సీ పాలబజారు లేన్ ప్రతిభా స్కూల్ ప్రక్కన ప్రసాదంపాడు విజయవాడ రూరల్ కృష్ణ ఎపి, తూర్పు : కామన్ కారిడార్, పడమర : ఓపెన్ టు స్కై, ఉత్తరం : ఓపెన్ టు స్కై, దక్షిణం : కామన్ కారిడార్ లిఫ్ట్ మరియు మెట్లకేస్.	25-Jun-24 For Rs. 2357534/-	11-Feb-2025

ప్రదేశం : విజయవాడ, తేది : 16.02.2025 (అధీకృత అధికారి), పిరమల్ క్యాపిటల్ అండ్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్

ఐకెఎఫ్ ఫైనాన్స్ లిమిటెడ్
IKF FINANCE
హెడ్ ఆఫీసు : 40-1-144, కార్పొరేట్ సెంటర్, ఎం.జి.రోడ్, విజయవాడ - 520 010. ఫోన్ నం: 0866-2474644.

డిమాండ్ నోటీసు (సెక్షన్ 13(2))

ఇందుమూలంగా ప్రకటన ఇవ్వడమేమనగా, దిగువ **రుణగ్రహీతలు/హామీదారులు (1) మెసర్స్ లీలా సాయిరామ్ ఫిల్లింగ్ స్టేషన్, దాని యజమాని శ్రీమతి జల్లు మాధురి (2) శ్రీమతి జల్లు మాధురి, (3) శ్రీ జల్లు కళ్యాణ రామ, (4) జల్లు రామ్ కష్యప్** అనువారు ఐకెఎఫ్ ఫైనాన్స్ లిమిటెడ్ నుండి పొందిన రుణాల సదుపాయాలను అసలు మరియు వడ్డీని తిరిగి చెల్లించుటలో డిఫాల్టిచెందారు మరియు రుణాలు **నాన్-పెర్ఫామింగ్ అసెట్ (ఎన్‌పిఏ)**గా వర్గీకరించబడినవి. సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 యొక్క సెక్షన్ 13(2) క్రింద వారికి వారి గతంలో తెలిసిన చిరునామా పై నోటీసులు జారీచేయబడినవి, కాని అవి వారికి బట్వాడా కాకుండానే వెనుదిరిగినవి అట్టి పరిస్థితుల్లో ఈ బహిరంగ ప్రకటన రూపేనా వారికి తెలియజేయబడుచున్నది.

రుణగ్రహీతలు/ సహ-రుణగ్రహీతలు/ హామీదారులు పేరు : మెసర్స్ లీలా సాయిరామ్ ఫిల్లింగ్ స్టేషన్, ప్రతినిధియైన దీని యజమానులు శ్రీమతి జల్లు మాధురి, బైపాస్ రోడ్, ఆర్ఎస్ నం.359, మాచవరం, మచిలీపట్నం, కృష్ణా జిల్లా, ఆం.ప్ర-521001. **సహ-రుణగ్రహీత/ హామీదారులు: (1) శ్రీమతి జల్లు మాధురి, భర్త కళ్యాణ రామ, (2) శ్రీ కళ్యాణ రామ తండ్రి రామారావు, (3) శ్రీ జల్లు రామ్ కష్యప్ తండ్రి కళ్యాణ రామ, అందరి నివాసం:** డోర్ నం.15/156, మాచవరం, మచిలీపట్నం, కృష్ణా జిల్లా, ఆం.ప్ర.-521001.

నోటీసు తేది : 15.02.2025	ఎన్‌పిఏ తేది : 16.01.2025

బకాయి మొత్తాలు (13.02.2025 నాటికి) : రూ.1,73,73,079/- (రూపాయలు ఒక కోటి డెబ్బై మూడు లక్షల డెబ్బై మూడు వేల డెబ్బై తొమ్మిది మాత్రమే)

స్వాధీనంచేసుకొనబడు ఆస్తుల వివరాలు/ సెక్యూర్డ్ అసెట్ చిరునామా :

కృష్ణా జిల్లా, మచిలీపట్నం సబ్-రిజిస్ట్రార్, మచిలీపట్నం టౌన్, మాచవరం, మున్సిపల్ వార్డు నం.15, పరిధిలో ఆర్.ఎస్.నం.359,లో డోర్ నం.15/155, ఏదైతే 3363 చ.గ.లు లేదా 2811 చ.మీ.ల విస్తీర్ణపు ఒపెన్ సైటు యొక్క ఆస్తి. **సరిహద్దులు: తూర్పు:** ఆర్.ఎస్.నం.267-88 అ.లు, **దక్షిణం:** బి-షెడ్యూలు ఆస్తి-336 అ.లు, **పడమర:** 40 అ.ల వెడల్పు మున్సిపల్ రోడ్డు-88 అ.లు, **ఉత్తరం:** డి-షెడ్యూలు ఆస్తి-352 అ.లు.

నోటీసు మీకు అందే విధంగా చర్యలు తీసుకోబడుచ్చును. పై రుణగ్రహీతలు మరియు/ లేదా వారి హామీదారులును ఈ నోటీసు ప్రచురణ తేది నుండి 60 రోజుల్లోగా బకాయి మొత్తాలను చెల్లించవలసిందిగా కోరబడుచున్నది, విఫలం చెందిన ఏదైతే, సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 యొక్క సెక్షన్ 13 యొక్క సబ్-సెక్షన్ (4) క్రింద ఈ నోటీసు తేది నుండి 60 రోజులు ముగిసిన తరువాత తదుపరి చర్యలు తీసుకొనుట జరుగుతుంది. సెక్యూర్డ్ అసెట్స్‌ను విడిపించుకొనుటకు అందుబాటులోగల సమయంకు సంబంధించి, చట్టం యొక్క సెక్షన్ 13 యొక్క సబ్-సెక్షన్ (8) యొక్క నియమాలపై రుణగ్రహీతలు శ్రద్ధవహించవలసిందిగా కోరబడుచున్నది.

ప్రదేశం : విజయవాడ, తేది : 15.02.2025
సం/- అధీకృత అధికారి, ఐకెఎఫ్ ఫైనాన్స్ లిమిటెడ్

సత్యమేవ జయతే Goverment Of India
ఆఫీస్ ఆఫ్ ది రికవరీ ఆఫీసర్
డెట్స్ రికవరీ ట్రిబ్యునల్
భారత ప్రభుత్వం, ఆర్థిక మంత్రిత్వ శాఖ, డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఫైనాన్షియల్ సర్వీసెస్
31-31-21, నారాయణ భవనం, సాయిబాబా వీధి, దాబా గార్డెన్స్, విశాఖపట్నం-530020.

PROCLAMATION OF SALE-CUM-E-AUCTION SALE NOTICE
(ఆదాయపన్ను చట్టం 1961 యొక్క 2వ షెడ్యూలు రూల్ 52(2) చూడుము)
RP/60/2020 in OA/690/2014

1) యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఇ-ఆంధ్రాబ్యాంక్), గుడివాడ బ్రాంచి, కృష్ణాజిల్లా వర్సెస్ శ్రీ నిమ్మగడ్డ వేణుగోపాల్ & ఇతరుల మధ్యనున్న ఓ.ఎ.నెం. 690/2014 సంబంధించి బ్యాంకులు మరియు ఫైనాన్షియల్ సంస్థలు ఋణబకాయిల వసూలు చట్టం 1993 యొక్క సెక్షన్ 19 సబ్ సెక్షన్ (22) విభాగం పరిధిలో గౌరవనీయమైన ప్రిసైడింగ్ అధికారి, డెట్స్‌రికవరీ ట్రిబ్యునల్, విశాఖపట్నం, ఎ.పి. వారిచే రికవరీ సర్టిఫికేట్ తేది. 10-09-2020 న జారీ చేయబడినది. మరియు దానిని అమలు పరచు నిమిత్తం క్రింద సంతకం దారునికి పంపడమైనది.

2) రికవరీ సర్టిఫికేట్‌లో సూచించిన **రూ. 42,07,032.80 పై (అక్షరాలా నలభై రెండు లక్షల ఏడు వేల ముప్పై రెండు రూపాయల ఎనభై పైసలు మాత్రమే)** మరియు వడ్డీ, ఖర్చులు, వగైరా ఈ క్రింది సర్టిఫికేట్ డెటార్స్ నుండి వసూలు చేయుటకు **ఆర్.పి.నెం. 60/2020** నందలి తీర్మానములు అమలువరచుటకు ఈ క్రింది సంతకందారు చర్యలు చేపట్టినారు.

(సిడి 1) శ్రీ నిమ్మగడ్డ వేణుగోపాల్, తండ్రి: దక్షిణమూర్తి, డి.నెం. 23-7-7ఏ, వ్యాయమసాల రోడ్డు, సత్యనారాయణపురం, విజయవాడ, కృష్ణాజిల్లా.

(సిడి-2) శ్రీ బి. పాములు రెడ్డి, తండ్రి: కోటి రెడ్డి, కుంచెనపల్లి, పెదపల్లి మండలం, గుంటూరు జిల్లా.

3. చెల్లించవలసిన బకాయి మొత్తం: **రూ.1,92,49,408/-** (వడ్డీ ది.01-12-2024 వరకు లెక్కించబడుతుంది) మరియు **ది.01-12-2024** తదుపరి వడ్డీ, ఖర్చులు & ఛార్జీలు వగైరాలు పొందుటకు రికవరీ ప్రొసీడింగ్స్ ప్రారంభించడమైనది.

4. సర్టిఫికేట్ డెటార్స్‌కి చెందిన షెడ్యూలు ఆస్తులు, క్రింది తెలిపిన సర్వీస్ ప్రొవైడర్ ఏర్పరచిన వెబ్‌సైట్ https://www.bankeauctions.com ద్వారా ఆన్‌లైన్ ఇ-వేలం అమ్మకంచే రికవరీ సర్టిఫికేట్ సంతృప్తి మేరకు విక్రయించుటకు నిర్ణయించడమైనది. వేలం తేది, బిడ్ ఫామ్ దాఖలు చేయు ఆఖరితేది, రిజర్వుధర, బయానా డిపాజిట్, బిడ్ పెంపు మొత్తం మరియు వేలం సమయం ప్రతి ఐటమ్ / ఆస్తికి షెడ్యూలు దిగువ సూచించడమైనది.

బిడ్ స్వీకరించుటకు ఆఖరు తేది : 25-03-2025 (సా 4 గం.లకు)
వేలం తేది : 27-03-2025

షెడ్యూల్ & ఐటమ్.నెం	ఆస్తి వివరములు	రిజర్వు ధర	బయానా డిపాజిట్ (రూ.)	బిడ్ పెంపుదల	వేలం సమయం
షెడ్యూల్-బి	2139 చ.గ.ల విస్తీర్ణంలో ఆర్.సి.సి రూఫ్ మరియు ఏసి షీట్ రూఫ్ షెడ్ మరియు భవనం ("సూర్య పిక్చర్ ప్యాలెస్" అని పేరు పెట్టబడిన సినిమా హాల్) లొకేషన్ కో-ఆర్డినెట్స్ 16.415125,80.654781	2,53,00,000/-	25,30,000/-	1,00,000/-	11.00 am to 12.00 noon

ఇ-వేలం సమయం: ప్రతిసారి 5 ని॥ల ఆటో ఎక్స్‌టెన్షన్ విధానంలో పొడిగించబడుతుంది. అనగా ఇ-వేలం సమయం ముగిసే ముందు బిడ్ వేసినట్లయితే వేలం సమయం 5 ని॥ పొడిగించబడుతుంది.

5) సర్వీస్ ప్రొవైడర్ యొక్క వెబ్‌సైట్ https://www.bankeauctions.com ద్వారా "ఆన్‌లైన్ ఇ-వేలం" నందు పాల్గొనవలసిందిగా ప్రకటకు ఆహ్వానించడమైనది. సర్వీస్ ప్రొవైడర్ వివరములు M/s. C1 India Pvt. Ltd, సంప్రదించవలసిన వ్యక్తి శ్రీ ధరణి కృష్ణ, మొబైల్ నెం. 9948182222, ఇమెయిల్ ఐడి: andhra@c1india.com.

6) ఆసక్తి గల బిడ్డర్లు / పాల్గొన్నవారు ఇ-వేలం అమ్మకానికి సంబంధించిన నియమ నిబంధనలు, పూర్తి వివరాలు కొరకు వెబ్‌సైట్ https://www.bankeauctions.com ద్వారా పరిశీలించ వలసినదిగాను మరియు బిడ్ ఫారమ్‌లు దాఖలు చేయుటకు మరియు ఇ-వేలం నందు పాల్గొనుటకు అవసరమైన ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్, యూజర్ ఐడి, పాస్‌వర్డ్ సహాయం, విధానం, ఆన్‌లైన్ శిక్షణ కొరకు సర్వీస్ ప్రొవైడర్‌ను సంప్రదించవలసినదిగా సలహా సూచించడమైనది.

7) వేలంలో పాల్గొనుటకు ఆసక్తి గలవారు బయానా మొత్తమును RTGS/NEFT/Funds Transfer విధానం ద్వారా **అకౌంట్ నెం. 014611980050000,** యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, **గుడివాడ యు.ఎం.ఎఫ్.బి బ్రాంచి,** అకౌంట్ పేరు: ఇన్వార్డ్ **RTGS IFSC Code: UBIN0801461** అకౌంట్‌నకు జమ అగునట్లు చెల్లించి మరియు పైన పట్టికలో తెలిపిన ఆఖరు తేదీన లేదా ఆలోగా అవసరమైన వివరాలతో అనగా బయానా డిపాజిట్ రుజువు, పాన్ కార్డ్, చిరునామా & ఐడి రుజువులను బిడ్ ఫారంలతో దాఖలు చేయాలి. మరియు భర్తీ చేసిన బిడ్ ఫారం హార్డ్ కాపీని [illegible] 26-03-2025 నా 04.00 లకు [illegible]

8) [illegible] ubin0801461@unionbankofindia.bank, [illegible]

ఆస్తుల యొక్క వివరణ

షెడ్యూల్-బి: [illegible]

4 ఫిబ్రవరి 2025న నా స్వహస్తం మరియు ఈ ట్రిబ్యునల్ ముద్రతో విశాఖపట్నంలో జారీచేయబడినది.

(బి.ఎస్.ఎస్.వి.ఎస్.ఎస్. బంగార్రాజు)
రికవరీ ఆఫీసర్ - 2
డెట్స్ రికవరీ ట్రిబ్యునల్, విశాఖపట్నం.



ఢిల్లీ రైల్వే స్టేషన్‌లో తొక్కిసలాట జరిగిన ప్రాంతం

ఢిల్లీ రైల్వే స్టేషన్‌లో తొక్కిసలాట

• 15 మందికి గాయాలు

న్యూఢిల్లీ : దేశ రాజధాని నగరం న్యూఢిల్లీ రైల్వే స్టేషన్‌లో శనివారం రాత్రి తొక్కిసలాట ఘటన చోటుచేసుకుంది. ఈ ఘటనలో 15 మంది గాయపడ్డారు. సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది నాలుగు ఫైర్ ఇంజన్లతో ఘటనా స్థలంలో సహాయక చర్యలు చేపట్టారు. క్షతగాత్రులను సమీపంలోని ఆసుపత్రికి తరలించారు. తొక్కిసలాట లాంటి ఘటనలో 15 మంది గాయపడినట్లు తమకు సమాచారం అందిందని, వెంటనే ఢిల్లీ రైల్వే స్టేషన్ చేరుకొని సహాయక చర్యలు చేపట్టామని ఢిల్లీ అగ్నిమాపక సేవల అధికారి ఒకరు తెలిపారు. శనివారం రాత్రి 9.55 గంటల ప్రాంతంలో చోటుచేసుకున్నట్లు సదరు అధికారి పేర్కొన్నారు. ఉత్తరప్రదేశ్‌లోని మహాకుంభ్ ప్రాంతానికి నడపాల్సిన ప్రయాగరాజ్ రైల్ సర్వీసులు రద్దు అయ్యాయని ప్రకటించడంతో ఒక్కసారి ప్రయాణికుల్లో అలజడి మొదలై తొక్కిసలాట పరిస్థితికి దారితీసినట్లు స్థానిక మీడియా పేర్కొంది. ఈ ఘటనలో తీవ్రంగా గాయపడిన ముగ్గురు మహిళలను వెంటనే సమీపంలోని ఆసుపత్రికి తరలించినట్లు తెలిపింది. ఈ నేపథ్యంలో సహాయక బలగాలు, నాలుగు అగ్నిమాపక దళాలు ఘటనా స్థలానికి చేరుకొని సహాయక చర్యలు చేపట్టినట్లు ఢిల్లీ ఫైర్ సర్వీసెస్ అధిపతి అతుల్ గార్గ్ తెలిపారు. రైల్వే పోలీసులు, ఢిల్లీ పోలీసులు రైల్వే స్టేషన్ చేరుకొని పరిస్థితిని అదుపులోకి తీసుకొచ్చారని రైల్వే మంత్రిత్వ శాఖ ఒక ప్రకటనలో తెలిపింది. ప్రస్తుతం పరిస్థితి అదుపులోనే ఉందని, క్షతగాత్రులను అందరిని ఆసుపత్రికి తరలించామని పేర్కొంది.

భారత హాకీ జట్టుకు నిరాశ

• స్పెయిన్ చేతిలో 1-3గోల్స్‌తో ఓటమి
• ఎఫ్ఐహెచ్ ప్రొ లీగ్



భువనేశ్వర్: కళింగ స్టేడియంలో జరుగు తున్న ఎఫ్ఐ హెచ్ ప్రొ లీగ్‌లో పటిష్ట స్పెయిన్ చేతిలో భారత్ ఓటమి పాలైంది. ఉత్కంఠ భరితంగా సాగిన ఈ మ్యాచ్‌లో భారత్ 1-3గోల్స్ తేడాతో స్పెయిన్ చేతిలో పరాజయాన్ని చవిచూసింది. తొలి గోల్‌ను భారత్ చేసినా.. ఆ తర్వాత 3, 4 క్వార్టర్స్‌లో స్పెయిన్ జట్టు ఆధిపత్యం చెలాయించింది. తొలిగోల్‌ను భారత్ సాధించింది. 2వ క్వార్టర్ 5వ నిమిషంలో సింగ్ సుఖ్‌జీత్ గోల్ చేశాడు. దీంతో భారత్ 1-0 ఆధిక్యతలో నిలిచింది. ఆ తర్వాత రెండో క్వార్టర్ ముగియడానికి 2 నిమిషాల ముందు స్పెయిన్ తరపున లాకల్లే గోల్ చేయడంలో 2వ క్వార్టర్ ముగిసేసరికి ఇరుజట్లు 1-1గోల్స్‌తో సమంగా నిలవడం చక చకా జరిగిపోయాయి. ఇక మూడో క్వార్టర్‌లో స్పెయిన్ జట్టు సమిష్టిగా చెలరేగింది. ఈ క్వార్టర్‌లో ఆ జట్టు ఏకంగా ఏడు పెనాల్టీ కార్నర్‌లను సాధించి భారత్‌పై ఒత్తిడి పెంచింది. ఈ క్రమంలోనే 7వ నిమిషంలో కోబోస్ గోల్ చేయడంలో ఆ జట్టు 2-1గోల్స్ ఆధిక్యతలోకి దూసుకెళ్లింది. ఇక నాల్గో క్వార్టర్ చివరి 4 నిమిషాల్లో స్పెయిన్ మరో గోల్ కొట్టింది. ఈ గోల్‌ను అవిల్లా బ్యూరో చేశాడు. దీంతో స్పెయిన్ జట్టు 3-1 ఆధిక్యతలోకి దూసుకెళ్లింది.



టాప్‌సీడ్‌గా అల్కరాజ్

• మరోసారి డోపింగ్‌తో సిన్నర్ దూరం
• కతార్ ఓపెన్ టెన్నిస్ టోర్నీ

కతార్: వచ్చే వారంలో జరిగే కతార్ ఓపెన్ టెన్నిస్ టోర్నీలో టాప్‌సీడ్‌గా అల్కరాజ్ బరిలోకి దిగనున్నాడు. ఆస్ట్రేలి యన్ ఓపెన్ ఛాంపియన్, టాప్‌సీడ్, ఇటలీకి చెందిన జెన్నిక్ సిన్నర్ మరోసారి డోపింగ్ కారణంగా మూడు నెలల నిషేధానికి గురయ్యాడు. దీంతో ఎటిపి ర్యాంకింగ్స్‌లో 3వ స్థానంలో ఉన్న 21ఏళ్ల స్పెయిన్ యువ సంచలనం అల్కరాజ్ కతార్ ఓపెన్ మెయిన్ డ్రాలో టాప్‌సీడ్‌గా బరిలో నిలిచాడు. 2వ సీడ్‌గా సెర్బియాకు చెందిన నొవాక్ జకోవిచ్ ఉన్నాడు. వీరిద్దరూ ఈ ఏడాది జరిగిన ఆస్ట్రేలియన్ ఓపెన్‌లో తలపడగా.. 37ఏళ్ల జకోవిచ్ 4-6, 6-4, 6-3, 6-4తో అల్కరాజ్‌ను చిత్తుచేశాడు. ఆ తర్వాత జరిగిన సెమీస్‌లో జ్వెరేవ్ చేతిలో తొలిసెట్ ఓటమి తర్వాత గాయం కారణంగా వైదొలిగాడు. మళ్లీ కతార్ ఓపెన్‌లో బరిలోకి దిగనున్నట్లు జకోవిచ్ వెల్లడించాడు.

గాయంతో శ్రేయాంక పాటిల్ దూరం

• ఆర్‌సిబి చెంతకు స్నేహ్ రాణా

ముంబయి: రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు (ఆర్‌సిబి) జట్టుకు గట్టి ఎదురుదెబ్బ తగిలింది. గాయం కారణంగా స్పిన్నర్ శ్రేయాంక పాటిల్ మూడో సీజన్ ఐపిఎల్‌కు దూరమైంది. శ్రేయంక గత రెండు సీజన్‌లలో 15మ్యాచుల్లో బెంగళూరు తరఫున 19 వికెట్లతో సత్తా చాటింది. ఈ సీజన్‌కు ఐపిఎల్‌కు బెంగళూరు శ్రేయాంకను బెంగళూరు జట్టు కొనుగోలు చేయగా.. గాయం తీవ్రత తగ్గకపోవడంతో రీప్లేస్ చేసింది. శ్రేయాంక పాటిల్ స్థానంలో స్నేహ్ రాణాను రీప్లేస్ చేస్తున్నట్లు ఆర్సీబీ ఫ్రాంచైజీ శనివారం వెల్లడించింది. ఆల్‌రౌండర్ స్నేహ్ రాణా గతంలో గుజరాత్ జెయింట్ తరఫున ఆడిన అనుభవం ఉంది. రూ.30లక్షల కనీస ధరకు ఆర్‌సిబి స్నేహ్ రాణాను రీప్లేస్ చేసింది.

అర్ధాకలితో మిడ్డే మీల్స్ కార్మికులు

• పెరిగిన ధరలకు అనుగుణంగా పెరగని బడ్జెట్
• అమలుకు నోచుకోని కనీస వేతనం • రెండు నెలలుగా బిల్లుల బకాయిలు

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం ప్రతినిధి

విద్యార్థుల ఆకలిని తీర్చే మిడ్డే మీల్స్ కార్మికులకు మాత్రం అర్ధాకలితోనే జీవితాలను వెల్లదీస్తున్నారు. కనీస వేతనాలు అమలుకాకపోవడం, బిల్లులు సకాలంలో విడుదల చేయకపోవడంతో నానా ఇబ్బందులు పడుతున్నారు. ఎప్పటికైనా తమకు న్యాయం జరుగుతుందనే తలంపుతో భారంగానే బతుకును ఈడుస్తున్నారు. పాలకులు మారుతున్నా కొత్త ప్రభుత్వాలు వస్తున్నా వీరి సమస్యలు మాత్రం ఎక్కడివేసిన గొంగలి అక్కడే అన్నచందంగా ఉన్నాయి.

జిల్లాలో 980 పాఠశాలల్లో మధ్యాహ్న భోజనాన్ని మిడ్డేమీల్స్ కార్మికులు వండి పెడుతున్నారు. వీటిలో 706 ప్రాథమిక, 85 ప్రాథమికోన్నత, 189 ఉన్నత పాఠశాలలు ఉన్నాయి. ప్రాథమిక పాఠశాలల విద్యార్థులకు ఒక్కో విద్యార్థికి వండి పెట్టడానికి అవసరమైన నూనె, పోపు గింజలు, పప్పు, ఉప్పు, చింతపండు, కూరగాయలు, వంట చెరకు తదితర సామగ్రి కోసం రూ.6, హైస్కూల్ విద్యార్థులకు రూ.9 ప్రభుత్వం చెల్లిస్తోంది. కనీసం ప్రాథమిక పాఠశాలలో రూ.10, హై స్కూల్ విద్యార్థులకు రూ.20 చెల్లించాలని కార్మికులు కోరుతున్నారు. సోమ, బుధ, శుక్రవారాల్లో మూడు రోజుల పాటు ఉడకబెట్టిన కోడిగుడ్డును భోజనంలో వేయాల్సి ఉంది. రాగి జావ పంపిణీకి అదనపు అలవెన్సులను చెల్లించటంలేదు. మార్కెట్‌లో నిత్యావసర సరుకుల ధరలు పెరిగినా ఒక్కో విద్యార్థి కోసం ఇచ్చే నగదును మాత్రం పెంచడం లేదు. సబ్సిడీపై వంటగ్యాస్ అందించాలనే డిమాండ్‌ను ప్రభుత్వం పెడ చెవిన పెడుతోంది.

రాజకీయ జోక్యంతో ఇబ్బందులు

టిడిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మధ్యాహ్న భోజన పథకం కార్మికులపై రాజకీయ వేధింపులు పరిపాటిగా మారాయి.కార్మికుల అక్రమ తొలగింపులు, పని ప్రదేశాల్లో ఇబ్బందులకు గురి చేయడం సర్వసాధారణంగా మారాయి. నాణ్యత తగ్గినా, కూరలు, పప్పులు సరిపోయినంత ఇవ్వకున్నా ఇబ్బందులు ఎదురవుతున్నాయి. ప్రాథమిక స్థాయి పిల్లలకు ఒక్కొక్కరికి ప్రభుత్వం వంద గ్రాముల బియ్యం ఇస్తుంది. గ్రామీణ ప్రాంతాల పిల్లలు అల్పాహారం తీసుకునే అలవాటు లేకపోవడం అందుకు వారి కుటుంబ ఆర్థిక పరిస్థితులు సహకరించకపోవడంతో మధ్యాహ్న భోజనంపైనే ఆధారపడుతున్నారు. అలాంటి



విద్యార్థులకు ప్రభుత్వం ఇస్తున్న వంద, 150 గ్రాముల బియ్యం సరిపోవట్లేదు. అదనంగా ఎస్ఎంసి కమిటీ సభ్యులు అక్కడే భోజనం చేయడం ఫలితంగా కొన్నిచోట్ల భోజనం సరిపోవడం లేదు. ప్రభుత్వమే విద్యార్థులకు అవసరమైన బియ్యం సరఫరా చేస్తున్నా హమాలీ ఛార్జీలు మధ్యాహ్న భోజన కార్మికులే భరించుకోవాల్సిన పరిస్థితులు ఉన్నాయి. ప్రభుత్వం ఇచ్చే మెస్ బిల్లుతో నాణ్యత విషయంలో రాజీ పడలేక ఇంటి నుంచి అప్పులు చేసి ఇబ్బందులు పడుతున్నామని మధ్యాహ్న భోజన కార్మికులు వాపోతున్నారు.

2 నెలలుగా బకాయిలు

జిల్లాలో 2 నెలలుగా కార్మికులకు బిల్లుల బకాయిలు చెల్లించాల్సి ఉంది. రెండు నెలలుగా సొంత ఖర్చులతోనే కార్మికులు విద్యార్థులకు వండిపెడుతున్నారు. దీంతో ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నారు. మధ్యాహ్న భోజనం వండేందుకు ప్రభుత్వం గ్యాస్ సరఫరా చేయాలని, మెస్ ఛార్జీలు కాకుండా వంట సరుకులు కూడా సరఫరా చేయాలని కొన్నేళ్లుగా కోరుతున్నా ప్రభుత్వం స్పందించడం లేదు. కట్టెల పొయ్యిపైనే వంట చేయడం వల్ల మధ్యాహ్న భోజన కార్మికులు ఇబ్బందులు పడుతున్నారు. కార్మికుల్లో అత్యధిక మంది అస్తమా, ఎలర్జీలాంటి వ్యాధులతో బాధపడుతున్నారు. ప్రభుత్వం వంట గ్యాస్ సబ్సిడీపై సరఫరా చేయాలని కోరుతున్నారు. ప్రతి నెలా మండల విద్యాధికారి జిల్లా అధికారులకు బిల్లును పంపగా అక్కడ నుంచి రాష్ట్ర ఫైనాన్స్ విభాగానికి వెళ్తాయి. నిధుల లభ్యతనుబట్టి మూడు, నాలుగు నెలలకొకసారి ఫైనాన్స్ క్లియరెన్స్ డబ్బు చెల్లిస్తున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి తమ వేతనాన్ని పెంచడంతో పాటుగా సరుకుల చార్జీలను పెంచాలని మధ్యాహ్న భోజన కార్మికులు కోరుతున్నారు.

ఎబిబిలో విస్తృత తనిఖీలు

• సరిహద్దుల్లో జల్లెడ పడుతున్న పోలీసులు

ప్రజాశక్తి-సీలేరు (అల్లూరి జిల్లా)

అల్లూరి జిల్లా జీకే వీధి మండలం సీలేరు పరిసర ప్రాంతాల్లో పోలీసులు శనివారం విస్తృత తనిఖీలు చేపట్టారు. ఇటీవల చతీస్‌ఘడ్ సరిహద్దుల్లో 30 మందికి పైగా మావోయిస్టులు ఎన్‌కౌంటర్‌లో మృతి చెందిన విషయం విధితమే. నెల రోజులు వ్యవధిలో సుమారు 80 మందికిపైగా మావోయిస్టులు పోలీసుల చేతిలో మరణించారు. స్పెషల్ పార్టీ సిఆర్‌పిఎఫ్ పోలీసు బలగాలు శనివారం ఎపి జెన్కో చెక్‌పోస్ట్ వద్ద ఎబిబి సరిహద్దు ప్రాంతాల నుంచి వచ్చిన వాహనాలను ఆపి క్షుణ్ణంగా తనిఖీలు చేసి, వివరాలు సేకరించి విడిచిపెట్టారు. అనుమానిత వ్యక్తులపై పోలీసులు ప్రత్యేక దృష్టి సారించారు. స్థానిక పోలీస్ స్టేషన్‌కు భద్రత కట్టుదిట్టం చేశారు. మరో వైపు ఆంధ్ర ఒరిస్సా సరిహద్దుల్లో అదనపు పోలీసు బలగాలతో నిరంతరం కూంబింగ్ నిర్వహిస్తూ జల్లెడ పడుతున్నారు. మావోయిస్టు కదిలికలపై అత్యాధునిక డ్రోన్ కెమెరాలతో ఆంధ్ర, ఒరిస్సా, చతీస్‌ఘడ్ సరిహద్దుల్లో నిఘా పెట్టారు. ఎబిబి సరిహద్దుల్లో పోలీసుల నిరంతరం కూంబింగ్‌తో ఏ క్షణంలో ఏమి జరుగుతుందోనని గిరిజనులు బిక్కుబిక్కుమంటూ కాలం వెళ్లదీస్తున్నారు.

లాంఛనప్రాయ స్వాధీనత నోటీసు

ICICI Bank
శాఖా కార్యాలయం: ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్, 4/10, మైత్రి టవర్, బొమ్మన్ హల్లి హొసూర్ మెయిన్ రోడ్డు బెంగళూరు-560068.

ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారిగా, సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్ ఆండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రస్ట్ యాక్ట్, 2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంట్రస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 3తో చదువగల సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలతో రుణగ్రహీతలను సదరు నోటీసు స్వీకరించిన తేది నుండి 60 రోజుల లోపట దిగువ పేర్కొన్న మొత్తాన్ని తిరిగి చెల్లించవలసిందిగా కోరుతూ డిమాండ్ నోటీసులు జారీచేయడమైనది.
రుణగ్రహీతలు మొత్తం తిరిగి చెల్లించుటలో విఫలమైనందున, ముఖ్యంగా రుణగ్రహీత మరియు సాధారణ ప్రజలకు నోటీసు ఇవ్వడమేమనగా, దిగువ పేర్కొన్న తేదిల ప్రకారం సదరు రూల్స్ యొక్క రూల్ 8తో చదువుతూ సదరు చట్టం యొక్క సెక్షన్ 13(4) క్రింద అతను/ఆమె అధికారాలు అధ్యాయనం చేస్తూ క్రింద వివరించిన ఆస్తిని దిగువసంతకందారుడు లాంఛనప్రాయంగా స్వాధీనపరుచుకోవడమైనది. ప్రత్యేకంగా రుణగ్రహీత మరియు సాధారణ ప్రజలను హెచ్చరిండమేమనగా ఆస్తితో ఎలాంటి లావాదేవీలు జరుపరాదు మరియు ఏవైనా లావాదేవీలు జరుపదలచిన వారి ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్ చార్జ్‌కు లోబడి జరుపవలెను.

క్ర. సం	రుణగ్రహీత పేరు/ లోను ఖాతా సంఖ్య	ఆస్తి వివరణ/ లాంఛనప్రాయ స్వాధీనత తేది	డిమాండ్ నోటీసు తేదీ/ డిమాండ్ నోటీసులో మొత్తం (రూ.)	శాఖ పేరు
1.	కుప్పల వెంకట సాంబశివరావు/ కుప్పల సునీత/ LBBAP00005687006	(లోన్ డాక్యుమెంట్/ ఆస్తి డాక్యుమెంట్ లో వివరించిన ప్రకారం బాపట్ల బాపట్ల మున్సిపాలిటీ, మూల్యాంకనం నం.1019000150, తూర్పు బాపట్లలో డో.నం.652/1బి లో ఎన్‌ఓఎ ఎస్ఎన్‌పి అగ్రహారం 2వ లైన్ లొకాలిటీ వార్డు నం.16, కవర్ చేయబడిన డో.నం.4-6-9 ఉత్తరం : ఉమ్మడి బజారు, దక్షిణం : దాతకు డోనర్ ద్వారా బహుమతిగా ఇవ్వబడిన టైల్డ్ ఇంటి సైట్, తూర్పు : మున్సిపల్ బజారు, పడమర : రెదిత వెంకటేశ్వర్లు ఇంటి సైట్/ లాంఛనప్రాయ స్వాధీనతా తేది : 13.02.2025	25.10.2024 Rs. 15,79,523.38/-	బాపట్ల

పైన పేర్కొన్న రుణగ్రహీతలు(లు)/హామీదారులు(లు) మొత్తం తిరిగిచెల్లించుటకు ఒక 30 రోజుల నోటీసు ఇక్కడ ఇవ్వడమైనది, కావునా సెక్యూరిటీ ఇంట్రస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్స్ 8 మరియు 9 క్రింద నిబంధనల ప్రకారం ఈ నోటీసు ప్రచురణ తేది నుండి 30 రోజుల గడువు తీరిన తర్వాత తనఖా ఆస్తులు అమ్మబడును.

తేది: 15 ఫిబ్రవరి, 2025
ప్రదేశం : గుంటూరు
అధీకృత సెక్రెటరీ
ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్ తరపున

భౌతిక స్వాధీనత నోటీసు

ICICI Bank
శాఖా కార్యాలయం : ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్, 4/10, మైత్రి టవర్, బొమ్మన్ హల్లి హొసూర్ మెయిన్ రోడ్డు, బెంగళూరు - 560068.

దిగువసంతకందారు అయిన **ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్** యొక్క అధీకృత అధికారిగా, సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్ ఆండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటి ఇంట్రస్ట్ యాక్ట్, 2002 క్రింద సెక్యూరిటీ ఇంట్రస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 3తో చదువుతూ సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలతో రుణగ్రహీతలను సదరు నోటీసు స్వీకరించిన తేది నుండి 60 రోజులలోపట దిగువ పేర్కొన్న మొత్తాన్ని తిరిగి చెల్లించవలసిందిగా కోరుతూ డిమాండ్ నోటీసులు జారీచేయడమైనది.
రుణగ్రహీతలు మొత్తం తిరిగి చెల్లించుటలో విఫలం చెందిన కారణంగా, ప్రధానంగా రుణగ్రహీత మరియు సాధారణ ప్రజలకు ఇందుమూలంగా నోటీసు ఇవ్వడమేమనగా, దిగువ పేర్కొన్న తేదిల ప్రకారం సదరు రూల్స్ యొక్క రూల్ 8తో చదువుతూ సదరు చట్టం యొక్క సెక్షన్ 13(4) క్రింద అతను/ఆమె అధికారాలు అధ్యాయనం చేస్తూ దిగువ వివరించిన ఆస్తి దిగువసంతకందారుడు స్వాధీనపరుచుకొన్నాడు. ప్రత్యేకంగా రుణగ్రహీత మరియు సాధారణ ప్రజలను హెచ్చరిండమేమనగా ఆస్తితో ఎలాంటి లావాదేవీలు జరుపరాదు మరియు ఏవైనా లావాదేవీలు జరుపదలచిన వారి ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్ చార్జ్‌కు లోబడి ఉండవలెను.

క్ర. సం.	రుణగ్రహీత పేరు / లోను ఖాతా సంఖ్య	ఆస్తి వివరణ / భౌతిక స్వాధీనతా తేది	డిమాండ్ నోటీసు తేది /డిమాండ్ నోటీసులో మొత్తం (రూ.)	శాఖ పేరు
1.	కెవిఎస్ ప్రసాద్ సీ ఫుడ్స్, కోసూరి మంజులా దేవి మరియు కోసూరి వెంకట శివ ప్రసాద్ / డో.నం.15-191, కొత్త డో.నం. 20-87 కోసూరి వారి పాలెం నిజాంపట్నం గుంటూరు ఆంధ్ర ప్రదేశ్, నిజాంపట్నం-522314 / 400105500125	గుంటూరు జిల్లా మరియు నిజాంపట్నం మండలం, భావాజీపాలెం గ్రామ పంచాయతీ యొక్క మూల్యాంకనం నం.3887, కొత్త డో.నం.20-87, డో.నం.134/3బి లో ఉన్న బేరింగ్ డో.నం.15/191 తో ఆస్తి మొత్తం ఆ భాగాలు మరియు పార్శిల్ బేరింగ్ ఆ రెసిడెన్షియల్ ఇంటి విస్తీర్ణం 400 చ.గ.లు. డాక్యుమెంట్ నం.1798/2006 లో ఉన్న హద్దులు మరియు ఆస్తి **హద్దులు : తూర్పు :** కోసూరి అర్జున్ రావుకు చెందిన ఆస్తి, పడమర : శంకర రోడ్డు మార్గం, ఉత్తరం : ఇమినిడి రంగరాజు మరియు ఇతరుల సైట్, దక్షిణం: కోసూరి అర్జున్ రావు సైట్. **భౌతిక స్వాధీనతా తేది : 14 ఫిబ్రవరి, 2025.**	November 29, 2022 Rs. 35,23,971.00/-	నిజాం పట్నం

పైన పేర్కొన్న రుణగ్రహీతలు(లు)/హామీదారులు(లు) మొత్తం తిరిగిచెల్లించుటకు ఒక 30 రోజుల నోటీసు ఇక్కడ ఇవ్వడమైనది, కావునా రూల్స్ 8 మరియు 9 ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 క్రింద నిబంధనల ప్రకారం, ఈ నోటీసు ప్రచురణ తేది నుండి 30 రోజుల గడువు తీరినాక తనఖా ఆస్తులు అమ్మబడును.

తేది : 15 ఫిబ్రవరి, 2025, ప్రదేశం : నిజాంపట్నం
అధీకృత సెక్రెటరీ
ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్ తరపున

కర్ణాటక బ్యాంక్ లిమిటెడ్
మీ కుటుంబ బ్యాంక్, భారతదేశం అంతటా
Celebrating 100 Years of Trust 1924

అస్సెట్ రికవరీ మేనేజ్‌మెంట్ బ్రాంచ్, 1వ అంతస్తు, ప్లాట్ నెం. 50, శ్రీనగర్ కాలనీ, రోడ్ నెం. 3, బంజారాహిల్స్, హైదరాబాద్-500073, తెలంగాణ రాష్ట్రం.
ఫోన్: 040-23755686/23745686
ఇ-మెయిల్: hyd.arm@ktkbank.com
వెబ్‌సైట్: www.karnatakabank.com
CIN: L85110KA1924PLC001128

స్థిరాస్తుల యొక్క అమ్మకపు ప్రకటన

స్థిరాస్తుల అమ్మకానికి 2002 నాటి సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నిబంధనలలోని నిబంధన 8(6) అంశాలతో చదువుకొనేలా 2002 నాటి సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ క్రింద ఇవ్వబడిన ఇ-వేలం అమ్మకం ప్రకటన.

రుణదాతకు మార్టిగేజి చేసిన/చార్జి చేసిన దిగువ వివరించిన స్థిరాస్తులను **కర్ణాటక బ్యాంక్ లిమిటెడ్,** అధీకృత అధికారిచే నిర్మాణాత్మకంగా స్వాధీనం చేసుకోబడినదని, సదరు ఆస్తులను రుణదాతచే **"ఎక్కడ ఉన్నది అక్కడే" "ఉన్నది ఉన్నట్లే" మరియు యదాతథం"** ప్రాతిపదికపై **20.03.2025** అమ్మకానికి తెలిపిన తేదీన విక్రయించబడునని దిగువ పేర్కొనబడిన ఋణగ్రహీతలు/ హామీదారులు/సహహామీదారులు బకాయిపడిన మొత్తాన్ని వసూలు చేయుటకై సదరు ఆస్తులు విక్రయించబడుచున్నవని సాధారణప్రజలకు మరియు ముఖ్యంగా ఋణగ్రహీత(లు) మరియు హామీదారు(లు)లకు ఇందుమూలముగా నోటీసు ఇవ్వడమైనది.

బ్రాంచ్: విజయవాడ మెయిన్ బ్రాంచ్ (0866-2562239 (జి), 2569098 (బిఎం), 9490793908 (బిఎం), 9573155630 (ఎబిఎం)

క్ర.సం. 1: ఋణగ్రహీతలు/తనఖాదారులు/హామీదారులు యొక్క పేరు & చిరునామా, నిర్మాణాత్మక స్వాధీనతా యొక్క తేది మరియు సెక్యూర్డ్ ఆస్తుల యొక్క వివరములు: **1) శ్రీమతి కూనప్‌రెడ్డి సాయి సంధ్య, భర్త శ్రీ కె.వి.వి. బాలాజీ, 2) శ్రీ కె.వి.వి. బాలాజీ, తండ్రి కె.వి.వి. మోహన రావ్, 3) శ్రీ కె.వి.వి. నాగరాజు, తండ్రి శ్రీ కె.వి.వి. మోహన రావ్ మరియు 4) శ్రీమతి ఎం. పావని, భర్త శ్రీ కె.వి.వి. నాగరాజు,** (1) మరియు (2) ల చిరునామా: డోర్ నెం. 74-6/6-3-70, పి.నెం. 160బి, వెలగపూడి, సత్యనారాయణ స్ట్రీట్, అయ్యప్ప నగర్, విజయవాడ-520007, కృష్ణా జిల్లా, ఆంధ్రప్రదేశ్ మరియు (3) మరియు (4) ల చిరునామా: డోర్ నెం. 74-6/6-2/1, సుగుణ టవర్స్, వీర సవార్కర్ రోడ్, పటమట, విజయవాడ-520007, కృష్ణా జిల్లా, ఆంధ్రప్రదేశ్. **నిర్మాణాత్మక స్వాధీనతా తేది: 05.12.2024. బకాయి మొత్తం: రూ. 44,15,136.86 (రూపాయలు నలభై నాలుగు లక్షల పదిహేను వేల నూట ముప్పై ఆరు మరియు పైసలు ఎనభై ఆరు మాత్రమే)** ఈ క్రింది విధంగా

స్వభావం & ఖాతా నెం.	రావలసిన బకాయి మొత్తం (రూ.)	వడ్డీ కలుపుకోవలసిన తేదీ నుండి
ఖాతా నెం. 7917001600255301	44,15,136.86	10.02.2025
మొత్తం	44,15,136.86	

స్థిరాస్తుల యొక్క వివరణ:
శ్రీమతి కూనప్‌రెడ్డి సాయి సంధ్య కి చెందిన ఆస్తి. కృష్ణా జిల్లా, పెనమలూరు మం॥, వైఎస్ఆర్ తాడిగడప గ్రా॥, మనోజ్ నగర్, సాయి బాబా టెంపుల్ దగ్గర, బిఎంపిఎస్ అపార్ట్‌మెంట్ రోడ్డు వద్ద ఎల్.పి. నెం. 29/2006, ఆర్.ఎస్. నెం. 88/7లో మొత్తం భూమి విస్తీర్ణము 638.88 చ॥గ॥లలో 63.88 చ॥గ॥ల అవిభాజ్యపు మరియు అనిర్దిష్టపు ఉమ్మడి వాటా కలిగిన ప్లాట్ నెంలు. 2, 3 & 4, "మారుతీ హైట్స్" అను భవనము నందు 100 చ॥అ॥ల కామన్ ఏరియా మరియు 100 చ॥అ॥ల కార్ పార్కింగ్‌తో కలిపి, 1253.89 చ॥అ॥ల ప్లింత్ ఏరియాతో నిర్మించబడిన 2వ అంతస్తులోని నివాస 3 బిహెచ్‌కె ఫ్లాట్ నెం. 302 యావదాస్తి. **డీడ్ ప్రకారం స్థలం సరిహద్దులు/వాస్తవ/ప్లాన్ ప్రకారం ఫ్లాట్ సరిహద్దులు: తూర్పు:** 40' వెడల్పు రోడ్డు- 57'-6"/కామన్ కారిడార్, స్టెప్స్ & లిఫ్ట్, **దక్షిణం:** 40' వెడల్పు రోడ్డు-100'-0"/ఖాళీ ప్రదేశం, **పడమర:** ప్లాట్ నెం. 1-57'-6"/ఖాళీ ప్రదేశం మరియు **ఉత్తరం:** కార్యనిర్వాహకుడి యొక్క మిగిలిన ఆస్తి-100'-0"/ఖాళీ ప్రదేశం. **లొకేషన్: అక్షాంశము & రేఖాంశము: 16.467925 & 80.698271.**

రిజర్వు ధర: రూ. 50,41,000.00 (రూపాయలు యాభై లక్షల నలభై ఒక్క వేలు మాత్రమే) (1% టిడిఎస్ కలుపుకొని)
ధరావత్తు: రూ. 5,04,100.00 (రూపాయలు ఐదు లక్షల నాలుగు వేల ఒక వంద మాత్రమే)

క్ర.సం. 2: ఋణగ్రహీతలు/తనఖాదారులు/హామీదారులు యొక్క పేరు & చిరునామా, నిర్మాణాత్మక స్వాధీనతా యొక్క తేది మరియు సెక్యూర్డ్ ఆస్తుల యొక్క వివరములు: **1) శ్రీ ఉషోదయ ఆఫ్‌సెట్ ప్రింటర్స్, ప్రతినిధిగా దాని భాగస్వాములు: (ఎ) శ్రీమతి తోట విజయలక్ష్మీ, (బి) శ్రీమతి ఉదయగిరి భాగ్యశ్రీ, (సి) శ్రీమతి ఇస్సాకు ధనుమజేశ్వరి, (డి) శ్రీమతి సూరకత్తుల అనురాధ,** డి.నెం. 26-3-105, పోస్ట్ ఆఫీస్ ఎదురుగా, గాంధీనగర్, విజయవాడ, కృష్ణా జిల్లా, ఆంధ్రప్రదేశ్-520003, **2) శ్రీమతి తోట విజయలక్ష్మీ, భర్త శ్రీ తోట శ్రీనివాస రావ్,** డి.నెం. 3-2006-8, పెదన గ్రా॥, కృష్ణా జిల్లా-521366, **3) శ్రీమతి ఉదయగిరి భాగ్యశ్రీ, భర్త శ్రీ మహేష్,** డి.నెం. 4-113, భావినేని స్ట్రీట్, పెనమలూరు గ్రా॥, విజయవాడ-520001. **4) శ్రీమతి ఇస్సాకు ధనుమజేశ్వరి, భర్త శ్రీ బాలాజీ,** డి.నెం. 4-28/4-9-11, టెనార్‌పేట, నందిపాటి జీవరత్నం స్ట్రీట్, విజయవాడ-520001, **5) శ్రీమతి సూరకత్తుల అనురాధ, భర్త శ్రీ ఎస్. నాగు,** డి.నెం. 5-6-3-7/2, వన్ టౌన్, పోతిన రాజగోపాల్ రావ్ స్ట్రీట్, విజయవాడ-520001, **6) శ్రీ తోట శ్రీనివాస రావ్,** [illegible] **నిర్మాణాత్మక స్వాధీనతా తేది: 05.12.2024. బకాయి మొత్తం: రూ. 32,26,840.52** [illegible]

స్వభావం & ఖాతా నెం.	రావలసిన బకాయి మొత్తం (రూ.)	వడ్డీ కలుపుకోవలసిన తేదీ నుండి
PSOD ఖాతా నెం. 7917000600201701	24,19,720.70	01.02.2025
PSTL ఖాతా నెం. 7917001800034801	8,07,119.82	11.02.2025
మొత్తం	32,26,840.52	

స్థిరాస్తుల యొక్క వివరణ:
[illegible] **లొకేషన్: అక్షాంశము & రేఖాంశము: 16.2575 & 81.1495.**

రిజర్వు ధర: రూ. 41,01,500.00 (రూపాయలు నలభై ఒక్క లక్ష ఒక వెయ్యి ఐదు వందలు మాత్రమే)
ధరావత్తు: రూ. 4,10,150.00 (రూపాయలు నాలుగు లక్షల పది వేల నూట యాభై మాత్రమే)

[illegible] **లొకేషన్: అక్షాంశము & రేఖాంశము: 16.2572 & 81.1509.**

రిజర్వు ధర: రూ. 9,80,000.00 (రూపాయలు తొమ్మిది లక్షల ఎనభై వేలు మాత్రమే)
ధరావత్తు: రూ. 98,000.00 (రూపాయలు తొంభై ఎనిమిది వేలు మాత్రమే)

[illegible] www.karnatakabank.com [illegible] "mortgaged assets for sale/Mega E Auction" [illegible] 20.03.2025 [illegible] www.auctionbazaar.com [illegible] contact@auctionbazaar.com, support@auctionbazaar.com [illegible]

తేది: 14.02.2025,
ప్రదేశం: హైదరాబాద్,
సం/- అధీకృత అధికారి,
కర్ణాటక బ్యాంక్ లిమిటెడ్

చివరి బంతికి గెలిచిన ఢిల్లీ

- ముంబయిపై రెండు వికెట్ల తేడాతో విజయం
- మహిళల ప్రీమియర్ లీగ్
- నేడు గుజరాత్‌తో తలపడనున్న యుపి



వడోధర: చివరి బంతి వరకు ఉత్కంఠభరితంగా సాగిన మ్యాచ్‌లో ఢిల్లీ క్యాపిటల్స్ సంచలన విజయం సాధించింది. ముంబయి మహిళలతో జరిగిన మ్యాచ్‌లో ఢిల్లీ జట్టు చివరి బంతికి 2పరుగులు చేసి గెలిచింది. టాస్ ఓడి తొలిగా బ్యాటింగ్‌కు దిగిన ముంబయి 19.1ఓవర్లలో 164పరుగులకు ఆలౌట్ కాగా.. అనంతరం ఢిల్లీ జట్టు 20ఓవర్లలో 8వికెట్లు కోల్పోయి 165పరుగులు చేసి విజయం సాధించింది.

తొలుత ఢిల్లీ బౌలర్లు సథర్లాండ్(3/34), శిఖా పాండే(2/14)కి తోడు క్యాప్సే, మిన్ను మణి ఒక్కో వికెట్‌తో రాణించి ముంబయి ఇండియన్స్‌ను కట్టడి చేశారు. దీంతో హర్మన్‌ప్రీత్ కౌర్ సారథ్యంలోని ముంబయి ఇండియన్స్ జట్టు 19.1ఓవర్లలో 164పరుగులకే కుప్పకూలింది. 156పరుగులకే ఆరు వికెట్లు కోల్పోయి పటిష్టంగా ఉన్న ముంబయి కేవలం 8పరుగుల వ్యవధిలో చివరి నాలుగు వికెట్లను కోల్పోయింది. ముంబయి బ్యాటర్ స్కీవర్ బ్రంట్(80నాటౌట్)గా నిలిచింది.

ఛేదనలో ఢిల్లీ ఓపెనర్ షెఫాలీ(43), నికి ప్రసాద్(35), బ్రైస్(21) బ్యాటింగ్‌లో రాణించారు. చివరి ఓవర్‌లో 9పరుగులు కావాల్సిన తరుణంలో తొలి బంతికి ఢిల్లీ బ్యాటర్ నికి ప్రసాద్ ఫోర్ కొట్టింది. ఆ తర్వాత బంతికి [illegible] మ్యాచ్ ఉత్కంఠకు దారితీసింది. ముంబయి బౌలర్లతో మాథ్యూస్, కెర్‌కు రెండేసి, ఇస్మాయిల్, బ్రంట్, సజనకు ఒక్కో వికెట్ దక్కాయి. ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ నికి ప్రసాద్‌కు దక్కింది.

స్కోర్‌బోర్డు...

ముంబయి ఇండియన్స్ మహిళల ఇన్నింగ్స్: యాస్తికా భాటియా (బి)శిఖా పాండే 11, మాథ్యూస్ (సి)లానింగ్ (బి)శిఖా పాండే 0, స్కీవర్ బ్రంట్ (నాటౌట్) 80, హర్మన్‌ప్రీత్ (సి)మిన్ను మణి 9, సజీవన్ సజన (సి)బ్రైస్ (బి)సథర్లాండ్ 1, అమన్‌జ్యోత్ కౌర్ (బి)క్యాప్సే 7, సంస్కృతి గుప్తా (సి)లానింగ్ (బి)మిన్ను మణి 2, కలిత (రనౌట్)షెఫాలీ/శిఖా పాండే 0, షికా ఇషాక్ (బి)సథర్లాండ్ 0, అదనం 11. (19.1ఓవర్లలో ఆలౌట్) 164పరుగులు. **వికెట్ల పతనం:** 1/1, 2/32, 3/105, 4/129, 5/133, 6/146, 7/156, 8/159, 9/160, 10/164 **బౌలింగ్:** శిఖా పాండే 4-0-14-2, అలీస్ క్యాప్సే 2-0-25-1, అరుంధతి 4-0-40-0, మిన్ను మణి 4-0-23-1, సథర్లాండ్ 3.1-0-34-3, రాధా 2-0-26-0.

ఢిల్లీ క్యాపిటల్స్ మహిళల ఇన్నింగ్స్: లానింగ్ (బి)ఇస్మాయిల్ 15, షెఫాలీ వర్మ (సి)అమన్‌జ్యోత్ కౌర్ (బి)మాథ్యూస్ 43, రోడ్రిగ్స్ (సి)హర్మన్ ప్రీత్ (బి)అమేలియా కెర్ 2, సథర్లాండ్ (బి)స్కీవర్ బ్రంట్ 13, క్యాప్సే (సి)ఇస్మాయిల్ (బి)కెర్ 16, నికి ప్రసాద్ (సి)కెర్ (బి)సజన 35, బ్రైస్ (సి)కలిత (బి)మాథ్యూస్ 21, శిఖా పాండే(రనౌట్) సజన/యాస్తికా 2, రాధా యాదవ్ (నాటౌట్) 9, అరుంధతి రెడ్డి(నాటౌట్) 2, అదనం 7. (20 ఓవర్లలో 8వికెట్ల నష్టానికి) 165పరుగులు. **వికెట్ల పతనం:** 1/60, 2/60, 3/66, 4/76, 5/109, 6/140, 7/147, 8/163 **బౌలింగ్:** ఇస్మాయిల్ 4-0-18-1, శిఖా ఇషాక్ 3-0-43-0, స్కీవర్ బ్రంట్ 4-0-38-1, మాథ్యూస్ 4-0-32-2, కెర్ 4-0-21-2, సజన 1-0-10-1.

జాతీయ రైఫిల్ అసోసియేషన్ కోచ్‌లుగా జస్పాల్, దీపాలి

న్యూఢిల్లీ: భారత మాజీ షూటర్లు జస్పాల్ రాణా, దీపాలి దేశ్‌పాండే జాతీయ రైఫిల్ అసోసియేషన్(ఎన్ఆర్ఎఐ)లో నూతన కోచ్‌లుగా నియమితులయ్యారు. వీరితోపాటు మాజీ అంతర్జాతీయ షూటర్లు పూజ ఘట్కర్, ప్రేమ్‌చంద్ తమాంగ్, అమరీందర్ చీమా, వర్షా థోమర్ కూడా ఎన్ఆర్ఏఐలో సహాయ కోచ్‌లుగా ఎన్నికయ్యారు. ఈమేరకు ఎన్ఆర్ఏఐ గవర్నింగ్ బాడీ శనివారం ఓ ప్రకటనలో ఈ విషయాన్ని వెల్లడించింది. పారిస్ ఒలింపిక్స్‌లో మను భాకర్ రెండు ఒలింపిక్ పతకాలు సాధించి రికార్డు నెలకొల్పడంలో జస్పాల్ రాణా కీలక పాత్ర పోషించారు. జూనియర్ జాతీయ కోచ్‌గా ఉన్న జస్పాల్ రాణా హై పెర్ఫార్మెన్స్ మేనేజర్‌గా బాధ్యతలు స్వీకరించనున్నారు. ఇక ద్రోణాచార్య అవార్డు గ్రహీత దీపాలి దేశ్‌పాండే కోచింగ్ ప్యానెల్‌లో హెడ్ కోచ్‌గా కొనసాగనున్నారు.

పంజాబ్ నేషనల్ బ్యాంక్ (భారత ప్రభుత్వ రంగ సంస్థ) ... విశ్వాసానికి మరో పేరు !

CIRCLE SASTRA CENTRE డి.నెం.9-35, కావూరి టవర్స్, 1వ అంతస్తు, కామయ్య తోపు సెంటర్, కానూరు, విజయవాడ - 520007, ఆంధ్రప్రదేశ్. E Mail: cs8332@pnb.co.in

డిమాండ్ నోటీసు (చర/స్థిరాస్తుల కొరకు)

ఈ దిగువ తెలిపిన ఋణగ్రహీతకు ఈ నోటీసు జారీ చేయబడినది : వారు బ్యాంకు నుండి పొందిన ఋణములను మరియు వడ్డీలను చెల్లించుటలో విఫలమైనందున సదరు ఖాతా నిరర్ధక ఖాతా (NPA)గా వర్గీకరించబడినది. కావున మీరు చివరిగా తెలిపిన చిరునామాకు సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం 2002 యొక్క సెక్షన్ 13(2) ప్రకారం నోటీసు జారీచేయబడినది. కానీ అది బట్వాడా కాకుండా తిరిగి వచ్చినది. కావున ఈ బహిరంగ ప్రకటన ద్వారా మీకు తెలియజేయడమైనది.

I) **ఋణగ్రహీత యొక్క పేరు మరియు చిరునామా:** మెస్సర్స్ శ్రీ రాఘవేంద్ర ఫుడ్ ఇండస్ట్రీ, ప్రాతినిధ్యం వహిస్తున్న **యజమానురాలు : శ్రీమతి చెన్నూరి ధనలక్ష్మి రావు,** భర్త : ఎన్.వి. దుర్గారావు సిహెచ్, **రిజిస్టర్డు ఆఫీస్ :** కాశీనాధపురం, ఇ.నెం.13-16, హనుమాన్ గుడి వెనుక వైపు, సీతా నగరం, తాడేపల్లి మండలం, గుంటూరు - 522501. **వేరొక చిరునామా:** మెస్సర్స్ శ్రీ రాఘవేంద్ర ఫుడ్ ఇండస్ట్రీ, ప్రాతినిధ్యం వహిస్తున్న **యజమానురాలు : శ్రీమతి చెన్నూరి ధనలక్ష్మి రావు,** భర్త : ఎన్.వి. దుర్గారావు సిహెచ్, **ఫ్యాక్టరీ చిరునామా:** ఇ.నెం.13-136, సీతా నగరం, తాడేపల్లి, గుంటూరు, ఆంధ్రప్రదేశ్ - 522501. **శ్రీమతి చెన్నూరి ధనలక్ష్మిరావు (యజమానురాలు),** భర్త : ఎన్.వి. దుర్గారావు సిహెచ్, ఇ.నెం.13-136, కాశీనాధపురం, హనుమాన్ గుడి, తాడేపల్లి, సీతానగరం, గుంటూరు - 522501. **వేరొక చిరునామా: శ్రీమతి చెన్నూరి ధనలక్ష్మిరావు (యజమానురాలు),** భర్త : ఎన్.వి. దుర్గారావు సిహెచ్, డోర్ నెం.54-7-25, షాప్ నెం.65,66, 4వ క్రాస్ రోడ్డు, జానకీ రామయ్య కాంప్లెక్స్, ఆటో నగర్, విజయవాడ, అర్బన్ గ్రామం, ఆంధ్రప్రదేశ్ - 520007. **శ్రీమతి కుంటముక్కల నిర్మల దేవి (హామీదారు),** భర్త : కుంటముక్కల గుణశేఖర నాయుడు, ఇ.నెం.16-228బి, పి/404, బాలాజీ ఎన్‌క్లేవ్, సత్య నారాయణ పురం, గుడివాడ కృష్ణాజిల్లా, ఆంధ్రప్రదేశ్ - 521301. **వేరొక చిరునామా: శ్రీమతి కుంటముక్కల నిర్మల దేవి (హామీదారు),** భర్త : కుంటముక్కల గుణశేఖర నాయుడు, ఆర్.ఎస్.నెం.187/2, డోర్ నెం.16/228, 229, 16వ వార్డు, ఫ్లాట్ నెం.404, 4వ అంతస్తు, బాలాజీ ఎన్‌క్లేవ్, సత్యనారాయణ పురం, గుడివాడ, కృష్ణాజిల్లా, ఆంధ్రప్రదేశ్ - 521301.

II) **లోన్ ఖాతా మరియు అకౌంట్ నెం: 2209208700000022 CCNIR - CC-PNB NIRMATA; 220920SG00000034 TLIMS - TL-MSME [SUBSIDY],** బ్రాంచి : **తాడేపల్లి (220920)**

III) **చెల్లించవలసిన బాకీ మొత్తము : తేది.09-02-2025** నాటికి **రూ.19,05,956.32** పై (అక్షరాల పంతొమ్మిది లక్షల ఐదు వేల తొమ్మిది వందల యాభై ఆరు రూపాయల ముప్పై రెండు పైసలు మాత్రమే) + తదుపరి వడ్డీ, వ్యయాలు, ఛార్జీలు, ఇతర ఖర్చులు మొదలైనవి.

IV) **డిమాండ్ నోటీసు తేది : 12-02-2025.** **ఎన్‌పిఏ తేది: 28-01-2025**

V) **ఆస్తి వివరములు: ఐటమ్ నెం.1 (హైపోథికేషన్‌లో ఉన్న చరాస్తులు):** హైపోథికేషన్‌లో ఉన్న వేర్వేరు మెటీరియల్స్ అనగా మ్యానుఫ్యాక్చరింగ్ మెటీరియల్, ఎక్స్ఛేంజబుల్ రా మెటీరియల్స్‌తో గల రా మెటీరియల్స్, ప్రోసెస్‌లోని స్టాక్స్, సెమి-ఫినిష్డ్ గూడ్స్, ఫినిష్డ్ గూడ్స్ (కొనుగోలు చేసిన పూర్తయిన వస్తువులతో సహా) మరియు బుక్ డెట్స్, మిగిలి ఉన్న డిక్రీలు, రావలసిన బకాయిలు, ప్రభుత్వ సబ్సిడీలు, క్లెయిమ్‌లు, బిల్ కాంట్రాక్ట్స్ మరియు ఇన్వెస్ట్‌మెంట్స్ మొ॥నవి. **ఐటమ్ నెం.2:** హైపోథికేషన్‌లో ఉన్న ప్లాంట్ & మెషినరీ (అనగా ఆటోమేటిక్ పల్సస్ ప్రోసెసింగ్ మెషీన్, ఎయిర్ కంప్రెసర్, 10 HP AFPS ప్యాకింగ్ మెషీన్, ఎస్.ఎస్. ఇంక్లెండ్ కన్వేయర్, వోల్టేజ్ స్టెబిలైజర్). **పార్ట్-2: రిజిష్టర్డు సేల్ డీడ్ నెం.784/2006, తేది.25.02.2006 మరియు రిజిష్టర్డు ఎమ్‌ఓడి నెం.2262/2022, తేది.03.03.2022** ప్రకారం **శ్రీమతి కుంటముక్కల నిర్మల దేవి, భర్త : కుంటముక్కల గుణ శేఖర్ నాయుడు గారి పేరున గల ఆస్తి : ఐటమ్ నెం.1:** కృష్ణాజిల్లా, గుడివాడ, కృష్ణా డిస్ట్రిక్ట్ రిజిస్ట్రేషన్, గుడివాడ సబ్ రిజిస్ట్రార్, గుడివాడ మున్సిపాలిటీ, సత్యనారాయణ పురం, సర్వే నెం.187/2, అసెస్మెంట్ నెం.20937, 20938, డోర్ నెం.16/228, 229, 16వ వార్డు నందు 1066 చ॥గ॥ల మొత్తంలో "బాలాజీ ఎన్‌క్లేవ్ అపార్ట్‌మెంట్" అను పేరు గల భవనం. **హద్దులు: తూర్పు :** 30 అ॥ల వెడల్పు మున్సిపల్ బజారు, **దక్షిణం :** తుమ్మల సుబ్రహ్మణ్యేశ్వర స్వామి గారి స్థలం కొంతమేర మరియు గంగుల కిశోర్ గారి స్థలం కొంతమేర, **పడమర :** జొన్నవిత్తుల ఆంజనేయ శాస్త్రి గారి స్థలం కొంతమేర మరియు తుమ్మల సుబ్రహ్మణ్యేశ్వర స్వామి గారి స్థలం కొంతమేర, **ఉత్తరం :** 40 అ॥ల వెడల్పు మున్సిపల్ రోడ్డు. **ఈ హద్దులలోని విస్తీర్ణం 1066 చ॥గ॥ల స్థలం, అందు 1/30వ వంత అవిభాజ్యపు, అనిర్దేశ్యపు ఉమ్మడి వాటా అనగా 33 చ॥గ॥లు లేదా 27.59 చ॥మీ॥ల స్థలం.**


ఐటమ్ నెం.2: పైన తెలిపిన ఐటమ్ నెం.1లోని కృష్ణాజిల్లా, గుడివాడ, సత్యనారాయణ పురం వద్ద [illegible]

పైన తెలిపిన ఋణగ్రహీత(లు) మరియు / లేదా వారి హామీదారు(లు) (వర్తించినచో)ను ఈ ప్రకటన ప్రచురణ తేది నుండి 60 దినములు లోగా బకాయి మొత్తమును చెల్లించవలసినదిగా కోరటమైనది. అట్లు చెల్లించని ఎడల, నోటీసు తేదీ నుండి 60 దినములు ముగిసిన తర్వాత సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం 2002 యొక్క 13వ విభాగంలోని (4)వ ఉప-విభాగం పరిధిలో తదుపరి చర్యలు చేపట్టబడతాయి.

చట్టం యొక్క సెక్షన్ 13 యొక్క సబ్ సెక్షన్ (8) నిబంధనల ప్రకారం ఋణగ్రహీత(లు)/హామీదారు(లు)/పార్ట్‌నర్ తమ తనఖా ఆస్తులను విడిపించుకోవడానికి ఉన్న కాలవ్యవధిని వినియోగించడమునకై శ్రద్ధ వహించవలెను.


తేది : 12-02-2025 సం/- చీఫ్ మేనేజర్ & అధీకృత అధికారి
ప్రదేశం : విజయవాడ పంజాబ్ నేషనల్ బ్యాంక్

24న 'కొల్లగొట్టినాదిరో' పాట విడుదల



పవన్ కళ్యాణ్, నిధి అగర్వాల్ కీలక పాత్రల్లో నటిస్తున్న చిత్రం 'హరి హర వీరమల్లు'. మొదట్లో 50 శాతం వరకూ క్రిష్ దర్శకత్వం వహించగా మిగిలిన భాగాన్ని జ్యోతికృష్ణ తెరకెక్కిస్తున్నారు. ఎఎం రత్నం సమర్పణలో ఎ.దయాకర్‌రావు నిర్మిస్తున్నారు. బాబిడియోల్ విలన్. ఇప్పటికే మొదటి పాటను చిత్ర యూనిట్ విడుదల చేసింది. రెండోపాట 'కొల్లగొట్టినాదిరో..' ఈనెల 24న విడుదల చేయనున్నట్లుగా ప్రేమికుల రోజు సందర్భంగా ప్రకటించింది. ఈ మేరకు పోస్టర్‌ను విడుదల చేసింది. పీరియాడిక్ యాక్షన్ డ్రామాగా తెరకెక్కుతున్న ఈ చిత్రంలో పవన్ యోధుడిగా కనిపించనున్నారు. పంచమి అనే యువరాణిగా నిధి కనువిందు చేయనుంది. రెండు భాగాలుగా ఈ సినిమా తెరకెక్కుతోంది. మొదటి పార్ట్ స్వార్డ్ వర్సెస్ స్పిరిట్ పేరుతో మార్చి 28న విడుదల చేయనున్నారు. ఎంఎం కీరవాణి సంగీతాన్ని అందిస్తున్నారు.

మ్యాజిక్ నుంచి 'డోంట్ నో వై' సాంగ్ విడుదల



జెర్సీ ఫేం గౌతమ్ తిన్ననూరి దర్శకత్వంలో మ్యాజిక్ సినిమాను సితార సంస్థ నిర్మిస్తోంది. ఈ మ్యూజికల్ డ్రామాలో పలువురు యువ నటీనటులు నటిస్తున్నారు. అనిరుధ్ రవిచందర్ స్వరకర్తగా వ్యవహరిస్తున్నారు. ప్రేమికుల దినోత్సవం సందర్భంగా ఈ చిత్రం నుంచి 'డోంట్ నో వై' అనే మొదటి గీతాన్ని విడుదల చేశారు. అనిరుధ్ రవిచంద్, ఐశ్వర్య సురేష్ కలిసి తెలుగు, తమిళ భాషల్లో ఈ గీతాన్ని ఆలపించారు. ఈ గీతానికి తెలుగులో కృష్ణకాంత్ సాహిత్యం అందించగా, తమిళంలో విఘ్నేష్ శివన్ సాహిత్యం అందించారు. తమ కళాశాల ఫెస్ట్‌కోసం సొంతంగా ఒక పాటను స్వరపర్చడానికి నలుగురు యువకులు చేసే ప్రయత్నం చుట్టూ ఈ కథ సాగుతుంది.

సరికొత్తగా నటించా : ఫణికుమార్



'మాస్, క్లాస్‌తోపాటు ఇలా అన్ని తరగతుల ప్రేక్షకులకు నచ్చేలా 'శివంగి'లో నటించా. సమాజంలో మన చుట్టూ జరిగే సంఘటనలను ప్రతిరూపంగా ఈ సినిమా ఉంటుంది. క్లాస్, మాస్ ఎలిమెంట్ల మేళవింపుతో ప్రేక్షకులను మెప్పించేలా సస్పెన్స్ థ్రిల్లర్‌గా మా చిత్రం ఉంటుంది. ఇందులో వెంకీగా నా పాత్ర ఆద్యంతం సరికొత్తగా సాగుతుంది. యాక్షన్, కామెడీ, హర్రర్ అంశాలు అందరినీ ఆకట్టుకునేలా తీర్చిదిద్దాం. ఓ పోలీలాఫీసర్ సతీమణి శివంగి. విలన్ శివంగి ప్యామిలీని చంపేస్తాడు. అది కళ్లారా ఆమె చూస్తుంది. ఆ తర్వాత ఆమె తన పగను ఎలా తీర్చుకుంటుందనే ఇతివృత్తంతో ఈ సినిమా తెరకెక్కింది' అని కథానాయకుడు ఫణికుమార్ బాందేపురపు అన్నారు. మూర్తి నంబర్ వన్, దివ్యశ్రీ, వెంకీ, రాజశ్రీ ప్రధాన పాత్రల్లో నటించిన నటించిన చిత్రం 'శివంగి'. ఈనెల 21న విడుదల సందర్భంగా చిత్ర యూనిట్ ప్రచార కార్యక్రమాలను ముమ్మరం చేసింది. రాష్ట్రంలోని అన్ని ప్రాంతాల్లో వివిధ రూపాల్లో ఇవి కొనసాగుతున్నాయి. కథ, డైలాగ్స్, దర్శకత్వం, నిర్మాత మూర్తి బాందేపురపు. శ్రీ స్వర్ణ వరల్డ్ మూవీస్ బ్యానర్‌పై బి.నాగవర్ధిని సమర్పణలో ఈ సినిమా తెరకెక్కింది.

ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్
గుంటూరు బ్రాంచ్ (బ్రాంచ్ కోడ్ -0028), 12-1-12, S V R'S ఎంపైర్, గ్రౌండ్ ఫ్లోర్, శనక్కాయల ఫ్యాక్టరీ, గుంటూరు, ఆంధ్రప్రదేశ్ - 522001. ఫోన్: 0863-2223997, E-Mail : iob0028@iob.in

స్థిరాస్తుల అమ్మకం కొరకు ఇ - వేలం బహిరంగ ప్రకటన

(సెక్యూరిటీ ఇంటరస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్ 8(6)లోని నిబంధనలతో చదువుకోవలసిన సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 క్రింద స్థిరాస్థుల అమ్మకము కొరకు ఇ-వేలం అమ్మకం ప్రకటన)

సెక్యూర్డ్ క్రెడిటార్ **ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్, గుంటూరు బ్రాంచ్** (సెక్యూర్డ్ క్రెడిటార్) వారికి దిగువ తెలిపిన ఋణగ్రహీతలు/తనఖాదారులు వారు **తేది:14-02-2025** నాటికి చెల్లించవలసిన బకాయి మొత్తము **రూ.1,33,25,034/-** (అక్షరాల ఒక కోటి ముప్పై మూడు లక్షల ఇరవై ఐదు వేల ముప్పై నాలుగు రూపాయలు మాత్రమే) + తదుపరి వడ్డీ, కాస్ట్స్ వసూలు కొరకు సెక్యూర్డ్ క్రెడిటార్ అయిన **ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్, గుంటూరు బ్రాంచ్** యొక్క అధీకృత అధికారి వారిచే **స్వాధీనత** పరుచుకోబడిన బ్యాంక్ తనఖా/అధీనంలో నున్న దిగువ వివరించిన స్థిరాస్తి **"ఎక్కడ ఎలా వున్నది అలానే" "ఏది ఎలా వుంటే అలానే"** మరియు **"అక్కడ ఏది ఉన్నదో అది"** పద్ధతి పై **తేది.20-03-2025న** విక్రయించబడునని యావన్మంది ప్రజానీకమునకు మరియు ప్రత్యేకంగా ఋణగ్రహీత(లు) మరియు హామీదారు(లు)కు ఇందుమూలముగా సూచించటమైనది.

సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎసెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 (2002 యొక్క నెం.54) క్రింద **బ్యాంకుకు తనఖా పెట్టిన స్థిరాస్థుల అమ్మకము.** ఇందుమూలంగా యావన్మందికి తెలియజేయునది ఏమనగా **ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్** అధీకృత అధికారి గారు దిగువ ఋణం సొమ్ము వసూలు కొరకు, బ్యాంకుకు రావలసిన బకాయిలు మరియు దిగువ తెలిపిన వడ్డీతో సహా రాబట్టుకొనుటకు దిగువ ఆస్తులను **"ఎక్కడ ఉన్నది అక్కడ అలాగే" & "ఏది ఉంటే అది"** అను పద్ధతిలో అమ్మకం చేసే హక్కుతో సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 లోని సెక్షన్ 13(2) ప్రకారం జారీచేసిన నోటీసును అనుసరించి స్వాధీనం చేసుకున్నారు. సదరు బకాయిలు మరియు రావలసిన సొమ్మును చెల్లించనందున, దిగువ సంతకందారు సదరు చట్టంలోని సెక్షన్ 13(4) ప్రకారం సంక్రమించిన అధికారములతో బ్యాంకుకు రావలసిన బకాయి సొమ్ములు మొత్తం రాబట్టుకొనుటకు సదరు ఆస్తి అమ్మకం చేయుటకు నిర్ణయించినారు. దిగువ సంతకందారు వెబ్‌పోర్టల్ https://baanknet.com నందు గల ఇ-వేలం ప్లాట్‌ఫారంపై సదరు అమ్మకంను నిర్వహించెదరు.

ఋణగ్రహీత పేరు మరియు చిరునామా: మెస్సర్స్ శ్రావణి కాటన్ ట్రేడర్స్, ప్రాతినిధ్యం వహిస్తున్న **ప్రొప్రయిటర్ : నార్నె మధుబాబు,** డి.నెం.8-215-4, అనంతవరప్పాడు రోడ్డు, ఏటుకూరు, గుంటూరు - 522017. **ప్రొప్రయిటర్ : శ్రీ నార్నె మధుబాబు,** పోతిన నారి, కారంచేడు మండలం, ప్రకాశం జిల్లా - 523190. **హామీదారు/తనఖాదారు : శ్రీ సోమిశెట్టి వెంకట సురేష్,** ఫ్లాట్ నెం.402, అలంకృత అపార్ట్‌మెంట్స్, 6/3, చంద్రమౌళి నగర్, గుంటూరు - 522006.

NPA తేది. 29.01.2023 **డిమాండ్ నోటీసు తేది : 31.01.2023**

డిమాండ్ నోటీసు నందు పేర్కొన్న బకాయి : తేది.31.01.2023 నాటికి రూ.1,02,67,542.25/- + తదుపరి వడ్డీ, కాస్ట్స్, ఇతర ఖర్చులు.

స్వాధీనత నోటీసు తేది: 13-09-2023

స్వాధీనత నోటీసు నందు పేర్కొన్న బకాయి: తేది.13.09.2023 నాటికి రూ.1,10,55,090.25/- + తదుపరి వడ్డీ, కాస్ట్స్, ఇతర ఖర్చులు.

స్థిరాస్తి వివరములు: ఆస్తి-1: ప్రకాశం జిల్లా, చీరాల మున్సిపాలిటీ మరియు మండలం, జై శంకర్ నగర్, సర్వే నెం.181/2, డోర్ నెం.1-50-54 వద్ద 275 చ॥గ॥ల నివాస స్థల విస్తీర్ణంలో పాత టైల్-రూఫ్ ఇంటితో గల యావత్తు ఆస్తి శ్రీ నార్నె మధుబాబు (ప్రొప్రయిటర్), తండ్రి : మస్తాన్‌రావు గారి పేరున కలదు. **హద్దులు : తూర్పు :** చక్రాల రవి కుమార్ గారి ఆస్తి, **పడమర :** ఎనుమల శ్యామల రాజు గారి ఆస్తి, **ఉత్తరం :** ఆసాది రామకృష్ణారెడ్డి గారి ఆస్తి, **దక్షిణం :** మున్సిపల్ రోడ్డు.

రిజర్వుధర: రూ.36,58,000/- ధరావత్తు ధర : రూ.3,66,000/- బిడ్ పెంపుదల మొత్తం: రూ.50,000/-

ఆస్తి-2: ప్రకాశం జిల్లా, చీరాల మున్సిపాలిటీ మరియు మండలం, సాంబశివ రావు & పద్మావతి నిలయం ఎదురుగా, అవతుధ స్వామి గుడి దగ్గర, ఫైర్ ఆఫీస్ గేటు రోడ్డు, ప్రకాశ్ నగర్ మెయిన్ రోడ్డు, జై శంకర్ నగర్, జియో ట్యాగ్ ప్రక్కన, డోర్ నెం.299, చీరాల సర్వే నెం.181/2 లోని డి.నెం.1-50-55 లజ్జ 247.7/9 చ॥గ॥ల విస్తీర్ణం గల నివాస స్థలం యావత్తు ఆస్తి శ్రీ నార్నె మధుబాబు (ప్రొప్రయిటర్), తండ్రి : మస్తాన్‌రావు గారి పేరున కలదు. **హద్దులు : తూర్పు :** చక్రాల రవి కుమార్ గారి ఆస్తి, **పడమర :** ఎనుమల శ్యామల రాజు గారి ఆస్తి, **ఉత్తరం :** ఆసాది రామకృష్ణారెడ్డి గారి ఆస్తి, **దక్షిణం :** మున్సిపల్ రోడ్డు.

రిజర్వుధర: రూ.32,96,000/- ధరావత్తు ధర : రూ.3,30,000/- బిడ్ పెంపుదల మొత్తం: రూ.50,000/-

వేలం తేది మరియు సమయం: తేది.20-03-2025, ఉ॥ 11.00 గం॥ల నుండి మ॥ 01.00 గం॥ల వరకు మరియు https://baanknet.com ప్లాట్‌ఫాం నందు వేలం పూర్తి అయ్యే వరకు ప్రతి 5 ని॥లకు ఒక సారి ఆటోటైమ్ ఎక్స్‌టెన్షన్ ఉండును.

ధరావత్తు చెల్లించువిధానం : ఆసక్తి గల బిడ్డర్లు / కొనుగోలుదారులు వారి మొబైల్ నెంబర్ మరియు ఇ-మెయిల్ ఐడి ఉపయోగించి **https://baanknet.com** పోర్టల్ నందు నమోదు చేసుకొనవలెను. తదుపరి అవసరమైన కెవైసి పత్రాలను అప్‌లోడ్ చేయవలసిందిగా కోరడమైనది. కెవైసి పత్రాలను ఇ-వేలం సర్వీస్ ప్రొవైడర్ ధృవీకరించిన తర్వాత (2 పని రోజులు పట్టవచ్చు), ఆసక్తి గల బిడ్డర్లు/ కొనుగోలుదారులు సదరు గ్లోబల్ ధరావత్తు వాలెట్ ఖాతా నందు ఆన్‌లైన్ విధానం ద్వారా ధరావత్తు మొత్తాన్ని **19-03-2025, సాయంత్రం 4.00** గంటలలోపు బదిలీ చేయవలెను. ఆసక్తి గల బిడ్డర్లు చెల్లుబాటు అయ్యే ఇ-మెయిల్ చిరునామాను కలిగి ఉండవలెను మరియు పైన పేర్కొన్న సర్వీస్ ప్రొవైడర్ యొక్క వెబ్‌సైట్ నందు లాగిన్ అవ్వడం ద్వారా వారి పేరు / ఖాతాను నమోదు చేసుకొనవలెను.

బ్యాంకుకు తెలిసిఉన్నంత వరకు ఎలాంటి జంఝాటములు (ఎన్‌కంబరెన్స్) : డిఆర్‌టి, విశాఖపట్నం నందు ఎస్ఏ నెం.523/2023 పెండింగ్‌లో ఉన్నది.

ఆస్తుల తనిఖీ తేది మరియు సమయం : తేది.05-03-2025 (వివరముల కొరకు బ్రాంచ్ వారిని సంప్రదించగలరు)

ఆన్‌లైన్ ద్వారా ధరావత్తుతో కలిపి బిడ్స్ సమర్పించుట: తేది:16-02-2025 నుండి

ఆన్‌లైన్ ద్వారా ధరావత్తుతో కలిపి బిడ్స్ దాఖలు చేయు చివరి తేది.19-03-2025, సా॥ 4.00 గం॥ల వరకు

* **ప్రభుత్వ స్థానిక పన్నులు (ఆస్తులకు సంబంధించిన స్థానిక పన్నులు, ప్రోపర్టీ టాక్స్, వాటర్, డ్రైనేజ్ నిర్వహణ ఛార్జీలు, ఎలక్ట్రికల్ బిల్స్ మొదలగునవి) పాల్గొనదలిచిన బిడ్డర్ల ద్వారా నిర్ధారించబడాలి. సఫలీకృతులైన బిడ్డరుదారులే భరించాలి.**

* **చట్టబద్ధ బకాయిలు కన్నా బ్యాంక్ బకాయిలకు ప్రాధాన్యత ఉంటుంది.**

అమ్మకం యొక్క సవివరమైన నియమ నిబంధనల కోసం, సర్వీస్ ప్రొవైడర్ యొక్క వెబ్‌సైట్ : **URL: https://baanknet.com** లేదా బ్యాంక్ వెబ్‌సైట్ : **www.iob.in** మరిన్ని వివరముల కొరకు : **బ్రాంచి మేనేజర్, ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్, గుంటూరు బ్రాంచ్, 12-1-12,, S V R's ఎంపైర్, గ్రౌండ్ ఫ్లోర్, శనక్కాయల ఫ్యాక్టరీ, గుంటూరు, ఆంధ్రప్రదేశ్ - 522001. ఫోన్: 0863-2223997** లేదా సర్వీస్ ప్రొవైడర్ : **M/s. Bank Asset Auction Network (BAANKNET), రిజిష్టర్డు ఆఫీస్ : యూనిట్ -1, 3వ ఫ్లోర్, VIOS కమర్షియల్ టవర్, వడాలా ట్రక్ టెర్మినల్ దగ్గర, వడాలా ఈస్ట్, ముంబయి - 400037, email: BAANKNET@psballiance.com (Website: https://baanknet.com)** (సంప్రదించవలసిన నెం.: **8291220220**, హెల్ప్ డెస్క్ పనిచేయు సమయం : **ఉ॥ 8.00 గం॥ల నుండి రా॥ 8.00 గం॥ల వరకు**) వారిని సంప్రదించగలరు.

గమనిక: డిఆర్‌టి, విశాఖపట్నం నందు ఎస్ఏ నెం.523/2023 పెండింగ్‌లో ఉన్నది.

తేది : 15-02-2025, ప్రదేశం : గుంటూరు సం/- అధీకృత అధికారి, ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్



ఎమోషనల్ థ్రిల్లర్‌గా 'డార్క్ నైట్' : వినాయక్

'ప్రస్తుతం థ్రిల్లర్ నేపథ్యంలో వస్తున్న సినిమాలను ప్రజలు బాగా ఆదరిస్తున్నారు. ముఖ్యంగా యువత బాగా చూస్తున్నారు. ఆ నేపథ్యంలో వచ్చిన 'డార్క్‌నైట్' చిత్రం టీజర్ బాగుంది. మా ప్రాంతం నుంచి వచ్చిన సురేష్‌రెడ్డి ఈ చిత్రంతో నిర్మాతగా పరిచయం కావటం సంతోషంగా ఉంది. ఈ సినిమా విజయంతో ఆయన మరిన్ని చిత్రాలు తీసి తెలుగు పరిశ్రమలో ప్రముఖ వ్యక్తిగా నిలబడాలని ఆశిస్తున్నా' అని ప్రముఖ దర్శకుడు వి.వి.వినాయక్ అన్నారు. కథానాయిక పూర్ణ ప్రధాన పాత్రలో నటించిన చిత్రం 'డార్క్‌నైట్'. జిఆర్ ఆదిత్య దర్శకత్వం వహించిన ఈ సినిమాలో విధార్థ్, త్రిగుణ్ (అదిత్ అరుణ్), సుభాశ్రీ రాయగురు, రమా ఇతర పాత్రలు పోషించారు. పటోళ్ల వెంకట్‌రెడ్డి సమర్పణలో సురేష్‌రెడ్డి కొవ్వూరి నిర్మించారు. టీజర్‌ను వీవీ వినాయక్ ఆవిష్కరించి మాట్లాడారు. సంగీతం మిస్కిన్, కెమెరా కార్తీక్ ముత్తుకుమార్.

మినీ థియేటర్లను ప్రోత్సహించాలి : సాయిపవన్



'రాష్ట్రంలో మినీ థియేటర్లను ప్రోత్సహించాలి. ఎందుకంటే ఇప్పటికే కొందరి గుప్పెట్లో సినిమా పరిశ్రమ, బుల్లితెర సిండికేట్ అయిపోయింది. అందువల్ల ప్రేక్షకులు నిలువు దోపిడీకి గురౌతున్నారు. దీనిని ప్రక్షాళన చేయకపోతే సినిమా పరిశ్రమకు పూర్వవైభవం రాదు. ఇప్పటికే మల్టీప్లెక్స్, సింగిల్ థియేటర్లలో సినిమా టిక్కెట్ల ధరలు ప్రేక్షకులు భరించలేనట్లుగా ఉంటున్నాయి. అదే మినీ థియేటర్లను ఏర్పాటుచేస్తే ధరలు తగ్గిపోయి సామాన్య ప్రజలు కూడా రూ.50కే బాల్కనీ టిక్కెట్టుతో సినిమాలు చూసేందుకు ఇష్టపడతారు. అందుకే రాష్ట్రప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా మినీ థియేటర్ల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలి. కోస్తాంధ్ర, ఉత్తరాంధ్ర, రాయలసీమల్లో సినిమా షూటింగ్‌లకు అనువైన ప్రదేశాలు ఉన్నాయి. సినిమా పరిశ్రమలో ప్రముఖులైన బి.నాగిరెడ్డి, కెవి రెడ్డి రాయలసీమకు చెందిన వారే. తిరుపతి, శ్రీశైలం, ఒంటిమిట్ట, శ్రీకాళహస్తిలోని ఆలయాలు ఉభయ తెలుగు రాష్ట్రాల్లో ఎంతో ప్రాముఖ్యత చెందాయి. పుట్టపర్తిలో శ్రీభగవాన్ సత్యసాయిబాబా ఆలయం, ఎయిర్‌పోర్టు, అనంతపురం, బుక్కపట్నం రిజర్వాయర్లు, లైపాక్షి షూటింగ్‌లకు అనుకూలమైన ప్రదేశాలుగా ఉన్నాయి. రాష్ట్రప్రభుత్వమే స్టూడియోలను నిర్మించటం ద్వారా రాష్ట్రంలో సినిమా పరిశ్రమ అభివృద్ధి చెందుతుంది. ఆ దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరుతున్నాం' అని దర్శకుడు సాయిపవన్ సుంకర అన్నారు. ఎస్‌పి క్రియేషన్ సంస్థ నిర్మాణంలో 'యమజాలీ లవ్‌మీ లైలా' సినిమా పనులు ఉగాది నుంచి ప్రారంభం కానున్నాయి. ఈ సందర్భంగా ఆయన పై విధంగా మాట్లాడారు.

స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
పుడిమడక బ్రాంచ్ (06527), పుడిమడక గ్రామం, అచ్యుతాపురం మండలం, అనకాపల్లి జిల్లా-531011.
ఇ-మెయిల్ : sbi.06527@sbi.co.in

అధీకబుత అధికారి : శ్రీ రవి కుమార్, ఫోన్ : 97051 43897 & బ్రాంచ్ మేనేజర్ : ఫోన్ నెం.95536 92929

ఇ-వేలం అమ్మకం ప్రకటన

సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 క్రింద బ్యాంకునకు తనఖా చేసిన స్థిరాస్తి అమ్మకము

SARFAESI చట్టం 2002 ప్రకారం సెక్షన్ 13(4) క్రింద దిగువ తెలిపిన ఆస్తి / ఆస్తులను **స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా** యొక్క అధీకృత అధికారి అయిన ఈ దిగువ సంతకందారు దిగువ తెలిపిన ఆస్తిని **లాంఛనాత్మకంగా స్వాధీనం** చేసుకున్నారు. బ్యాంకు బకాయిలు రాబట్టుకొనుటకు దిగువ తెలిపిన తనఖా పెట్టిన ఆస్తి / ఆస్తులు ఈ-వేలం (SARFAESI చట్టం 2002 క్రింద) **"ఎక్కడ ఉన్నది అక్కడే" మరియు "అక్కడ ఏమున్నదో అదే" మరియు "అక్కడ ఏది ఉన్నా సరే"** అను పద్ధతిపై నిర్వహించబడుతుందని సాధారణ ప్రజలకు ఇందుమూలముగా తెలియజేయడమైనది మరియు నియమ నిబంధనలు దిగువ తెలుపబడినవి.

ఋణగ్రహీత : శ్రీ ముప్వ వెంకట రమణ రెడ్డి, తండ్రి. శ్రీ ముప్వ రామ చంద్ర రెడ్డి, డి.నెం.28-76-4/10, ఫ్లాట్ నెం.బి-2, విజివిస్ గార్డెన్స్, శ్రీ గణేష్ నగర్, వడ్లపూడి, గాజువాక, విశాఖపట్నం. **మరియు : శ్రీ ముప్వ వెంకట రమణ రెడ్డి, తండ్రి. శ్రీ ముప్వ రామ చంద్ర రెడ్డి,** అసిస్టెంట్ జనరల్ మేనేజర్, "హిటెరో", హిటెరో డ్రగ్ లి., (యూనిట్-IX), ఎపిఐ, ప్లాట్ నెం.1, హిటెరో ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ లి., SEZN నరసాపురం (గ్రా), నక్కపల్లి మండలం, విశాఖపట్నం జిల్లా-531081. **మరియు : శ్రీ ముప్వ వెంకట రమణ రెడ్డి, తండ్రి. శ్రీ ముప్వ రామ చంద్ర రెడ్డి,** ఫ్లాట్ నెం. 58, (ఫేజ్-1), "పోర్టో", ఈదులపాక బొనంగి గ్రామం, పరవాడ మండలం, అనకాపల్లి జిల్లా-531021. **మరియు : శ్రీ ముప్వ వెంకట రమణ రెడ్డి, తండ్రి. శ్రీ ముప్వ రామ చంద్ర రెడ్డి,** డి.నెం.1-273, రెడ్ల బజార్, తుల్లూరు రోడ్డు దగ్గర, పెదపరిమి, గుంటూరు-522236. **(హౌసింగ్ లోన్ ఖాతా నెం.37554355904)**

ప్రస్తుత బకాయి : తేది.24.01.2025 నాటికి రూ.22,16,656/- (అక్షరాల ఇరవై రెండు లక్షల పదహారు వేల ఆరు వందల యాభై ఆరు రూపాయలు మాత్రమే) + **తేది.25.01.2025** నాటి నుండి వర్తించు తదుపరి వడ్డీ మరియు సర్ఫేసి సంబంధిత ఇతర ఛార్జీలు మొ॥వితో సహా కలిపి చెల్లించవలసినదిగా కోరడమైనది.

స్థిరాస్తి వివరములు : అనకాపల్లి రిజిస్ట్రేషన్ జిల్లా, లంకెలపాలెం సబ్-రిజిస్ట్రార్, పరవాడ మండలం, కొత్త గొర్లెవానిపాలెం పంచాయితీ, "పోర్టో" ఈదులపాక బొనంగి గ్రామం వద్ద గల సర్వే నెం. 334/20, 343/9 ప్రకారం ఆమోదిత వైడ్ VUDA ఎల్.పి.నెం.6 (VK PCRIP SDA) లే-అవుట్‌లోని ప్లాట్ నెం.58 (ఫేజ్-1) నందు విస్తీర్ణం 132 చ॥గ॥లు లేదా 110.37 చ॥మీ॥లులోని (గ్రౌండ్ ఫ్లోర్-631.53 చ॥అ॥లు) & (మొదటి అంతస్తు-530.65 చ॥అ॥లు) విస్తీర్ణం 1162.18 చ॥అ॥లుతో నివాసయోగ్యమైన డూప్లెక్స్ ఇల్లు **శ్రీ ముప్వ వెంకట రమణ రెడ్డి, తండ్రి. శ్రీ ముప్వ రామ చంద్ర రెడ్డి గారికి చెందిన (1) రిజిష్టర్డ్ అమ్మకం దస్తావేజు నెం. 3279/2010, తేది.12.11.2010 మరియు (2) రిజిష్టర్డ్ అమ్మకం దస్తావేజు నెం.506/2018, తేది.26.02.2018 & డిపాజిట్‌కి సంబంధించిన మెమొరండమ్ టైటిల్ డీడ్ దస్తావేజు నెం. 529/2018, తేది.26.02.2018** ప్రకారం **హద్దులు : తూర్పు :** 9.14 మీ॥ల వెడల్పు రోడ్డు, **దక్షిణం :** లే-అవుట్ ఓపెన్ స్పేస్, **పడమర :** లే-అవుట్ ఓపెన్ స్పేస్, **ఉత్తరం :** ప్లాట్ నెం.57. **కొలతలు : తూర్పు :** 27 అ॥లు లేదా 8.22 మీ॥లు, **దక్షిణం :** 44 అ॥లు లేదా 13.41 మీ॥లు, **పడమర :** 27 అ॥లు లేదా 8.22 మీ॥లు, **ఉత్తరం :** 44 అ॥లు లేదా 13.41 మీ॥లు.

రిజర్వు ధర : రూ.27,43,000/- ధరావత్తు : రూ.2,74,300/- బిడ్ పెంపుదల : రూ.10,000/-

ఇ-వేలం తేది : 18-03-2025 సమయం : ఉ॥ 11.00 గం॥ల నుండి సా॥ 04.00 గం॥ల వరకు

ఆస్తి తనిఖీ : తేది.16.02.2025 నుండి తేది.17.03.2025, ఉ॥ 11.00 గం॥ల నుండి సా॥ 04.00 గం॥ల వరకు

బయానా మరియు డాక్యుమెంట్లు దాఖలు చేయుటకు చివరి తేది మరియు సమయము : తేది.17.03.2025, సా॥ 05.00 గం॥ల వరకు

ఇ-వేలం యొక్క నియమ నిబంధనలు : 1) అమ్మకం యొక్క సవివరమైన నియమ నిబంధనల కొరకు, సెక్యూర్డ్ క్రెడిటార్స్ అయిన **స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా** యొక్క వెబ్‌సైట్: **www.sbi.co.in/web/sbi-in-the-news/auction-notices** లో ఏర్పాటు చేసిన లింక్‌ను రిఫర్ చేయండి. రిజిస్ట్రేషన్, ఇయండి, వేలం యొక్క వివరములు మొదలగు వాటి గురించి సర్వీసు ప్రొవైడర్ మెస్సర్స్ **PSB Alliance** యొక్క ఈ-వేలం పోర్టల్: **https://ebkray.in/eauction-psb/bidder-registration & https://ebkray.in & టోల్ ఫ్రీ ఫోన్ నెం.+91-8291220220, మెయిల్ ఐడి : support.ebkray@psballiance.com** ను సంప్రదించండి మరియు ఏదేని విచారణల కొరకు మరియు అమ్మకమునకు సంబంధించి తదుపరి వివరములకు, ఆసక్తి గల బిడ్డర్లు **భారతీయ స్టేట్ బ్యాంక్, పుడిమడక బ్రాంచ్ (06527), పుడిమడక గ్రామం, అచ్యుతాపురం మండలం, అనకాపల్లి జిల్లా-531011 మరియు మా రిసొల్యూషన్ ఏజెన్సీ : శ్రీ గుడుపు శంకర్, సెల్ నెం.90326 34306** నందు సంప్రదించవచ్చును. **2)** ఆస్తిని రిజిస్ట్రేషన్ చేసుకొనుటకు వర్తించే స్టాంపు డ్యూటీలు, బదిలీ ఛార్జీలు, ఫీజు వగైరా మరియు చట్టపరమైన/నాన్ స్టాట్యుటరీ బకాయిలు, పన్నులు, రేట్లు, ఎస్సెస్‌మెంట్ ఛార్జీలు, ఫీజులు వగైరా కొనుగోలుదారే భరించవలెను. **గమనిక :** ఆసక్తి గల బిడ్డర్లు ఇ-వేలం ముగిసేలోపు **PSB Alliance** నందు ప్రీ-బిడ్ ఇ.ఎమ్.డి **(Pre-Bid EMD)** జమచేయవలెను. ప్రీ-బిడ్ ఇ.ఎమ్.డి మొత్తము **PSB Alliance's** బ్యాంక్ అకౌంట్‌లో జమ అయిన సమాచారము వెబ్‌సైట్‌లో పొందుపరిచిన తరువాత మాత్రమే బిడ్డరు యొక్క "వాలెట్"లో చూపించబడుతుంది. బ్యాంకింగ్ ప్రకియలో ఇది జరగుటకు సమయము పట్టవచ్చు. కావున బిడ్డర్లు చివరి నిమిషంలో ఇబ్బందులు ఎదుర్కొనకుండా తమ ప్రీ-బిడ్ ఇ.ఎమ్.డి ను సాధ్యమైనంత త్వరగా జమచేసుకోవాలని సూచించటమైనది.

తేది : 15.02.2025, ప్రదేశం : అనకాపల్లి సం/- అధీకృత అధికారి, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

ఆదిత్య బిర్లా ఫైనాన్స్ లిమిటెడ్
ADITYA BIRLA CAPITAL PROTECTING INVESTING FINANCING ADVISING
రిజిస్టర్డు ఆఫీసు : ఇండియన్ రాయన్ కాంపౌండు, వెరవల్, గుజరాత్-362266
కార్పొరేట్ ఆఫీసు : 12వ అంతస్తు, ఆర్ టెక్ పార్క్, నిర్లాన్ కాంప్లెక్స్, హబ్ మాల్ దగ్గర, గొరేగామ్ (ఈస్ట్), ముంబయి-400063, ఎంహెచ్.

డిమాండ్ నోటీసు

(సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 (ది రూల్స్) యొక్క రూల్ 3తో చదవగలసెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ & ఎన్ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (ది చట్టం)లోని సెక్షన్ 13(2) క్రింద

క్రింది సంతకందారు **దిత్య బిర్లా ఫైనాన్స్ లిమిటెడ్ (ABFL)** యొక్క అధీకృత అధికారిగా, చట్టంలోని సెక్షన్ 13(2) క్రింద రూల్ 3తో చదవగల చట్టంలోని సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలతో మరియు చట్టం క్రింద సదరు నోటీసు స్వీకరణ తేది నుండి **60 రోజుల్లోపు** సంబంధిత నోటీసులో పేర్కొన్న మొత్తాలను తిరిగి చెల్లించమని దిగువ రుణగ్రహీతలను కోరుతూ డిమాండ్ నోటీసు జారీచేసియున్నారు. రుణగ్రహీత(లు) డిమాండ్ నోటీసు(ల) సేవలను తప్పించుకుంటున్నారని / తప్పిస్తున్నారని దిగువ సంతకందారు సహేతుకంగా విశ్వసిస్తారు, కాబట్టి నిబంధనల ప్రకారం అఫిక్స్ చేయడం మరియు ప్రచురించడం ద్వారా నోటీసు సేవ అమలు చేయబడుతుంది. డిమాండ్ నోటీసు(ల)లోని విషయాలు ఇక్కడ క్రింద సంగ్రహించబడ్డాయి :

పైన పేర్కొన్న వాటికి సంబంధించి, సంబంధిత నోటీసు/ల తేదీ నుండి **60 రోజులలోపు, ABFL** చెల్లించాలని పేర్కొన్న రుణగ్రహీత / చట్టపరమైన వారసుడు(లు) / చట్టపరమైన ప్రతినిధి(లు)కి మరోసారి నోటీసు ఇవ్వబడింది. క్రింద పేర్కొన్న వారి పేర్లకు వ్యతిరేకంగా, దిగువ కాలమ్ (డి)లో పేర్కొన్న తేదీల నుండి చెల్లింపు మరియు / లేదా రియలైజ్ అయ్యే తేదీ వరకు, రుణ ఒప్పందం మరియు ఇతర పత్రాలు / వ్రాతలతో చదవండి, ఏదైనా ఉంటే, పేర్కొన్న రుణగ్రహీత ద్వారా అమలుచేయబడింది. రుణం యొక్క బకాయి తిరిగి చెల్లించడానికి భద్రతగా, ఈ క్రింది సురక్షిత ఆస్తి(లు) వరుసగా పేర్కొన్న రుణగ్రహీత ద్వారా **ABFL**కి తనఖా పెట్టబడ్డాయి.

క్ర సం.	రుణగ్రహీతల పేరు మరియు చిరునామా	డిమాండ్ నోటీసు తేది & ఎన్‌పిఏ తేది
1.	**1) మెసర్స్ మూన్ లైట్ ఫుడ్ కోర్ట్,** దీని యజమాని అచ్చుకోల బ్రహ్మస్వాములు ద్వారా, **2) అచ్చుకోల బ్రహ్మస్వాములు, 3) అచ్చుకోల సాయి లక్ష్మీ త్రివేణి,** (తండ్రి అచ్చుకోల బ్రహ్మస్వాములు), **4) అచ్చుకోల సాల్ గోప కన్నా,** (తండ్రి అచ్చుకోల బ్రహ్మస్వాములు), **క్రమ సంఖ్య 1, 2, & 3 కోసం చిరునామా :** ఇంటి నెంబరు 35-471, అడ్డరోడ్ సెంటర్ పురుషోత్తపట్నం, చిలకలూరిపేట, హెచ్/ఓ పురుషోత్త పట్నం, గుంటూరు, ఆంధ్రప్రదేశ్-522616. **రుణ ఖాతా నెం.: ABGUNSTS000000578311**	11.02.2025 & 03.01.2025 **బాకీపడిన బకాయిల మొత్తం** Rs. 93,66,230.44 as on 09.01.2025

స్థిరాస్తికి సబంధించిన వివరణ

ఆస్తి నెం.1: షెడ్యూల్-ఏ : గుంటూరు జిల్లా, నరసరావుపేట రిజిస్ట్రేషన్ జిల్లా, చిలకలూరిపేట ఉపజిల్లా, చిలకలూరిపేట టౌన్, చిలకలూరిపేట మున్సిపల్ పరిమితుల్లో, పసుమర్రు గ్రామంలో 35వ బ్లాక్, డి.నెం.809/సి1, దీని విస్తీర్ణం 777.77 చ.గ.ల విస్తీర్ణపు స్థలం "కొమ్మినేని రెసిడెన్సీ" యొక్క మున్సిపల్ డోర్ నెం.35-471తో స్థలం మొత్తం భాగం. సరిహద్దులుగా ఉన్నాయి: **తూర్పు:** శ్రీ ఎ.పానకాలుకు చెందిన ఆస్తి-140'.0" **దక్షిణం:** చల్లా ఆంజనేయులుకు చెందిన ఆస్తి-50'.0", **పడమర:** ప్రభుత్వ డొంకా-140'.0" **ఉత్తరం:** కోటప్పకొండ రోడ్డు-50'.0" ఈ సరిహద్దుల లోపల 777.77 చ.గ.లు లేదా 653.33 చ.మీ.ల స్థలం ఉంది.

షెడ్యూల్-బి : సదరు "కొమ్మినేని రెసిడెనీ" యొక్క (ఉమ్మడి ఏరియాలు మరియు ఒక కార్‌పార్కింగ్ ఏరియాతో కలిపి) 960 చ.అ.ల ప్లింత్ ఏరియాతో రెండవ అంతస్తులోని నెం.3-బి తో పాటుగా కలదు మరియు పై 'ఏ' షెడ్యూలు ఆస్తిలోగల యాజమాని వాటాలోని సైట్ యొక్క 51.85 చ.గ.లు లేదా 43.35 చ.మీ.ల విస్తీర్ణపు విడదీయలేని మరియు పేర్కొనబడని భాగం మొత్తం. "ఎ" షెడ్యూల్ సైట్‌లోని పైన పేర్కొన్న వాటా సైట్ కోసం కేటాయించి నిర్మించబడింది మరియు దీని సరిహద్దులు: **తూర్పు:** ఉమ్మడి కారిడార్, **దక్షిణం:** లిఫ్ట్ మరియు ఒపెన్ టు స్కై, **పడమర:** గ్రౌండ్‌లో ఓపెన్ ఏరియా, **ఉత్తరం:** ఉమ్మడి మెట్లు మరియు ఉమ్మడి కారిడార్. ఈ సరిహద్దుల లోపల ఒకఫ్లాట్ నెం.3-బి, రెండవ అంతస్తులో అనగా సదరు "కొమ్మేనేని రెసిడెన్సీ" యొక్క స్టిల్ట్ మరియు గ్రౌండ్ మరియు అన్ని సౌకర్యాల తోపాటు దానిసాధారణ మరియు ఉమ్మడి హక్కులతో పాటు, ఈస్‌మెంట్, అనుబంధపు హక్కులు, మొ॥నవి, మరియు స్టిల్ట్ ఫ్లోర్ పార్కింగ్ ఏరియాలో ఒక కార్ పార్కింగ్ ఏరియా కేటాయింపుతో సహా.

ఆస్తి నెం.2: షెడ్యూల్-ఏ : గుంటూరు జిల్లా, నరసరావుపేట రిజిస్ట్రేషన్‌జిల్లా, చిలకలూరిపేట ఉపజిల్లా, చిలకలూరిపేట టౌన్, చిలకలూరిపేట మున్సిపల్ పరిమితుల్లో, పసుమర్రు గ్రామంలో 35వ బ్లాక్, డి.నెం.809/సి1, దీని విస్తీర్ణం 777.77చ.గ.ల విస్తీర్ణపు స్థలం "కొమ్మినేని రెసిడెన్సీ"యొక్క మున్సిపల్ డోర్ నెం.35-471తో స్థలం మొత్తం భాగం. సరిహద్దులుగా ఉన్నాయి: **తూర్పు:** శ్రీ ఎ.పానకాలుకు చెందిన ఆస్తి-140.'0" **దక్షిణం:** చల్లా ఆంజనేయులుకు చెందిన ఆస్తి-50'.0", **పడమర:** ప్రభుత్వ డొంకా-140'.0" **ఉత్తరం:** కోటప్పకొండ రోడ్డు-50'.0" ఈ సరిహద్దుల లోపల 777.77 చ.గ.లు లేదా 653.33 చ.మీ.ల స్థలం ఉంది.

షెడ్యూల్-బి: సదరు "కొమ్మినేని రెసిడెనీ" యొక్క (ఉమ్మడి ఏరియాలు మరియు ఒక కార్‌పార్కింగ్ ఏరియాతో కలిపి) 960 చ.అ.ల ప్లింత్ [illegible]

[illegible]

ప్రదేశం : గుంటూరు, ఆంధ్రప్రదేశ్ సం/- అధీకృత అధికారి
తేది : 16-02-2025 ఆదిత్య బిర్లా ఫైనాన్స్ లిమిటెడ్

ఎఫ్-35 విమానాలు కట్టబెట్టడమే ట్రంప్ లక్ష్యం



- పనికిమాలిన విమానాలని తెలిసినా మోడీ మొగ్గు
- మన అవసరాలకు పనికిరావంటున్న సైనిక నిపుణులు

న్యూఢిల్లీ : అత్యంత వ్యయభరితమైన ఐదవ తరానికి చెందిన ఎఫ్-35 యుద్ధ విమానాలను ఎలాగైనా భారత్‌కు కట్టబెట్టాలనే ఉద్ధేశ్యంతో అమెరికా అధ్యక్షులు డొనాల్డ్ ట్రంప్ ప్రభుత్వం వున్నట్లు కనిపిస్తోంది. ఇటీవలే ఈ యుద్ధ విమానాన్ని 'పనికిమాలిన, చెత్త డిజైన్' అంటూ ట్రంప్ సలహాదారు ఎలాన్ మస్క్ వ్యాఖ్యానించారు. ఈ మేరకు ఆయన ఎక్స్‌లో పోస్టు పెడుతూ చెత్తబుట్ట ఎమోజీని కూడా పంచుకున్నారు. సింగిల్ ఇంజను గల ఈ విమానం డిజైన్, నిర్మాణ బాధ్యతల రూపకర్తలను 'ఇడియట్' లుగా ముద్ర వేశారు. లాక్‌హీడ్ మార్టిన్ నిర్మించిన ఈ విమానాలు 2015లో అమెరికా మెరైన్ కార్ప్స్ సర్వీస్‌లో ప్రవేశించాయి. ఆ తర్వాత సంవత్సరానికి అమెరికా వైమానిక దళంలో చేరాయి. కాలం చెల్లిన విమానాలంటూ మస్క్ ముద్ర వేసిన ఈ విమానాలను మోడీ ప్రభుత్వం కొనుగోలు చేసేలా చూడడం ప్రస్తుతం ట్రంప్ ప్రభుత్వ లక్ష్యంగా వున్నట్లు కనబడుతోంది.

ప్రధాని మోడీ అమెరికాలో జరిపిన రెండు రోజుల పర్యటనపై స్వదేశంలో అనేక విమర్శలు తలెత్తుతున్నాయి. అమెరికాలో చట్టబద్ధమైన పత్రాలు లేకుండా నివసిస్తున్న భారతీయులను అత్యంత అమానుషమైన రీతిలో ట్రంప్ స్వదేశానికి పంపించడంపై ఇక్కడ సర్వత్రా విమర్శలు, ఖండనలు వచ్చాయి. ట్రంప్‌తో భేటీ సమయంలో దీని గురించి మోడీ ప్రస్తావిస్తారని అందరూ భావించారు, అది జరగలేదు, అలాగే అమెరికాలో ముడుపుల వ్యవహారంలో కేసులు నమోదైన గౌతమ్ అదానీ వ్యవహారాన్ని లేవనెత్తుతారని కూడా భావించారు. అదీ జరగలేదు. ఈ పర్యటన సారాంశాన్ని పరిశీలించినట్లైతే, అమెరికాలో అత్యంత చెత్త రికార్డు వున్న ఎఫ్-35 యుద్ధ విమానాలను ఎలాగైనా భారత్‌కు కట్టబెట్టడంతో పాటూ పెద్ద మొత్తంలో రక్షణ రంగ విక్రయాలు జరపాలని ట్రంప్ ప్రభుత్వం భావిస్తున్నట్లు కనబడుతోంది.

ప్రధాని మోడీ, ట్రంప్‌తో భేటీ అనంతరం సంయుక్త మీడియా సమావేశంలో ట్రంప్ మాట్లాడుతూ ఈ ఏడాది నుండి భారత్‌కు సైనిక విక్రయాలు పెంచనున్నట్లు ప్రకటించారు. అంతిమంగా ఎఫ్-35 స్టెల్త్ యుద్ధ విమానాలను కూడా అందచేయడానికి మార్గం సుగమం చేస్తున్నామని కూడా ఆ సమావేశంలో ప్రకటించారు. అయితే భారత వైమానిక దళానికి సుదీర్ఘకాలంగా అవసరమున్న 114 బహుముఖ యుద్ధ విమానాలు (ఎంఆర్ఎఫ్ఎ)ల్లో భాగంగా ఈ ఎఫ్-35లు వస్తాయా లేక వీటికోసం ప్రత్యేకంగా ఒప్పందం కుదుర్చుకుంటారా అనేది తెలియరాలేదు. వైట్‌హౌస్ కానీ అటు లాక్‌హీడ్ మార్టిన్ సంస్థ కానీ ట్రంప్ ప్రకటనపై ఎలాంటి వివరణ ఇవ్వలేదు. కానీ, భారత్‌కు అమెరికా నుండి వందల కోట్ల విలువ చేసే మిలటరీ విక్రయాలు పెరుగుతాయన్నది స్పష్టమైంది. ట్రంప్ సూచనాప్రాయంగా చెప్పినట్లుగా లాక్‌హీట్ మార్టిన్ సంస్థ గణనీయమైన సంఖ్యలో ఎఫ్-35 విమానాలను సరఫరా చేసే అవకాశముందని భావిస్తున్నారు. అవి కూడా ప్రభుత్వం నుండి ప్రభుత్వం మధ్య జరిగే విదేశీ మిలటరీ సేల్స్ (ఎఫ్ఎంఎస్) మార్గం ద్వారా జరిగేందుకు అవకాశాలు కనబడుతున్నాయి.

ఈ యుద్ధ విమానం, దాని అధునాతన వ్యవస్థల చుట్టూ గోప్యతను అధికంగా పాటిస్తున్న నేపథ్యంలో మోడీ ప్రభుత్వ విధానమైన ఆత్మ నిర్భర్ పాలసీలో భాగంగా సాంకేతిక పరిజ్ఞానం సరఫరా ద్వారా ఎఫ్-35 యుద్ధ విమానాలను దేశీయంగా నిర్మించే అవకాశాలు అసలు లేవనే చెప్పవచ్చు. కాగా ట్రంప్ ప్రకటన నేపథ్యంలో దీనిపై తలెత్తుతున్న పలు ప్రశ్నలకు విదేశాంగ కార్యదర్శి విక్రమ్ మిస్రి చాలా పేలవమైన సమాధానం ఇచ్చారు. ఎఫ్-35 విక్రయాలు ఇంకా ప్రతిపాదన దశలోనే వున్నాయన్నది ఆయన ఏకవాక్య సమాధానం. అంతకుమించి ఆయన వివరాలు ఇవ్వడానికి ఇష్టపడలేదు.

భారత వైమానిక దళ అవసరాలకు తగదు

ఒక్క మాటలో ఎఫ్-35 విమానాలు భారత వాయు సేనలో ఇమడలేవని, మన అవసరాలను అవి తీర్చలేవని మిలటరీ వ్యవహారాల విశ్లేషకుడు ఎయిర్ మార్షల్ వి.కె.జిమ్మీ భాటియా (రిటైర్డ్) వ్యాఖ్యానించారు. దీనికి తోడు, అమెరికా రక్షణ పరికరాలకు సంబంధించి మరీ ముఖ్యంగా యుద్ధ విమానాలకు సంబంధిచి చూసినట్లైతే వాటి నిర్వహణ, మోహరింపునకు సంబంధించి అనేకమైన షరతులు, ప్రోటోకాల్స్ వుంటాయని ఆయన చెప్పారు. 80 నుండి 115 మిలియన్ల డాలర్ల మధ్య ఒక్కో విమానం ధర వుంటుందని, అటువంటి వాటిని సమకూర్చుకోవడానికి బదులుగా దేశీయంగా ఐదవ తరం యుద్ధ విమానాలను అభివృద్ధిపరిచే ప్రక్రియను వేగిరపరచాల్సిన అవసరం వుందని ఆయన అభిప్రాయపడ్డారు.

గురుపత్వంత్ పన్నూ, గౌతమ్ అదానీ వ్యవహారం వంటి కొన్ని విషయాలు మోడీ ప్రస్తావించకుండా వుండేందుకే ట్రంప్ ప్రభుత్వం ఈ విమానాల విక్రయాల వ్యవహారం తెరపైకి తీసుకువచ్చిందని పేరు చెప్పడానికి ఇష్టపడని మరో ఐఎఎఫ్ సిబ్బంది వ్యాఖ్యానించారు.



కరత్‌కు జ్ఞాపికను అందజేస్తున్న డిఎంకె, వామపక్ష నేతలు

సిపిఎం మహాసభ ఏర్పాట్లను పరిశీలించిన కరత్

మదురై : భారత కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్టు (సిపిఎం) 24వ అఖిల భారత మహాసభ ఏర్పాట్లు తమిళనాడులోని మదురైలో చురుగ్గా జరుగుతున్నాయి. మదురైలోని తముక్కం కాన్ఫరెన్స్ హాలులో మహాసభ ప్రధాన వేదిక ఏర్పాట్లను సిపిఎం పొలిట్‌బ్యూరో సభ్యులు, కో ఆర్డినేటర్ ప్రకాశ్ కరత్ శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా అక్కడకు ముందుగానే వెళ్లిన డిఎంకె ఎంపి కనిమొజి, రాష్ట్ర మంత్రులు, నాయకులు కెఎన్ నెహ్రూ, చక్రభరణి, తంగం తిన్నరసు, కెకె ఎఎస్ఎస్ రామచంద్రన్, సెంథిల్ బాలాజీ, పి మూర్తి, అనితా రాధాకృష్ణన్ ఆయనకు స్వాగతం పలికారు. జ్ఞాపికలను అందజేసి సత్కరించారు. వచ్చే ఏప్రిల్ 2 - 6 తేదీల్లో సిపిఎం 24వ అఖిల భారత మహాసభ జరగనున్న సంగతి విదితమే.

ఇండియా ఫోరం కొనసాగాలి

- ఇండియా టుడే-సి ఓటర్ సర్వేలో వెల్లడి

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

కేంద్రంలో బిజెపి నేతృత్వంలోని ఎన్‌డిఎ ప్రభుత్వాన్ని ప్రభుత్వాన్ని గద్దె దింపడానికి తమిళనాడు నుంచి ఢిల్లీ వరకు వివిధ రాజకీయ పార్టీలతో జతకట్టిన 'ఇండియన్ నేషనల్ డెవలప్‌మెంటల్ ఇంక్లూజివ్ అలయన్స్ (ఇండియా)' ఫోరం ఇక ముందు కూడా కొనసాగాలని దేశ ప్రజలు ఆకాంక్షిస్తున్నారు. ఇండియా టుడే - సి ఓటర్ సంస్థలు సంయుక్తంగా చేపట్టిన 'మూడ్ ఆఫ్ ది నేషన్' సర్వేలో పలు ఆసక్తికర అంశాలు వెల్లడయ్యాయి. 2024లో ఎన్‌డిఎకు వ్యతిరేకంగా బరిలోకి దిగిన 'ఇండియా' పార్టీలు బిజెపికి ముచ్చెమటలు పట్టించిన సంగతి విదితమే. ఈ ఫోరం ప్రభావంతో బిజెపి సీట్లు తగ్గిపోవడంతో పాటు కేంద్రంలో మనుగడ సాగించాలంటే జెడియు, టిడిపి వంటి భాగస్వామ్యపక్షాలపై ఆధారపడాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఇదే విషయాన్ని ప్రస్తావించిన ప్రజలు ప్రజా వ్యతిరేక మోడీ సర్కార్ గద్దె దిగాలంటే 'ఇండియా' ఫోరం కొనసాగాల్సిందేనని ఆకాంక్షించారు. భిన్నాభిప్రాయాలను పక్కనపెట్టి, ఎన్‌డిఎను నిలువరించడానికి 'ఇండియా' కలిసి కట్టుగా పనిచేయాల్సిన పరిస్థితి నెలకొందని తెలిపారు. అయితే లోక్‌సభ ఎన్నికల్లో అనుకున్న ఫలితం రాకపోవడంతో ఆ తరువాత ఇండియా బ్లాక్‌లోని పార్టీలన్నీ ఎవరికి వారే అన్నట్టుగా వ్యవహరిస్తున్న సంగతి తెలిసిందే. చాలా రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల్లో వేర్వేరుగా ఎవరికి వారే అన్నట్లు పోటీ చేయడంతో బిజెపి లాభపడుతూవచ్చింది. దీంతో 'ఇండియా' మనుగడపైనే నీలి నీడలు కమ్ముకున్న నేపథ్యంలో దేశ ప్రజలు దాని మనుగడ చాలా అవసరమని పేర్కొనడం గమనార్హం. ఇండియా టుడే - సి ఓటర్ తమ సర్వేలో భాగంగా ఈ ఏడాది జనవరి 2 నుంచి ఫిబ్రవరి 9 వరకు 1,25,123 మంది ఓటర్లను కలిసి అభిప్రాయాలు స్వీకరించారు. సర్వేలో పాల్గొన్న వారిలో 65 శాతం మంది ప్రతిపక్ష పార్టీలన్నీ కలిసి 'ఇండియా'గా కొనసాగాలని సూచించారు. కేవలం 26 శాతం మంది ఆ బ్లాక్ అనవసరమని పేర్కొన్నారు. అలాగే 'ఇండియా' ఫోరానికి కాంగ్రెస్ సీనియర్ నాయకులు రాహుల్ గాంధీ నాయకత్వం వహించాలని 24 శాతం మంది కోరారు. ఆ తర్వాత స్థానంలో పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ 'ఇండియా'కు నాయకత్వం వహిస్తే బావుంటుందని 14 శాతం మంది పేర్కొన్నారు. ఆప్ అధినేత అరవింద్ కేజ్రివాల్ (9 శాతం), సమాజ్‌వాదీ పార్టీ నేత అఖిలేష్ యాదవ్ (6 శాతం) తదుపరి స్థానాల్లో నిలిచారు.

ఫెడరల్ ఉద్యోగులపై వేటు

- ట్రంప్, మస్క్ నిర్ణయంతో రోడ్డున పడ్డ 10వేల మంది

వాషింగ్టన్: అమెరికా అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత డోనాల్డ్ ట్రంప్ పలు వివాదాస్పద, కఠిన నిర్ణయాలు తీసుకుంటున్నారు. తాజాగా ట్రంప్, పారిశ్రామికవేత్త ఎలాన్ మస్క్ సంయుక్తంగా చేపట్టిన నిర్ణయం భారీ పరిణామాలకు దారి తీసింది. ప్రస్తుతం 10,000 మంది ఫెడరల్ ఉద్యోగులపై వేటు వేశారు. ఇది అనేక రంగాలపై ప్రభావం చూపనుంది. అమెరికాలో 23 లక్షల మంది ఫెడరల్ ఉద్యోగుల సంఖ్యను తగ్గించటానికి తీసుకున్న పెద్ద అడుగు అని భావిస్తున్నారు. గురు, శుక్రవారాల్లో 9,500 మందిని తొలగించారు. అంతర్గత వ్యవహారాల శాఖ అత్యధికంగా 2,300 మందిపై వేటు వేశారు. ఇంధన శాఖలోనూ 1,200 నుంచి 2,000 మందిని తొలగించారు. వ్యవసాయ శాఖలో 3,400 మంది ఉద్యోగులను ఇంటికి పంపారు. మరో 75,000 మంది ఉద్యోగులకు 'కొనుగోలు' ఆప్షన్‌ను ఇవ్వాలని నిర్ణయించారు. కొనుగోలు ఆప్షన్ అనేది ఉద్యోగులు రాజీనామా చేయడానికి ముందుగా కొన్ని నెలల జీతం అందుకుంటూ, తమ ఉద్యోగాల నుంచి బయటపడే ప్రక్రియ. ఈ ఏడాది చివర్లో ఈ ఉద్యోగులు తమ రాజీనామాలను సమర్పిస్తారని అంగీకరించారు.

దీనివల్ల హోంల్యాండ్ సెక్యూరిటీ, నేషనల్ న్యూక్లియర్ సెక్యూరిటీ అడ్మినిస్ట్రేషన్ (ఎన్ఎన్ఎస్ఏ) వంటి బడా ఫెడరల్ ఏజెన్సీలపై పెద్ద ప్రభావం పడనుందని సంబంధిత రంగాల నిపుణులు పేర్కొంటున్నారు.

దేశం మోసం చేసింది : ఉద్యోగుల ఆవేదన

ఇతర దేశాల ప్రజలతో పాటు సొంత ప్రజలను కూడా అమెరికా మోసగిస్తోందని ఉద్యోగం కోల్పోయిన వారు ఆవేదన వ్యక్తం చేశారు. కొంతమంది ఉద్యోగులు తమ ఉద్యోగాల తొలగింపుపై దిగ్భ్రాంతికి గురయ్యారు. 17 ఏండ్ల పాటు రక్షణ శాఖలో పనిచేసిన నిక్ గియోయా మాట్లాడుతూ.. "నా దేశం కోసం నేను చాలా చేశాను. కానీ ఇప్పుడు నా దేశం నాకు మోసం చేసినట్టు అనిపిస్తున్నది" అని చెప్పారు.

యుఎన్ఐఎఫ్ఐఎల్ కమాండర్‌పై దాడికి లెబనాన్ ఖండన

బీరూట్ : శుక్రవారం బీరూట్‌లో లెబనాన్‌లోని ఐక్యరాజ్యసమితి అంతర్గత బలగం (యుఎన్ఐఎఫ్ఐఎల్) కాన్వాయ్‌పై దాడి జరిగింది. ఈ దాడిలో యుఎన్ఐఎఫ్ఐఎల్ డిప్యూటీ ఫోర్స్ కమాండర్‌కి గాయాలయ్యాయి. ఐక్యరాజ్యసమితి అంతర్గత బలగాల్ని బీరూట్ విమానాశ్రయానికి తీసుకువెళుతున్న సమయంలో ఈ దాడి జరిగినట్లు యుఎన్ఐఎఫ్ఐఎల్ విడుదల చేసిన ప్రకటన పేర్కొంది. దక్షిణ లెబనాన్‌లో భద్రతను పునరుద్ధరించడానికి పనిచేస్తున్న శాంతి పరిరక్షకులపై ఇలాంటి దాడి జరగడం దిగ్భ్రాంతికి గురిచేసిందని ఆ ప్రకటన పేర్కొంది. అయితే ఈ దాడిని లెబనాన్ అధ్యక్షుడు జోసెఫ్ ఔన్ శనివారం ఖండించారు. దేశాన్ని అస్థిరపరిచేందుకు ఎవరైనా ప్రయత్నిస్తే భద్రతా బలగాలు సహించబోవని రాష్ట్రపతి కార్యాలయం విడుదల చేసిన ప్రకటన పేర్కొంది.

యూరప్ సాయుధ బలగాలు ఏర్పాటు అవశ్యం

- మ్యునిచ్ భద్రతా సదస్సులో జెలెన్‌స్కీ వ్యాఖ్యలు

మ్యునిచ్ : యూరప్ సాయుధ బలగాలను ఏర్పాటు చేసేందుకు సమయం ఆసన్నమైందని ఉక్రెయిన్ అధ్యక్షుడు వ్లాదిమిర్ జెలెన్‌స్కీ శనివారం వ్యాఖ్యానించారు. మ్యునిచ్‌లో జరుగుతున్న 61వ మ్యునిచ్ భద్రతా సదస్సులో ఆయన ప్రసంగించారు. తమకు ముప్పు కలిగించే అంశాలపై అమెరికా, యూరప్‌కు నో చెప్పే అవకాశం వుందనడాన్ని యూరప్ తోసిపుచ్చలేదని జెలెన్‌స్కీ పేర్కొన్నారు. అయితే యూరప్ స్వంతంగా మిలటరీ కలిగివుండాల్సిన అవసరాన్ని గుర్తించి అనేకమంది నేతలు చాలా కాలం క్రితమే మాట్లాడారన్నారు. ఇప్పుడు ఆ సమయం ఆసన్నమైందని తాను విశ్వసిస్తున్నానని జెలెన్‌స్కీ సదస్సులో చెప్పారు. యూరప్ సాయుధ దళాలను ఏర్పాటు చేయాల్సి వుందన్నారు. రష్యాతో ఏ చర్చలు జరపాలన్నా ముందు తమ దేశానికి భద్రతాపరమైన హామీలు కావాలని జెలెన్‌స్కీ స్పష్టం చేశారు. శుక్రవారం అమెరికా ఉపాధ్యక్షుడు వాన్స్‌తో భేటీ కావడానికి ముందుగా ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు.

బయటివారి జోక్యం అనవసరం

అంతకుముందు ప్రజాస్వామ్యం పట్ల యురోపియన్ నేతల వైఖరిపై అమెరికా ఉపాధ్యక్షుడు జెడి వాన్స్ విమర్శనాత్మక వ్యాఖ్యలు చేసిన నేపథ్యంలో జర్మనీ ఛాన్సలర్ ఓల్ఫ్ షుల్జ్ తీవ్రంగా స్పందించారు. తమ ప్రజాస్వామ్యంలో జోక్యం చేసుకునేవారిని ఆమోదించలేమని తేల్చి చెప్పారు.

యుపిలో ఘోర రోడ్డు ప్రమాదం

- పది మంది మృతి.. 19 మందికి తీవ్ర గాయాలు
- కుంభమేళాకు వెళ్తుండగా ఘటన

లక్నో : ఉత్తరప్రదేశ్‌లో ఘోర రోడ్డు ప్రమాద ఘటన చోటుచేసుకున్నది. మీర్జాపుర్-ప్రయాగ్‌రాజ్ రహదారిపై బొలెరో వాహనం బస్సును ఢీకొన్న ప్రమాదంలో దాదాపు 10 మంది యాత్రికులు మరణించారు. ఈ ఘటనలో మరో 19 మంది తీవ్రంగా గాయడినట్లు సమాచారం. వీరంతా కుంభమేళాకు వెళ్తున్న సమయంలోనే ప్రమాదం జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మీర్జాపుర్-ప్రయాగ్‌రాజ్ జాతీయ రహదారిపై కుంభమేళాకు యాత్రికులతో వెళ్తున్న బొలెరో వాహనం ఓ ట్రావెల్ బస్సును ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో పది మంది అడికక్కడే మృతిచెందారు. మరో 19 మంది తీవ్రంగా గాయపడ్డారు. మృతులందరూ ఛత్తీస్‌గఢ్‌లోని కోర్బా జిల్లాకు చెందినవారిగా అధికారులు గుర్తించారు. అర్ధరాత్రి రెండు గంటల సమయంలో మేజా సమీపంలో ఈ ప్రమాదం జరిగినట్టు పోలీసులు వెల్లడించారు. అతి వేగంగా వచ్చిన బొలెరో బస్సును ఢీకొట్టింది. ఈ ఘటనలో బొలెరో వాహనం నుజ్జునుజ్జయింది. మరణించిన భక్తులందరూ బొలెరోలో ప్రయాణిస్తున్నవారేనని పోలీసులు తెలిపారు.

కొండా ఉయ్యాలో.. కోనా ఉయ్యాలో!

(మొదటి పేజీ తరువాయి)

గేమ్ ఛేంజర్ కానుందని ఆయన చెప్పారు. ఈ మేరకు సామాజిక మాధ్యమాల్లో ఆయన పోస్టు చేశారు. కాగా ప్రారంభోత్సవ కార్యాక్రమానికి రాష్ట్ర ప్రజా పనుల శాఖ మంత్రి పిఎ మహ్మద్ రియాజ్ నేతృత్వం వహించారు. ఈ సందర్భంగా రియాజ్ మాట్లాడుతూ హిల్ హైవే పూర్తి చేయలేరంటూ అనేక రకాలుగా అవహేళనలు ఎదురైనా.. అకుంఠిత దీక్షతో ప్రాజెక్టును రాష్ట్ర ప్రభుత్వం ముందుకు తీసుకెళ్తోందని చెప్పారు. కొండ ప్రాంతాలను కలుపుతూ ఏ రాష్ట్రానికి కూడా తన సొంత హైవే లేదని, కేరళకే ఈ ఖ్యాతి దక్కుతుందని ఆయన అన్నారు. స్థానిక ఎమ్మెల్యే లింటో జోసెఫ్; మాజీ ఎమ్మెల్యే జార్జ్ ఎం థామస్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ మార్గాన్ని ఉరలుంగల్ లేబర్ కాంట్రాక్టర్స్ కార్పొరేషన్ సొసైటీ నిర్మించడం విశేషం.

కొండ ప్రాంతాల్లో నివసించేవారికి అత్యంత సౌలభ్యమైన రహదారి అందుబాటులోకి రావడంతో స్థానిక ప్రజలు హర్షాతిరేకాలు వ్యక్తం చేస్తున్నారు. కోజికోడ్‌లోని కొండన్‌చెరి నుంచి కక్కదంపొయిలి వరకు నెల్లిపొయిలి, పుల్లూరంపర, పొన్నన్‌కాయం, పొన్నక్కల్, కూడరన్హి, కూంబర మీదుగా 34.76 కిలోమీటర్ల మేర నిర్మించిన ఈ తొలి దశ మార్గంలో రెండు వంతెనలు, 84 కల్వర్టులు, 42 కిలోమీటర్ల డ్రైన్లు, బస్సు స్టాఫ్‌లు, ఇంటర్ లాక్డ్ ఫుట్‌పాత్‌లతో పాటు ప్రధాన పట్టణాల్లో వీధి దీపాలు కూడా ఏర్పాటు చేశారు.

ముగ్గురు ఇజ్రాయిల్ బందీలకు హమాస్ విముక్తి

(మొదటి పేజీ తరువాయి)

అప్పగించగానే టెల్ అవీవ్‌లోని బందీల స్క్వేర్ వద్ద హర్షాతిరేకాలు వ్యక్తమయ్యాయి. బందీల విడుదలకు ప్రతిగా ఇజ్రాయిల్ 369మంది పాలస్తీనా ఖైదీలను విడుదల చేసింది. వీరిలో 36మంది యావజ్జీవ శిక్ష పడిన వారు వున్నారు. మొదటి బ్యాచ్‌లో వారిని తీసుకుని బస్సు ఆక్రమిత వెస్ట్ బ్యాంక్‌లోని బెటునియా పట్టణానికి చేరుకోగానే ఖైదీల బంధువులు, మద్దతుదారులతో ఆ ప్రాంతమంతా నిండిపోయింది. భావోద్వేగ వాతావరణం నెలకొంది. వారిలో నలుగురిని మాత్రం వెంటనే వైద్య చికిత్స కోసం ఆస్పత్రికి తీసుకెళ్ళాల్సి వచ్చింది. జనవరి 19న అమల్లోకి వచ్చిన ఈ కాల్పుల విరమణ ఒప్పందంలో భాగంగా బందీలను విడుదల చేయడం ఇది ఆరవ విడత. వీరు కాకుండా ఇంతకు ముందు వరకు 21బందీలు విడుదల కాగా, 730మందికి పైగా పాలస్తీనా ఖైదీలు విముక్తులయ్యారు.

2016-25 మధ్య అమెరికాకు మోడీ సర్కార్ జీ హుజూర్ అన్న సందర్భాలు

2016
వార్షిక నేషనల్ డిఫెన్స్ ఆథరైజేషన్ యాక్ట్‌లో భారత్‌ను మేజర్ డిఫెన్స్ పార్ట్నర్‌గా గుర్తించారు. ఇది భారత్‌కు ఆయుధాల అమ్మకాన్ని వేగవంతం చేస్తుంది.

2017
ఎనిమిదేండ్ల నిష్క్రియాత్మకత తర్వాత క్వాడ్(క్వాడ్రిలాటరల్ సెక్యూరిటీ డైలాగ్) పునరుద్ధరణకు దారి తీసేలా యూఎస్, జపాన్, ఇండియా, ఆస్ట్రేలియాలు మధ్య మనీలాలో చర్చలు జరిగాయి. పసిఫిక్‌లో చైనా ప్రభావాన్ని ఎదుర్కోవటానికి క్వాడ్ అనే ఒక మిలిటరీ కోఆపరేషన్ ఇనిషియేటివ్ ఏర్పాటైంది.

2018
హిందూ, పసిఫిక్ మహాసముద్రాల కనెక్టివిటీ పెరుగుదలను గుర్తిస్తూ యూఎస్ పసిఫిక్ కమాండ్ (యూఎస్‌పీఏసీఓఎం) ను యూఎస్ ఇండో పసిఫిక్ కమాండ్ (యూఎస్ఐఎన్‌డీపీఏసీఓఎం)గా పేరు మారుస్తున్నట్టు మే 30న యూఎస్ డిఫెన్స్ సెక్రెటరీ జేమ్స్ మాట్టీస్ ప్రకటించారు. ఆసియాపై ఒక వ్యూహాత్మక చర్యలో భాగంగా భారత్‌ను ఆకర్షించేందుకు అమెరికా ఇలా చేసిందన్నది నిపుణుల విశ్లేషణ.

2019
భారత్-పాక్‌ల మధ్య సరిహద్దు ఘర్షణలు చర్చనీయాంశంగా మారాయి. యూఎస్‌తో పాటు ఇతర దేశాల నుంచి ఈరెండు దేశాలకు దశాబ్దాలుగా జరుగుతున్న ఆయుధ వాణిజ్య ప్రభావం ప్రపంచ దృష్టిని ఆకర్షించింది. అదే ఏడాది జమ్మూకాశ్మీర్ ప్రత్యేక హోదాను మోడీ సర్కారు రద్దు చేసి.. పాక్‌తో ఘర్షణ వాతావరణాన్ని సృష్టించింది. పెద్ద ఎత్తున ఆర్మీని దించింది. ఆ ప్రాంతంలో ఇంటర్నెట్ షట్‌డౌన్‌ను విధించింది. ఫోన్ సర్వీసులను నిలిపివేసింది.

2020
ఫిబ్రవరి 25 భారత ప్రధాని మోడీతో న్యూఢిల్లీలో పర్యటించిన అప్పటి అమెరికా అధ్యక్షుడు 3 బిలియన్ డాలర్ల విలువైన ఆయుధ ఒప్పందాలను ప్రకటించారు. 2017-20 మధ్య భారత్‌కు 7.9 బిలియన్ డాలర్ల విలువైన ఫారిన్ మిలిటరీ సేల్స్(ఎఫ్ఎంఎస్)ను ట్రంప్ అడ్మినిస్ట్రేషన్ కాంగ్రెస్‌కు తెలిపింది.

2021
హార్పూన్ జాయింట్ కామన్ టెస్ట్ సెట్ (జేసీటీఎస్)ను 82 మిలియన్ డాలర్లకు అమ్మే అవకాశమున్నదని బైడెన్ యంత్రాంగం కాంగ్రెస్‌కు ఆగస్టు 2న తెలిపింది. ఆరు పీ-8ఐ పెట్రోల్ ఎయిర్‌క్రాఫ్ట్, సంబంధిత ఎక్విప్‌మెంట్‌ను 2.42 బిలియన్ డాలర్ల అంచనా ధరకు విక్రయించనున్నట్టు వివరించింది.

2022
సెక్యూరిటీ అసిస్టెన్స్ మానిటర్ క్రోడీకరించిన సమాచారం ప్రకారం.. 2022 ఆర్థిక సంవత్సరంలో అమెరికా నుంచి భారత్‌కు డెలివరీ అయిన మొత్తం ఆయుధాల విలువ 564 మిలియన్ డాలర్లకు పైనే. రష్యా ఆయుధాలపై ఆధారపడటాన్ని తగ్గించేందుకు భారత్‌కు అమెరికా 500 మిలియ్ డాలర్ల మిలిటరీ ఎయిడ్ ప్యాకేజీని ప్రకటించింది.

2023
జీ20 సమ్మిట్‌లో భాగంగా భారత్‌లో పర్యటించిన బైడెన్.. జీఈ ఎఫ్-414 జెట్ ఇంజిన్ల ఉత్పత్తి కోసం చర్చలు, రెండో మాస్టర్ షిప్ రిపేర్ అగ్రిమెంట్ ముగింపును తెలియజేశారు. 31 ఎంక్యూ-9బీ కొనుగోలు అభ్యర్థన లేఖ జారీని ఆయన ఆహ్వానించారు.
జూన్ 23 మోడీ వాషింగ్టన్‌లో పర్యటించారు. భారత్‌లో జీఈ ఎఫ్-414 జెట్ ఇంజిన్లు, హెచ్ఏఎల్ యుద్ధ విమానం ఎంకె 2 తయారీకి ఒప్పందాలను ప్రకటించారు.

2024
30 రేడియో సిస్టమ్‌లు, ఇతర ఎక్విప్‌మెంట్, ఎంహెచ్-60ఆర్ మల్టీ మిషన్ హెలికాప్టర్‌కు సపోర్ట్‌ను 1.17 బిలియన్ డాలర్లకు విక్రయించే అవకాశమున్నదని కాంగ్రెస్‌కు బైడెన్ యంత్రాంగా తెలిపింది. అలాగే, 175 మిలియన్ డాలర్ల విలువ చేసే 53 ఎంకె54ఎంఓడీ0 లైట్‌వెయిట్ టోర్పెడోలను విక్రయించనున్నట్టు వివరించారు.

2025



ప్రధాని మోడీతో సమావేశం అనంతరం.. అమెరికా అధ్యక్షుడు ట్రంప్.. భారత్‌కు యూఎస్ మిలిటరీ సేల్స్‌ను పెంచుతుందని చెప్పారు. ఆశ్చర్యకరంగా.. భారత్‌కు ఎఫ్-35 యుద్ధ విమానాలు ఆఫర్ చేశారు.

ఉన్నత న్యాయ వ్యవస్థలో మహిళల ప్రాతినిధ్యం నామమాత్రమే

- 8 హైకోర్టుల్లో కేవలం ఒక మహిళా న్యాయమూర్తే

న్యూఢిల్లీ : ప్రస్తుతం దేశంలో 25 హైకోర్టులు పనిచేస్తున్నాయి. వాటిలో 8 హైకోర్టుల్లో ఒక్కొక్క మహిళా న్యాయమూర్తి మాత్రమే ఉన్నారు. మహిళా ప్రధాన న్యాయమూర్తి ఉన్న ఏకైక రాష్ట్రం గుజరాత్. కేంద్ర న్యాయ మంత్రిత్వ శాఖ పార్లమెంట్ ముందు ఉంచిన సమాచారాన్ని 'ది ప్రింట్' పోర్టల్ విశ్లేషించి ఈ విషయాలను వెల్లడించింది. ఉన్నత న్యాయ వ్యవస్థలో మహిళల ప్రాతినిధ్యం ఎంత తక్కువగా ఉన్నదో దీని ద్వారా తెలుస్తోంది. అంతేకాక లింగ ప్రాతినిధ్యంలో అసమానతలను కూడా ఈ విశ్లేషణ బయటపెట్టింది.

దేశంలోని ఐదు హైకోర్టుల్లో మాత్రమే...గుజరాత్, బాంబే, కర్నాటక, పంజాబ్, హర్యానా...కొలీజియంలో మహిళలు సభ్యులుగా ఉన్నారు. 2018 నుండి వివిధ హైకోర్టుల్లో 608 మంది న్యాయవాదులు జడ్జీలుగా పదోన్నతులు పొందారు. వారిలో 108 మంది...అంటే కేవలం 17 శాతం మందే మహిళలు. హైకోర్టుల్లో మరింత మంది మహిళలు, ఎస్సీ, ఎస్టీ జడ్జీలను నియమించడంపై రాజ్యసభలో నీరజ్ దాంగీ అడిగిన ప్రశ్నకు కేంద్ర న్యాయ శాఖ మంత్రి అర్జున్ రామ్ మేఘ్వాల్ సమాధానమిచ్చారు. న్యాయ వ్యవస్థలో కులం, వర్గం ఆధారంగా రిజర్వేషన్లు ఉండవని మేఘ్వాల్ తెలిపారు.

కాగా దేశంలోని హైకోర్టుల్లో 755 మంది న్యాయమూర్తులు పనిచేస్తుండగా వారిలో 109 మంది మహిళలు ఉన్నారు. అంటే ఉన్నత న్యాయ వ్యవస్థలో మహిళా న్యాయమూర్తుల ప్రాతినిధ్యం కేవలం 14 శాతం మాత్రమే.



2023లో హైకోర్టుల్లో మహిళా న్యాయమూర్తుల సంఖ్య 13 శాతంగా ఉండేది. 2011తో పోలిస్తే ఇది కేవలం రెండు శాతం మాత్రమే పెరిగింది. వృత్తిలో ప్రవేశిస్తున్న మహిళల సంఖ్య తక్కువగా ఉండడం, కొలీజియంలో వారి ప్రాతినిధ్యం కూడా తక్కువగానే ఉండడం దీనికి కారణమని భావిస్తున్నారు. అలహాబాద్ హైకోర్టులో గరిష్టంగా 79 మంది జడ్జీలు ఉండగా వారిలో కేవలం ముగ్గురు మాత్రమే మహిళలు. మద్రాస్, బాంబే హైకోర్టుల్లో 65 మంది జడ్జీల చొప్పున ఉండగా మద్రాస్‌లో 13 మంది, బాంబేలో 11 మంది మహిళలు ఉన్నారు. కర్నాటక హైకోర్టులో 49 మంది జడ్జీలు పనిచేస్తుండగా వారిలో కేవలం 8 మంది మాత్రమే మహిళా న్యాయమూర్తులు. కేరళలో 45 మంది జడ్జీలు ఉంటే నలుగురు మాత్రమే మహిళలు పనిచేస్తున్నారు.

ఢిల్లీలో 39 మందికి 9 మంది, కలకత్తాలో 43 మందికి ఆరుగురు, ఆంధ్రప్రదేశ్‌లో 30 మందికి ఐదుగురు, తెలంగాణలో 30 మందికి 10 మంది మహిళా న్యాయమూర్తులు ఉన్నారు. ఛత్తీస్‌గఢ్, హిమాచల్ ప్రదేశ్, జార్ఖండ్, మధ్యప్రదేశ్, మణిపూర్, ఒరిస్సా, పాట్నా, సిక్కిం హైకోర్టుల్లో ఒక్కో మహిళా న్యాయమూర్తి మాత్రమే ఉన్నారు.

మైనార్టీలపై హింసను అడ్డుకోండి

- రాష్ట్రపతికి క్రైస్తవ మహిళా నేతల వినతి

న్యూఢిల్లీ : దేశవ్యాప్తంగా మైనార్టీలపై దాడులు, వేధింపులు పెరుగుతున్నాయని క్రైస్తవ మహిళా నేతలు, మత పెద్దలు, ప్రతినిధులు, క్రైస్తవ సంఘాలు ప్రతినిధులు ఆందోళన వ్యక్తం చేశారు. వాటిని అడ్డుకోవాలని కోరుతూ రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకు లేఖ రాశాయి. ఛత్తీస్‌గఢ్‌లో ఓ గిరిజన మహిళపై జరిగిన దాడిని అందులో ప్రస్తావించాయి. గత నెల 2న ఛత్తీస్‌గఢ్‌లోని బస్తర్ జిల్లా బండే బోడల్ గ్రామంలో కునికా కశ్యప్ అనే యువతి అనారోగ్యంతో బాధపడుతున్న తన బంధువు కోసం ప్రార్థనలు చేసింది. ఆ సమయంలో గ్రామ పెద్ద గంగారామ్ కశ్యప్, ఆయన భార్య, కుమార్తె కలిసి ఆ యువతిపై దాడి చేశారు. కర్రతో ఆమె ఛాతి, పొట్ట, తల పైన కొట్టి గాయపరిచారు. క్రైస్తవ మత విశ్వాసాన్ని పాటిస్తున్నందుకు నిందించారు. తీవ్ర గాయాలతో ఆస్పత్రిలో చేరిన ఆ యువతికి గర్భస్రావమైంది. రాష్ట్రపతికి రాసిన లేఖలో క్రైస్తవ నేతలు ఈ ఘటనను ప్రస్తావించారు.

'గ్రామంలో 120 కుటుంబాలు ఉన్నాయి. వాటిలో 50 క్రైస్తవ కుటుంబాలే. కునిక, ఆమె భర్త కూడా క్రైస్తవులే. వారు 20 సంవత్సరాలకు పైగా క్రైస్తవ మత విశ్వాసాలను పాటిస్తున్నారు. ఆ ఘటన మమ్మల్ని దిగ్భ్రాంతికి గురి చేసింది. ఈ తరహా ఘటనలు జరగడం ఇది మొదటిసారి కాదు' అని ఆ లేఖలో వారు రాష్ట్రపతికి వివరించారు. ఛత్తీస్‌గఢ్‌లోనే కాక జార్ఖండ్, తమిళనాడు, మణిపూర్‌లో కూడా ఈ తరహా అమానుష దాడులు జరిగాయని వారు తెలిపారు. ముఖ్యంగా మణిపూర్‌లో క్రైస్తవ మహిళలపై 2023 మే నుండి హింస జరుగుతూనే ఉన్నదని ఆందోళన వ్యక్తం చేశారు.

మణిపూర్‌లో క్రైస్తవాన్ని అనుసరిస్తున్న అట్టడుగు వర్గాల వారిపై హిందూత్వ వాదులు తప్పుడు మత మార్పిడుల కేసులు పెడుతున్నారని 'ది వైర్' పోర్టల్ ఇప్పటికే పలు కథనాలు వెలువరించింది. హిందూత్వ శక్తుల వేధింపులు, దాడుల నుండి తమకు రక్షణ కల్పించాలని క్రైస్తవ సంఘాలు ఆ లేఖలో రాష్ట్రపతిని కోరాయి.

2024లో రికార్డు సంఖ్యలో పాత్రికేయుల హత్య

- గాజాలోనే అత్యధికం

న్యూఢిల్లీ : ప్రపంచవ్యాప్తంగా గతేడాది పాత్రికేయులు రికార్డు సంఖ్యలో హత్యకు గురయ్యారు. వీటిలో మూడింట రెండు వంతుల మరణాలకు ఇజ్రాయిలే కారణమని కమిటీ టూ ప్రొటెక్ట్ జర్నలిస్ట్స్ (సిపిజె) తన వార్షిక నివేదికలో తెలిపింది. 2024లో 18 దేశాల్లో 124 మంది పాత్రికేయులను హత్య చేశారని వివరించింది. ఈ కమిటీ మూడు దశాబ్దాల క్రితం నుండి పాత్రికేయుల హత్యలను నమోదు చేయడం ప్రారంభించింది. నాటి నుండి నేటి వరకూ...మీడియాలో పనిచేస్తున్న వారికి గత సంవత్సరమే అత్యంత భయానకమైనదిగా, మరువలేని పీడకలగా నిలిచిపోయిందని కమిటీ వ్యాఖ్యానించింది. 2007లో 113 మంది పాత్రికేయులు హత్యకు గురయ్యారు. 2023 వరకూ అదే రికార్డు. 2007లో హతులైన జర్నలిస్టుల్లో దాదాపు సగం మంది ఇరాక్ యుద్ధం కారణంగానే ప్రాణాలు కోల్పోయారు.

'సిపిజె చరిత్రలో పాత్రికేయులకు ఇది అత్యంత ప్రమాదకరమైన సమయం' అని కమిటీ అధినేత జోడై గిన్స్‌బర్గ్ ఓ ప్రకటనలో తెలిపారు. గాజా యుద్ధం అసాధారణమైనదని, అది పాత్రికేయులపై చాలా ప్రభావం చూపిందని, యుద్ధ భూమిలో విధులు నిర్వర్తించే పాత్రికేయుల రక్షణ కోసం అమలులో ఉన్న అంతర్జాతీయ నిబంధనలను ఎవరూ పట్టించుకోలేదని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. గాజాలో జరిగిన యుద్ధంలో ఇజ్రాయిల్ సైన్యం చేతిలో కనీసం 85 మంది జర్నలిస్టులు ప్రాణాలు కోల్పోయారని సిపిజె తన నివేదికలో తెలియజేసింది. కేవలం పాలస్తీనా పాత్రికేయులన్న కారణంతో వీరిలో 82 మందిని అమానుషంగా చంపేశారని చెప్పింది. పాత్రికేయుల హత్యలపై జరుగుతున్న విచారణలను ఇజ్రాయిల్ నీరుకారుస్తోందని ఆరోపించింది. ఆ మరణాలకు పాత్రికేయులే కారణమంటూ ఇజ్రాయిల్ నింద మోపిందని, అనేక మంది మీడియా సిబ్బంది హత్యలకు తన సైనిక సిబ్బందే కారణమన్న వాస్తవాన్ని ఆ దేశం విస్మరించిందని ఎత్తిచూపింది. ఇజ్రాయిల్ తర్వాత పాత్రికేయుల హత్యలకు సూడాన్, పాకిస్తాన్ దేశాలే బాధ్యత వహించాల్సి ఉంటుందని సీపీజే స్పష్టం చేసింది. ఆ రెండు దేశాల్లో ఆరుగురు చొప్పున పాత్రికేయులు హత్యకు గురయ్యారని తెలిపింది. పాత్రికేయుల పరిశోధనలు కంటగింపు కావడంతో 24 మందిని ఉద్దేశపూర్వకంగానే పొట్టన పెట్టుకున్నారని చెప్పింది. గాజా, లెబనాన్‌లో 10 మందిని ఇజ్రాయిల్ సైన్యం చంపేసింది. మరో 14 మంది హైతీ, మెక్సికో, పాకిస్తాన్, మయన్మార్, మొజాంబిక్, భారత్, ఇరాక్, సూడాన్‌లో హత్యకు గురయ్యారు. గత ఏడాది హత్యకు గురైన పాత్రికేయుల్లో 35 శాతానికి పైగా...అంటే 43 మంది ఫ్రీలాన్స్ జర్నలిస్టులే. పాలస్తీనా భూభాగంలోకి అంతర్జాతీయ మీడియాను అనుమతించలేదని సిపిజె పేర్కొంది.



JEEVANA జీవన the family



మీ కోసం

ఆమ్లెట్ వేసేముందు పెనం మీద కొంచెం ఉప్పు చల్లితే అంటుకోకుండా ఉంటుంది.

జీవన సౌరభం

వృథా చేసే ప్రతి క్షణం భవిష్యత్తు లక్ష్యాలను తారుమారు చేస్తుంది.

స్నేహం కోసం



ఒక అడవిలో కుందేలు, జింక మంచి స్నేహితులు. ఎక్కడికి వెళ్ళినా కలిసే వెళ్లేవి. కలిసే తినేవి. అలా రోజులు గడుస్తుండగా, ఒకరోజు కుందేలుకి ఓ సరదా కోరిక పుట్టింది. 'అడవిలో ఉన్న కొలనుకు వెళ్లి స్నానం చేద్దాం' అని జింకతో అంది. ఇద్దరూ ఒకరినొకరు కేరింతలు కొట్టుకుంటూ కొలను వైపుకు గంతులు వేసుకుంటూ వెళ్లారు. కొలనులో నీటిని చూసేసరికి ఏమీ ఆలోచించకుండా కుందేలు స్నానం చేయడానికి నీటిలో దిగిపోయింది. 'రా! మిత్రమా! రా! చాలా హాయిగా ఉంది' అంటూ జింకని పిలుస్తూ కుందేలు కొలనులో అటూఇటూ తిరిగింది.

త జింక నీటిలో దిగటానికి సిద్ధపడేలోపే అందులో నివాసం ఉంటున్న మొసలి ఒక్కసారిగా కుందేలును నోట కరుచుకుని కాస్త దూరం వెళ్లింది. జింక గట్టి గట్టిగా అరుస్తూ 'కుందేలుని ఏమీ చేయకు' అని ఏడ్వసాగింది. 'మొసలి రాజా! మమ్మల్ని క్షమించండి. నీ ప్రమేయం లేకుండా నీ కొలనులో దిగి మీకు ఇబ్బంది కలిగించాం. నా మిత్రుడుని విడిచిపెట్టండి' అని ప్రాధేయపడింది. దానికి మొసలి కళ్ళెర్రజేసి చూస్తూ 'నాకు ఇప్పుడు ఆకలి వేస్తుంది. నీ మిత్రుడు కుందేలును వదిలేయాలంటే నువ్వు నాకు ఆహారంగా మారిపో' అంది.

అప్పుడు జింక ఒక్క క్షణం కూడా ఆలోచించకుండా 'సరేన'ంది. అలాంటి సమాధానం వచ్చేసరికి మొసలికి ఆశ్చర్యం కలిగింది. జింకతో 'పిచ్చిదాన! ఈ చిన్ని ప్రాణం కోసం నీ ప్రాణం పోగొట్టుకుంటావా? వెళ్లి హాయిగా బ్రతుకు' అంది. 'అది నీకు చిన్న ప్రాణం. కానీ ఆ కుందేలే నా ప్రాణం. అది లేకపోతే నా ప్రాణం ఉన్నా లేనట్లే' అన్న జింక మాటలకు మనసు కరిగిన మొసలి 'నీ ప్రాణం కంటే నీ స్నేహితుడిని ప్రాణం కోసం ఆలోచిస్తున్నావు చూడు అది నా మనసుకు తట్టింది. నాకు ఒక్కరోజు ఆహారం లేకపోతే నేను చనిపోనులే, మీ స్నేహం చూస్తుంటే నాకు ముచ్చటేసింది. మీ ఇద్దరు సంతోషంగా బ్రతకండి, తొందరబాటు నిర్ణయాల వలన కొన్నిసార్లు ఆపదలో చిక్కుకుంటారు' అని హెచ్చరిస్తూ కుందేలును వదిలేసింది. ఊపిరి పీల్చుకున్న కుందేలు, జింకలు మొసలి దయాగుణానికి కృతజ్ఞతలు చెప్పి అక్కడనుండి బయలుదేరాయి.



- సవరపు చాందిని,
6వ తరగతి,
ఎంపిపియుపి స్కూల్
-నడవపల్లి,
డా. బి. ఆర్. అంబేద్కర్
కోనసీమ జిల్లా.

లెక్క చేయండి

పిల్లలూ, కింద ఇచ్చిన లెక్కల వరుసల్లో ఖాళీగా ఉన్న బాక్సుల్లో సరైన అంకెలు వేయండి. సమాధానాలు సరిచూడండి.

1. 13 + [ ] − 7 = 8
2. 5 + 4 + 3 = [ ]
3. [ ] + 6 − 4 = 5
4. 8 − 1 + [ ] = 11
5. 10 − [ ] − 3 = 0


నేను గీసిన బొమ్మ



ఎస్.భార్గవి,
6వ తరగతి,
రొంపిచర్ల.



ఉన్నతికి పేదరికం అడ్డుకారాదు







ఉద్యోగంలో చేరకముందు ఆయన ఏ రోజూ కూడా విమానాన్ని కూడా దగ్గర నుంచి చూడలేదు. గ్రామీణ ప్రాంతంలో పేదరికంలో పుట్టినా క్రమశిక్షణతో చదువు కోవటం ద్వారానే ఆయన ఇస్రోలో ప్రతిష్టాత్మకమైన రాకెట్స్, శాటిలైట్ నిర్మించే ప్రాజెక్టులో పనిచేసే అవకాశం వచ్చింది. 'సొంతలాభం కొంతమానుకుని పొరుగు వారికి తోడ్పడవోయ్' అన్న మహాకవి గురజాడ మాటలను పుణికి పుచ్చుకుని జీవితంలో తాను ఎదుర్కొన్న ఇబ్బందుల్లో కొన్నయినా తన తోటి వారికి లేకుండా చేయటానికి ఆయన నిరంతరం తపిస్తున్నారు. ఆయనే గుమ్మడి శ్రీహరి.

చదువుకు పేదరికం అడ్డుకాదని నిరూపిస్తున్నారు కృష్ణాజిల్లా తోట్లవల్లూరు మండలం కలాసామాలపల్లికి చెందిన గుమ్మడి శ్రీహరి. గుమ్మడి భాస్కరరావు, పద్మ దంపతులకు 1989 జులై 31న ఆయన జన్మించారు. తల్లిదండ్రులిద్దరూ నిరుపేద వ్యవసాయ కూలీలు. కుటుంబ జీవనం కోసం తమ తల్లిదండ్రులు ఎంత కష్టపడుతున్నారో ఆయనకు బాగా తెలుసు. రెక్కలు ముక్కలు చేసుకుని పనిచేస్తున్నా కుటుంబం పూర్తిగా రెండుచేతులా భోజనానికి సరిపోయేది కాదు. 2005లో పదోతరగతిని తోట్లవల్లూరులోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోనూ, 2005 నుంచి 2008 వరకూ రాజమండ్రిలోని జిఎంఆర్ పాలిటెక్నికల్ కళాశాలలో డిప్లమోనూ పూర్తిచేశారు. డిప్లమో చదువుతుండగానే భద్రాచలంలోని ఐటిసి కంపెనీలో క్యాంపస్ సెలక్షన్‌లో ఎంపికయ్యారు. ఇంజనీరింగ్ చేయాలని ఉన్నా ఆర్థిక ఇబ్బందుల కారణంగా ఉద్యోగానికి వెళ్లాల్సివచ్చింది. ఏడాదిపాటు అక్కడ పనిచేస్తుండగా ఈసెట్‌లో రాష్ట్రస్థాయిలో 67వ ర్యాంకు రాగా విజయవాడలోని విఆర్ సిద్ధార్థ కళాశాలలో చేరారు. లేటరల్ ఎంట్రీలో 2009 నుంచి 2012 మధ్యలో బిటెక్‌ను పూర్తిచేశారు. ఆ తర్వాత శ్రీహరికోటలోని ఇస్రోకి ఎంపికవ్వగా 2013 నుంచి టెక్నికల్ ఆఫీసర్‌గా పనిచేస్తున్నారు. ఇటు ఉద్యోగం చేస్తూనే ఎంటెక్ కోర్సును సైతం పూర్తిచేశారు.

సెలవురోజుల్లో కూలీ పనులకు...

కళాశాలల్లో చదువుకునే రోజుల్లో తను కూడా సెలవులు, ఇతర పండుగ రోజుల్లో రాత్రిళ్ల సమయాల్లో లారీల్లో ఇసుక ఎత్తటం, దిగుమతి పనులకు స్థానికులతో కలిసి వెళ్లేవారు. అలవాటు లేని పనైనా వచ్చే డబ్బు చదువుకోవటానికి ఎంతోకొంత ఉపయోగపడుతుందనే భావనతో వెళ్లేవారు. తన కుటుంబ ఆర్థిక పరిస్థితులు, తన చదువుకోసం తల్లిదండ్రులు పడుతున్న తపన చూసి తనవంతుగా కూలీ పనులకు వెళ్లేవారు. తల్లిదండ్రులు వద్దని వారించినా వినకుండా తన వంతు బాధ్యతగా ఖర్చులకోసం కొంత సంపాదించుకునేవారు. ఇంజనీరింగ్‌లోనూ ఇదే విధంగా చేసేవారు. వచ్చిన డబ్బులను కొంత దాచుకుని చదువుకు అవసరమైన పుస్తకాలు, ఇతరత్రా సామాగ్రిని కొనుక్కునే వారు. అప్పటికీ డబ్బులు చాలకపోవటంతో ఆయన తల్లిదండ్రులు బయట వడ్డీలకు అప్పులు తెచ్చేవారు. ఆ తర్వాత వాటిని కట్టడానికి చాలా ఇబ్బందులు పడేవారు. రాత్రంతా పనిచేసి ఉదయం స్కూలుకు వెళ్లిన ఉదంతాలు కూడా కొన్ని ఉన్నాయి. 'చదువుకునే వాడికి నీకెందుకు ఈ పనులు' అంటూ కొందరు ఓ రోజు హేళన చేశారు. కొందరి సూటిపోటి మాటలతో కొంత ఇబ్బందిపడ్డారు. పేదరికం నుంచి బయట పడాలంటే బాగా చదువుకుంటే జీవితంలో మంచి ఉద్యోగం, మంచి జీవితాన్ని పొందొచ్చునని భావించారు. అప్పటి నుంచి మరింత ఆత్మవిశ్వాసాన్ని ప్రోదుచేసుకుని చదువుపై మరింత శ్రద్ధ చూపి అత్యుత్తమంగా రాణించారు. పదోతరగతి వరకూ యావరేజ్ స్టూడెంట్‌గా ఉన్నా డిప్లమో, ఇంజనీరింగ్‌లో చదువు ప్రాధాన్యత గుర్తించి సత్తా చాటారు. బిటెక్ పూర్తయిన తర్వాత ఇస్రోలో ఉద్యోగానికి ఎంపికై నియామకం పూర్తయ్యేసరికి 8 నెలల కాలం పట్టింది. ఈ క్రమంలో కూడా ఇసుక పనులకు వెళ్లేవారు.

మట్టిలో మాణిక్యాలను వెలికితీసేలా...

ఉద్యోగంలో చేరిన తర్వాత తనవంతుగా పేద పిల్లలను పైకి తీసుకురావాలనే నిరంతరం తపనతో కృషిచేస్తున్నారు. బాగా పేదరికంతో ఉన్న పిల్లలు, యావరేజ్, బాగా చదివే వాళ్ల ఇలా గుర్తించి వారికి అభిరుచి ఉన్న కోర్సుల వైపు ప్రోత్సహిస్తున్నారు. ఇలా వందలాది మందికి తనకు వీలైనప్పుడల్లా పాఠశాలలు, కళాశాలలకు వెళ్లి కెరీర్ గైడెన్స్‌పై అవగాహన కల్పిస్తున్నారు. ఐటిఐ, పాలిటెక్నికల్, ఇంజనీరింగ్ ఇలా పిల్లల ఆసక్తి, చదవ గల సత్తా, ఇతరత్రా అంశాలపై అవగాహన కల్పించి ఏ కోర్సు చేస్తే ఏయే రంగాల్లో ఉద్యోగ, ఉపాధి అవకాశాలు పొందొచ్చో తనవంతుగా తెలియజేస్తున్నారు. చదువులో అలసత్వంగా ఉండే వారు ఆయన మాటలను విని, తెలుసుకున్న తర్వాత బాగా చదువుతూ కళాశాల, పాఠశాలల్లో మొదటిస్థానంలో నిలిచివారు సైతం ఉన్నారు. ప్రభుత్వ, ప్రయివేటు రంగాల్లో ఉద్యోగాలు పొందటానికి అవకాశాలను వివరిస్తున్నారు.

క్రీడల్లోనూ ప్రోత్సాహం...

చదువుకునే రోజుల్లో కబడ్డీ, క్రికెట్, లాంగ్‌జంప్, హైజంప్, త్రిపుల్‌జంప్, రన్నింగ్‌లో ఆయన ముందంజలో ఉండేవారు. ప్రాథమిక విద్య, పాలిటెక్నికల్, ఇంజనీరింగ్‌లోనూ రాష్ట్రస్థాయి పోటీపోటీల్లో పాల్గొని బహుమతులు గెల్చుకున్నారు. త్రిపుల్‌జంప్, జావెలెన్‌త్రోలో రాష్ట్రస్థాయిలో ఆంధ్రా యూనివర్శిటీ తరపున పోటీపడి బహుమతులు గెల్చుకున్నారు. చదువుతోపాటుగా క్రీడల్లోనూ రాణించటం ద్వారా చదువు, ఉద్యోగాల్లో క్రీడా కోటా ద్వారా రిజర్వేషన్ సైతం వర్తిస్తుందని, దానిని కూడా సద్వినియోగం చేసుకోవాల్సిందిగా ఆయన పలు అవగాహనా కార్యక్రమాల ద్వారా వెల్లడిస్తున్నారు. 2013లో ఇస్రోలో చేరిన ఏటే మంగళయాన్ -13 ప్రాజెక్టుకు పనిచేసే అవకాశం దక్కింది. ఆ తర్వాత ఐఆర్ఎన్ఎస్, ఆస్ట్రోశాట్ తదితర ప్రాజెక్టులకు పనిచేశారు.

పలువురి ప్రశంసలు

ఇటీవల తన పదోతరగతి పూర్తిచేసిన తోట్లవల్లూరు జిల్లా పరిషత్ ఉన్న పాఠశాలలో 'చదువు-కెరీర్ గైడెన్స్'పై జరిగిన అవగాహనా కార్యక్రమంలో శ్రీహరి సందేశం ఇచ్చారు. అనంతరం పాఠశాల హెచ్ఎం టి.ఫణిరాజమోహన్, యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి, ఇంగ్లీష్ ఉపాధ్యాయులు ఎస్‌పి మనోహర్, సోషల్ ఉపాధ్యాయులు రియాజ్‌భాష, గ్రామ ప్రముఖుడు పాపారావు తదితరులు ఘనంగా సత్కరించారు.

-యడవల్లి శ్రీనివాసరావు

చదువుతోనే పేదరికాన్ని జయించొచ్చు

నేటి సమాజంలో విద్యకు అవసరమైన అన్ని వసతులు ఉన్నాయి. పేదరికం కారణంగానే, కుటుంబంలో ఇబ్బందులు వచ్చాయని చదువును మధ్యలోనే ఆపేస్తే జీవితంలో ఒక్క అడుగు కూడా ముందుకు వెళ్లలేము. అందుకే బాగా చదవండి. జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహించండి. ఎపిజె అబ్దుల్‌కలాంను స్ఫూర్తిగా తీసుకోండి.

-శ్రీహరి గుమ్మడి, టెక్నికల్ ఆఫీసర్, ఇస్రో, శ్రీహరికోట.





JOIN INDIAN NAVY

Online applications are invited from **unmarried men & women candidates,** to join as **Short Service Commission Officer**

(Course commencing **January 2026** onwards at Indian Naval Academy, Ezhimala, Kerala)

Branch/Cadre	Vacancies*	Gender
Executive Branch {GS (X)/Hydro Cadre}	60 (including 08 Hydro)	Men and Women (maximum of 10 vacancies in GS (X) and 02 vacancy in Hydro for women)
Pilot	26	Men and Women (maximum of 05 vacancies for women)
Naval Air Operations Officer (Observers)	22	Men and Women (maximum of 05 vacancies for women)
Air Traffic Controller(ATC)	18	Men and Women
Logistics	28	Men and Women (maximum of 06 vacancies for women)
Education	15	Men and Women
Engineering Branch (General Service)	38	Men and Women (maximum of 08 vacancies for women)
Electrical Branch (General Service)	45	Men and Women (maximum of 09 vacancies for women)
Naval Constructor	18	Men and Women
Total	270	

* These vacancies are tentative and may be changed depending on availability of training slots.

LAST DATE OF ONLINE APPLICATION 25 FEB 25

For eligibility criteria and specific details for the batch, visit www.joinindiannavy.gov.in and

EMPLOYMENT NEWS DATED 08 FEBRUARY 2025

Scan this QR Code to apply online

CBC 10701/13/0036/2425

Published and Printed by Mallajosyula Venkata Subrahmanya Sarma on behalf of Prajasakti Printers & Publishers Private Limited from D.No.27-30-4,Akulavari Street,Governorpet, Vijayawada, Krishna Dt., and Printed at Prajasakti Printers & Publishers Private Limited, D.No.14-12-19, Krishna Nagar, Tadepalli (M), Guntur Dt., Editor : Bendi Tulasi Das, Ph : 9490099275, email:editorprajasakthi@gmail.com, RNI Regd.No. 15795/68